జై తెలంగాణ!
జై జై తెలంగాణ!

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 299 పేజీలు : 10+4 వెల : 6.50

జై తెలంగాణ!
జై జై తెలంగాణ!


## దీక్షా దివస్
29TH నవంబర్ 2009

# తెలంగాణ విజయాన్ని నిర్దేశించిన రోజు.



రుధిరం లో రుధిరమై
ప్రాణం లో వాయువై
జన హృదయ స్పందనై
అశక్తులకు ఆసరాగా
అసహాయుల గుండె గొంతుకగా
తమస్సు నుంచి ఉషస్సుకు
తెలంగాణ జాతిని నడిపిస్తున్న దినకరుడై..
జీవితాల్లో వెలుగులు నింపే శుభకరుడై..

తెలంగాణ అస్థిత్వానికి
అస్మితకు
ఆకాంక్షలకు ప్రతిరూపం కేసీఆర్
యావత్ తెలంగాణ ఏకాత్మ కేసీఆర్

ఆయన గుండెల నిండా
తెలంగాణ
ఆయన గుండె చప్పుడు
తెలంగాణ

జై తెలంగాణ!
జై జై తెలంగాణ!

## వారం - వర్జ్యం

తేది : 29-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
విదియ మ.1.57, మృగశిర మ.1.58,
వ.రా.10.44-12.24, దు.ఉ.11.33-12.17
శుభసమయం ఉ.6.00-6.40
అనురాధ కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** బాధ్యతల నిర్వహణలో వెనుకడుగు వేయరు. శుభకార్యాలు సానుకూల పడతాయి.

**వృషభం :** వ్యక్తిగత రహస్యాలు బయటకు వెల్లడి చేసే వారితో తగు జాగ్రత్తలు వహించండి.

**మిథునం :** సహోద్యోగులతో సఖ్యతను కలిగి ఉంటారు. నూతన వ్యక్తులతో పరిచయాలు

**కర్కాటకం :** ఆర్థిక వ్యవహారాలను ఒక గాడిలోనికి తీసుకు రాగలుగుతారు. ధనలాభం.

**సింహం :** సంతాన విద్యా, విషయాలపైన దృష్టిని కేంద్రీకరిస్తారు. ఉత్తరప్రత్యుత్తరాలను సాగిస్తారు.

**కన్య :** అనుకున్న విధంగా నూతన కార్యక్రమాలను ప్రారంభించగలుగుతారు.

**తుల :** ఆస్థి తగాదాలు తీరి లబ్ధిని పొందుతారు. దూరప్రాంత ప్రయాణ సూచన. వస్తులాభం.

**వృశ్చికం :** ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. వాహనయోగం.

**ధనుస్సు :** బాధ్యతల బరువుకన్నా కొండను మోయడం తేలికని భావిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

**మకరం :** వీసా,పాస్ పోర్ట్ వంటి అంశాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థికంగా బాగుంది.

**కుంభం :** ప్రత్యర్థుల బలాబలాలను తెలుసుకుంటారు. మానసిక వత్తిడి అధికంగా ఉంటుంది.

**మీనం :** వాయిదా పడుతున్న ఒక మొండి విషయంలో అనుకూల ఫలితాలను నేడు సాధించగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఎట్టకేలకు బాహ్యప్రపంచంలోకి

# 41 మంది 'టన్నెల్' కూలీలు



మంగళవారం రాత్రి టన్నెల్ నుంచి బయటకు వచ్చిన కూలీలతో ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్

### ఫలించిన ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్

### 41 అంబులెన్స్‌ల్లో ఆసుపత్రులకు తరలింపు

### టన్నెల్ వద్ద పూలమాలలతో స్వాగతించిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఉత్తరాఖండ్‌లోని సిల్‌క్యారా వద్ద ఉన్న సొరంగంలో చిక్కుకుని పోయిన 41 మందిని ఎట్టకేలకు సురక్షితంగా బయటకు తీసుకు రాగలిగారు. ఇందుకు సాహసోపేతంగా కృషిచేసిన ఎన్‌డిఆర్ఎఫ్, ర్యాట్‌హోల్‌డ్రిల్లింగ్ సిబ్బందిని ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి అభినందించారు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటలు దాటిన తర్వాత మొత్తం 41 మంది సొరంగంలోని కార్మికులను బయటకు తీసినట్లు అధికారులు ప్రకటించారు. మొత్తం 60 మీటర్ల రాక్ ప్రాంతాన్ని ఎంతో ధైర్యంతో ర్యాట్‌హోల్ మైనింగ్ టెక్నిక్‌తో తవ్వి వారందరిని ఒక పెద్ద పైపులైన్‌ద్వారా బయటకు తీసుకురాగలిగారు. ప్రతి కార్మికుడు అనేక వాతావరణపరిస్థితులను ఎదురొనకన్నారు. సుమారు 14 డిగ్రీల సెల్సియస్ మాత్రమే ఉన్నట్లు ప్రభుత్వంప్రకటించింది. ప్రత్యేకంగా రూపొందించిన స్ట్రెచర్లపై కార్మికులను బయటకకు తీసుకువచ్చారు. రెండుమీటర్ల వెడల్పు ఉన్న పైపులైన్‌ను రంధ్రాల్లోకి చొప్పించి కొండప్రాంతాని తవ్వారు. ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది ముందు పైపులను లోపలికి పంపించి చిక్కుకుపోయిన కార్మికుల పరిస్థితిని అంచనావేసారు. తదనంతరం క్షణంఆలశ్యం చేయకుండా రక్షణ కార్యకలాపాలు ప్రారంభించారు. 60 మీటర్ల లోతున ఉన్న సొరంగం ప్రాంతం నుంచి కొండగరాయి, శిథిలాలను వేరుచేస్తూ కార్మికులను మొత్తంగా బయటకు తీసుకురాగలిగారు. మొత్తం అందరినీ అంబులెన్స్‌ల్లో సమీప ఆసుపత్రులకు తరలించారు. అంతేకాకుండా అత్యవసర సమయంలో వైద్యసేవలకోసమని ఆర్మీకి చెందిన చినూక్ హెలికాప్టర్‌ను కూడా తీసుకువచ్చారు. అంతేకాకుండా మొత్తం 41 మంది కార్మికులకోసం 41 అంబులెన్స్‌లు కూడా సిద్ధంచేసారు. అలాగే అత్యవసర వైద్య సేవలు అందుకునేందుకు వీలుగా ఈ 41 అంబులెన్స్‌లకు దారి ఇచ్చేందుకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటుచేసారు. ఈ వైద్య సాయం కేంద్రం 30 కిలోమీటర్ల దూరంలోని చిన్యాలిసౌరవదనద ఏర్పాటు చేసారు. ఉత్తరాఖండ్, బద్రీనాథ్; కేదార్‌నాత్; గంగోత్రి, యమునోత్రిలను కలిపేందుకు వీలుగా ఈ టన్నెల్ నిరానమణం చేపట్టారు. సిల్‌క్యారా వైపు 2.4 కిలోమీటర్లు, 1.75 కిలోమీటర్లు ఇతరవైపున ఈ టన్నెన్ నరిరానమణంచేస్తున్నారు. పూర్తి అయితే గంటసమయం ఆదా అవుతుంది. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ ఈ టన్నెల్ నిరానమణంచేపట్టింది.

ఈనెల 12వ తేదీ 205నుంచి 260 మీటర్లమధ్యలోని టన్నెన్ ఒక్కసారిగా కూలిపోయింది. 260 మీటర్లవద్ద కార్మికుఉలు చిక్కుకుపోయారు. వారు బయటకు వచ్చే మార్గం పూర్తిగా మూసుకుపోయింది. దీనితో గడచిన 17 రోజులుగా కార్మికులపరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోయిందిచివరకు ప్రభుత్వ కృషి, ఎన్‌డిఆర్ఎఫ్; ర్యాట్‌హోల్‌మైనింగ్ నిపుణుల కృషితో 41 మందిని వెలికి తీసుకురాగలిగారు. ముందు 57 మీటర్ల పొడవున పైపులైన్ వేసి కార్మికులవద్దకు చేరాలని నిర్ణయించిన అధికారులు ఆగర్ యంత్రంతో డ్రిల్లింగ్‌చేపట్టారు. ఈ మిషన్ 47 మీటర్లు తవ్విన తర్వాత ప్రమాదవశాత్తూ సొరంగంలోని ఇనుప పట్టీని ఢీకొనడంతో బ్లేడ్లు విరిగిపోయి పనిచేయలేదు. కొండపైనుంచి నిట్టనిలువునా డ్రిల్లింగ్ పనులుచేపట్టారు. అదేసమయంలో సరంగంలో చిక్కుకున్న అగర్‌మిషన్ శిథిజలాలను కట్టర్‌తో తొలగించారు. 12 మంది ర్యాట్‌హోల్ మైనర్ల సాయంతో డ్రిల్లింగ్ ఫనిచేపట్టి పూర్తిచేసారు.

తొలిసారిగా బయటకు వచ్చికూలీకి సీఎం ధామి స్వాగతం

సిల్‌క్యారా టన్నెల్‌లో కూలిపోయి 17 రోజులపాటు సొరంగంలోఓ చిక్కుకుపోయిన కార్మికులను ఎట్టకేలకు బయటకు తీసుకువచ్చారు. హైవే శాఖలమంత్రి వికెసింగ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామిలో సొరంగం ప్రాంతం వద్దనే ఉండి పరిశీలించారు. మొదటిసారిగా బయటకు వచ్చిన కూలీని సీఎం పుష్కర్‌సింగ్, కేంద్రమంత్రి వికెసింగ్‌లు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఒక్కో కార్మికుడిని ఐదునుంచి ఏడు నిమిషాలలోపే మొత్తం అందరినీ బయటకు తీసుకునివచ్చారు.

## రేపే ప్రజాస్వామ్య పండగ

≫ అనుకూలంగా ఓటేస్తారని అన్నారు. 3వ తేదిన బిజెపి భారీ విజయంతో అధికారంలోకి రానుందని, ఈ విషయంలో సందేహం లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటి బిసి సిఎం ఈ గడ్డపై బాధ్యతలు తీసుకోబోతారన్నారు. బడుగు, బలహీన వర్గాలు, యువత, మహిళలు, రైతులు కార్మికుల మాకు అండగా నిలుస్తున్నారన్నారు. మైనార్టీ వర్గానికి చెందిన ఆడబిడ్డలు కూడా బిజెపిని ఆదరిస్తున్నారన్నారు. తెలంగాణ సమాజం ఒక్కసారి ఆలోచించాలన్నారు. నిరుద్యోగ యువత ఆలోచించాలన్నారు యుపిఎస్సీ తరహాలో ఏ మాత్రం అవినీతికి తావులేకుండా నియామక ప్రక్రియ చేపడతామని భరోస్తా ఇస్తున్నాన్నారు. అది డబుల్ ఇంజన్ సర్కారు ద్వారానే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.

# అంతా గప్‌చుప్

≫ వారు. అధికార భారత్ రాష్ట్ర సమితితో పాటు ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బిజెపి విస్తృతంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాయి. మజ్లీస్,బిఎస్పీ, వామపక్షాలు సహా ఇతర పార్టీలు,స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించాయి. ఆయా పార్టీల తరఫున అగ్రనేతలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార సభలు,సమావేశాలు,ర్యాలీలు, రోడ్‌షోలలో పాల్గొన్నారు. తమ పార్టీ విధానాలను వివరిస్తూ వైరి పక్షాల వైఖరిని ఎండగడుతూ ప్రచారాన్ని వేడెక్కించారు. విమర్శలు, ప్రతి విమర్శలతో ఎన్నికల ప్రచారం కదన రంగాన్ని తలపించింది. ఆయా పార్టీల తరఫున ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలను ప్రజల్లోకి తీసుకెళ్ళే ప్రయత్రం చేశారు. బీఆర్ఎస్ తరఫున పార్టీ అధినేత, సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత రాష్ట్రమంతా పర్యటించి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల పక్షాన టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్, ఛత్తీస్‌గడ్ సీఎం భూపేష్ తదితర నేతలు ప్రచారాన్ని హోరెత్తించారు. ఇక బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డితో పాటు ఏకంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మలు బహిరంగ సభలు, రోడ్ షోలతో ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లారు.

పోలింగ్‌కు 48 గంటల సైలెన్స్ పీరియడ్ ప్రారంభమైంది. మొత్తం 119 నియోజకవర్గాలకుగానూ... 13 నియోజకవర్గాలలో పోలింగ్ 30వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకే ముగియనుంది. దీంతో ఆ 13 నియోజకవర్గాలలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటలతో ఎన్నికల ప్రచారం ముగిసింది. సిర్పూర్,చెన్నూరు,బెల్లంపల్లి,మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని,భూపాలపల్లి, ములుగు,పినపాక,ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట,భద్రాచలం నియోజకవర్గాలు ఈ జాబితాలో ఉన్నాయి. మిగతా 106 నియోజకవర్గాలలో సాయంత్రం ఐదు గంటలతో ఎన్నికల ప్రచారం ముగిసింది. సైలెన్స్ పీరియడ్ ప్రారంభంతో ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. దీంతో ఎలాంటి సభలు,సమావేశాలు, ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహించడానికి వీలు లేదు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. ప్రలోభాల కట్టడిపై ప్రధానంగా పోలీసులు దృష్టి సారించారు. మద్యం దుకాణాలు,బార్లు,కల్లు దుకాణాలను సాయంత్రం 5 గంటల నుంచి మూసివేయించారు. తెలంగాణలో మొత్తం 3కోట్ల 26లక్షల 2వేల 799 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు ఒక కోటీ 62లక్షల 98వేల 418 ఓట్లు, మహిళలు ఒక కోటీ 63లక్షల ఒక వెయ్యి 705 ఓట్లు ఉన్నాయి. అంతేగాక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2676 ట్రాన్స్‌జెండర్ ఓట్లు ఉన్నాయి. కొత్తగా యువ ఓటర్లు(18-19) 9లక్షల 99వేల 667 మంది ఉన్నారు. అందులో అబ్బాయిలు 5లక్షల 70వేల 274 మంది, అమ్మాయిలు 4లక్షల 29వేల 273 ఉన్నారు. ట్రాన్స్‌జెండర్స్ 120 మంది ఉన్నారు. సీనియర్ సిటిజన్ ఓటర్లు (80వేల పైబడి) 4లక్షల 40వేల 371 మంది ఉన్నారు. వీరి కోసం ఉచిత రవాణా సదుపాయం ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఐ ఓటర్లు 2,933,దివ్యాంగులు 5లక్షల 6వేల 921 మంది ఉన్నారు.దివ్యాంగుల కోసం పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 21,686 వీల్‌చైర్లను సిద్ధం చేశారు. బ్రెయిలీ లిపిలోనూ ఓటరు స్లిప్పులు,నమూనా బ్యాలెట్లు అందుబాటులో ఉంచారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు 644 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.120 పోలింగ్‌కేంద్రాలను దివ్యాంగులు నిర్వహించనున్నారు. 597 పోలింగ్ కేంద్రాలను మహిళలు నిర్వహించనున్నారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా 12వేల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఈసీ గుర్తించింది. మరోవైపు సమస్మాత్మక పోలింగ్ కేంద్రాలలో ఐదెంచల భద్రత ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 30న పోలింగ్ జరగనుండగా,,, డిసెంబర్ 3వ తేదీన ఫలితాలు వెలవనున్నాయి. పోలింగ్ నిర్వహణలో లక్షా 85వేల సిబ్బంది, 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు పాల్గొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల బందోబస్తు కోసం కేంద్ర ఎన్నికల సంఘం 375 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను రాష్ట్ర ప్రభుత్వం 50వేల మంది పోలీసులను కేటాయించింది.

## నన్ను ఓడిస్తే పాడెక్కుతా.. నా శవయాత్ర చూస్తారు

### హుజురాబాద్ ప్రచారంలో పాడి కౌశిక్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్28:** హుజురాబాద్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన పాడి కౌశిక్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించిన తీరు ఇప్పుడు సంచలనంగా మారింది. నాకు ఓటేసి గెలిపించండీ, ఓడిస్తే నా శవయాత్ర చూస్తారు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపిస్తే జైత్రయాత్ర, ఓడితే శవయాత్ర. నేను ఏ యాత్ర చేయాలో మీరే నిర్ణయించుకోండి అంటూ ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను వేడుకున్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/11/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 551478
2nd Prize Rs.7000/- 37505
3rd Prize Rs.3500/-
01512 03914 27407 35487 36881
61600 61799 85125 91249 96254
4th Prize Rs.200/-
1180 2308 3173 5642 7124 7421 8630
8850 9174 9352
5th Prize Rs.100/-
0055 1575 2040 2321 2882 4208 5230
6271 8460 8468
6th Prize Rs.50/-
0103 1693 3802 5113 5974 7339 8863
0455 2064 3815 5218 6096 7348 8944
0586 2145 3833 5253 6135 7499 9082
0677 2224 3908 5321 6218 7502 9369
0734 2231 3963 5332 6366 7865 9384
0781 2409 4045 5333 6379 7875 9494
0799 2466 4141 5374 6437 8063 9507
0992 2487 4256 5514 6546 8095 9512
1030 2554 4264 5533 6818 8198 9788
1152 2641 4608 5541 6859 8251 9962
1300 2917 4616 5590 6970 8305
1304 2965 4679 5839 7018 8360
1399 3223 4760 5928 7102 8443
1441 3332 4823 5935 7169 8521
1449 3481 4877 5969 7329 8837

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 723659
2nd Prize Rs.7000/- 95303
3rd Prize Rs.3500/-
02643 13484 28652 66029 67002
73270 74345 75063 75821 78718
4th Prize Rs.200/-
1583 3586 4169 5459 6839 7146 7814
8014 8087 8151
5th Prize Rs.100/-
0883 1628 2369 2877 3263 5272 6113
7489 8256 8291
6th Prize Rs.50/-
0062 1389 2970 4415 5753 7559 9160
0151 1484 2977 4435 5841 7591 9267
0163 1760 3061 4468 5912 7663 9454
0166 1870 3180 4480 6096 7672 9527
0230 1926 3221 4566 6153 7736 9608
0466 2081 3356 4594 6212 7747 9657
0597 2118 3379 4688 6220 7930 9668
0669 2212 3469 4750 6684 8234 9672
0730 2216 3572 4838 6857 8293 9709
0787 2442 3673 4984 7062 8442 9883
0819 2504 3889 5218 7164 8507
0918 2526 3972 5288 7316 8544
0929 2575 4296 5536 7318 8869
1104 2718 4297 5581 7535 9023
1118 2943 4351 5725 7551 9158

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/11/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 898824
2nd Prize Rs.7000/- 30447
3rd Prize Rs.3500/-
01952 31022 35791 45674 50427
56006 56731 74724 97657 98664
4th Prize Rs.200/-
0673 1008 2408 4543 6297 7151 7596
7854 9351 9448
5th Prize Rs.100/-
1125 1154 1788 3250 4693 5266 6320
6554 7583 9672
6th Prize Rs.50/-
0090 1728 2920 4290 5921 7554 8943
0137 1891 2926 4438 6059 7571 9099
0144 1973 3034 4758 6092 7761 9475
0284 1987 3073 4864 6247 7777 9536
0715 2109 3166 5188 6258 7815 9557
0734 2335 3174 5267 6278 7827 9605
0763 2390 3296 5515 6321 7987 9654
0818 2399 3340 5533 6460 8070 9835
1131 2427 3397 5565 6685 8113 9986
1175 2481 3444 5576 6840 8238 9996
1351 2615 3774 5618 6868 8325
1390 2772 3800 5738 7240 8437
1442 2840 3999 5755 7324 8576
1574 2859 4007 5855 7402 8757
1642 2873 4117 5864 7509 8760

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 237980
2nd Prize Rs.7000/- 38159
3rd Prize Rs.3500/-
12635 19208 37153 39725 61944
67179 71442 72937 75579 94230
4th Prize Rs.200/-
0170 0412 1308 1450 3663 5843 6964
8914 9469 9960
5th Prize Rs.100/-
3214 4825 5317 6829 6904 7390 7872
8988 9491 9565
6th Prize Rs.50/-
0084 1739 3534 4353 5723 7595 9108
0115 1788 3543 4370 5825 7655 9217
0229 1893 3578 4500 6062 7703 9315
0275 1919 3674 4609 6133 7760 9410
0313 2208 3721 4615 6179 7817 9511
0427 2263 3724 4652 6181 7848 9580
0448 2302 3761 4731 6235 7858 9645
0584 2415 3778 4733 6266 7925 9755
0715 2698 3818 4765 6549 7938 9798
0841 2715 3930 4815 6616 8083 9914
1280 2836 3948 5001 6751 8165
1306 2863 3960 5325 7279 8279
1346 3212 4027 5351 7395 8360
1405 3341 4065 5416 7482 8659
1489 3346 4348 5619 7526 8697

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/11/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 488126
2nd Prize Rs.7000/- 58476
3rd Prize Rs.3500/-
15790 43384 55026 56124 64404
76011 82669 93614 94417 95011
4th Prize Rs.200/-
1059 3293 3522 3776 6515 6658 6704
7141 8038 9414
5th Prize Rs.100/-
1742 2430 2467 3138 5165 5260 6856
7336 8687 9517
6th Prize Rs.50/-
0173 1510 2928 4570 5991 7121 9156
0309 1612 2976 4642 6025 7283 9175
0366 1755 3072 4907 6036 7288 9244
0582 1766 3108 4968 6138 7334 9315
0924 1899 3157 5174 6167 7412 9474
0944 2005 3265 5181 6296 7421 9479
0956 2229 3399 5304 6388 7985 9535
0963 2355 3495 5322 6409 8019 9750
1102 2396 3502 5331 6471 8182 9948
1131 2519 3539 5354 6503 8244 9978
1245 2580 3632 5811 6673 8278
1258 2607 3643 5839 6697 8588
1324 2743 3814 5843 6720 8807
1459 2854 4259 5951 6806 8853
1466 2915 4365 5952 6966 9017

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 371312
2nd Prize Rs.7000/- 12848
3rd Prize Rs.3500/-
17299 24896 30684 53319 60190
69046 77147 79761 91296 98997
4th Prize Rs.200/-
2136 3488 3740 4771 5970 6498 8128
8512 9586 9783
5th Prize Rs.100/-
1160 2139 2223 3869 4531 5948 6612
9246 9306 9359
6th Prize Rs.50/-
0085 2023 3443 4338 5752 6825 8920
0166 2113 3451 4379 5788 6876 9065
0225 2143 3462 4398 5863 6959 9107
0331 2183 3505 4642 5927 7079 9150
0449 2313 3514 4765 5956 7243 9169
0507 2338 3516 4826 6026 7344 9256
0508 2433 3663 4889 6033 7549 9341
0552 2528 3752 5069 6149 7680 9372
0609 2535 3790 5181 6292 7813 9444
0691 2728 3936 5208 6399 7843 9992
1697 2744 3955 5246 6512 8123
1708 3058 3957 5396 6555 8221
1724 3252 4112 5440 6556 8384
1820 3302 4174 5508 6570 8394
1917 3351 4312 5559 6734 8662

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/11/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 413249
2nd Prize Rs.7000/- 43570
3rd Prize Rs.3500/-
04919 09472 15260 16673 20505
31501 39217 43092 52281 72609
4th Prize Rs.200/-
0028 1770 4196 4248 4796 5342 6397
6826 7958 9294
5th Prize Rs.100/-
1078 1091 1769 2233 2871 2879 3681
4608 8374 9492
6th Prize Rs.50/-
0106 2058 3766 5220 6458 7926 8543
0444 2078 3916 5329 6589 7959 8845
0450 2082 3988 5507 6768 7989 8919
0619 2104 4088 5643 6804 8121 9034
0770 2203 4135 5769 7052 8131 9109
1044 2318 4175 5791 7135 8153 9291
1048 2646 4376 5810 7190 8158 9423
1200 2863 4447 5907 7235 8242 9455
1263 2916 4554 5922 7371 8253 9502
1337 3010 4555 6066 7404 8339 9696
1429 3315 4780 6077 7461 8344
1476 3350 4967 6107 7667 8415
1500 3541 5099 6125 7744 8489
1783 3606 5135 6208 7837 8492
1851 3686 5167 6394 7876 8493

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 625161
2nd Prize Rs.7000/- 12841
3rd Prize Rs.3500/-
14433 15531 16790 38760 61610
63842 66443 69332 85178 85930
4th Prize Rs.200/-
0757 2521 3003 4651 5367 5452 5625
6343 7311 9388
5th Prize Rs.100/-
0410 1300 1591 2069 3152 3903 5354
5502 6623 9142
6th Prize Rs.50/-
0024 1552 3305 4753 5802 6810 8262
0081 1635 3326 4776 5805 6959 8290
0164 1661 3376 4795 5985 7139 8372
0276 1667 3471 5053 6020 7159 8481
0353 1669 3525 5086 6081 7245 8610
0395 1746 3884 5152 6127 7531 8700
0416 1799 3896 5207 6136 7539 9164
0599 1938 4074 5215 6137 7545 9420
0601 2030 4193 5232 6293 7727 9492
0817 2192 4259 5393 6303 7799 9694
0974 2204 4368 5441 6344 7803
1150 2364 4377 5529 6640 7816
1313 2473 4398 5546 6749 8080
1338 2504 4399 5563 6753 8107
1525 2585 4653 5742 6773 8132

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/11/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 632784
2nd Prize Rs.7000/- 22890
3rd Prize Rs.3500/-
09728 23387 28594 29325 29526
31421 50282 55388 82865 94230
4th Prize Rs.200/-
0957 0961 1283 5559 6571 7069 7573
7899 9235 9590
5th Prize Rs.100/-
0454 2552 3308 4100 4848 6709 7234
7647 8126 8851
6th Prize Rs.50/-
0195 1646 2810 3948 6105 6955 8730
0222 1651 2902 4476 6120 6957 8869
0237 1719 3108 4887 6137 7011 8916
0298 1857 3115 4914 6174 7084 8963
0732 1858 3220 4927 6394 7140 9286
0799 1882 3293 4980 6467 7221 9463
0825 1948 3353 5165 6490 7236 9606
1137 1982 3392 5484 6501 7596 9927
1191 2211 3590 5549 6569 7715 9959
1197 2220 3766 5553 6601 7793 9988
1484 2377 3819 5628 6621 7836
1507 2527 3865 5720 6628 8007
1553 2600 3897 5745 6640 8073
1575 2706 3898 5792 6719 8557
1600 2730 3903 5873 6794 8714

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 138451
2nd Prize Rs.7000/- 63542
3rd Prize Rs.3500/-
19867 27572 40207 49445 51075
55444 57086 74060 81717 95117
4th Prize Rs.200/-
0820 0966 2103 3426 3749 5629 8532
8540 8635 8705
5th Prize Rs.100/-
1803 2304 2617 3206 3567 4291 5386
6790 6856 9447
6th Prize Rs.50/-
0107 2117 3220 4586 5579 6848 8843
0139 2240 3486 4654 5667 6888 9123
0190 2286 3536 4877 5682 7459 9133
0295 2308 3546 4897 5685 7558 9159
0364 2336 3700 4917 5709 7655 9502
0388 2681 3716 5027 5792 7870 9515
0553 2687 3756 5059 5983 7995 9559
0570 2709 3948 5078 6106 8212 9612
0737 2834 4235 5114 6131 8258 9956
0999 2841 4312 5175 6156 8519 9962
1129 2875 4408 5223 6166 8602
1311 2980 4429 5292 6495 8704
1441 3056 4459 5296 6690 8774
1911 3104 4493 5395 6758 8800
2025 3172 4563 5523 6805 8829

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/11/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 948410
2nd Prize Rs.7000/- 61875
3rd Prize Rs.3500/-
15457 26642 37221 37927 48842
59528 61249 72755 83638 94711
4th Prize Rs.200/-
0194 0526 2531 3053 3469 4427 4849
6411 8733 9945
5th Prize Rs.100/-
1099 1154 3022 3330 4210 4823 5165
8523 8728 9546
6th Prize Rs.50/-
0024 1721 3113 4165 6193 7161 8416
0151 1724 3133 4306 6215 7277 8639
0202 1861 3270 4351 6278 7326 8982
0206 2027 3338 4482 6372 7371 9137
0208 2139 3581 4586 6419 7599 9409
0428 2182 3590 4592 6537 7731 9434
0450 2221 3750 4773 6554 7732 9435
0552 2249 3930 4797 6647 7741 9517
0715 2264 3940 5242 6654 7813 9829
0733 2353 3959 5291 6714 7814 9844
0770 2636 3964 5296 6737 7886
0897 2712 4002 5340 6781 8079
1142 2730 4038 5505 6803 8200
1184 2801 4077 5628 6818 8208
1536 3107 4155 5907 7061 8210

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 836743
2nd Prize Rs.7000/- 25676
3rd Prize Rs.3500/-
14101 25187 36640 47171 47922
58591 69596 71279 82326 93520
4th Prize Rs.200/-
2635 2724 2759 3333 4159 6230 7679
9741 9877 9907
5th Prize Rs.100/-
0437 0966 1384 4828 5054 5483 5580
5811 6581 7802
6th Prize Rs.50/-
0349 1995 3915 4833 6132 7842 9164
0474 2269 3998 4834 6195 7945 9263
0765 2316 4120 4922 6232 7967 9388
0767 2332 4143 4954 6249 8084 9427
0890 2395 4147 4967 6361 8122 9575
0971 2488 4245 5065 6445 8250 9695
1082 2536 4273 5319 6558 8322 9827
1123 2786 4308 5324 6616 8360 9864
1126 2857 4310 5367 6665 8469 9929
1330 3090 4326 5423 7110 8650 9951
1559 3221 4333 5521 7117 8681
1710 3323 4479 5689 7158 8704
1739 3843 4668 5715 7247 8890
1798 3898 4750 5725 7261 8909
1962 3909 4752 5866 7503 8951



మంగళవారం హైదరాబాద్‌లో ఆటోలో ప్రయాణించిన రాహుల్



జిహెచ్ఎంసి కార్మికులతో రాహుల్

# కాంగ్రెస్ రాగానే ఆటో వాలాలకు రూ.12 వేల ఆర్థిక సాయం

### డెలివరీ బాయ్‌లకూ సాయం అందిస్తానని హామీ

### ఆటో ప్రయాణంతో మొదలైన రాహుల్ రోడ్‌షో

## ప్రియాంక గాంధీ, అశోక్‌గెహ్లాట్, కెసి వేణుగోపాల్, రేవంత్‌రెడ్డితో కలిసి మల్కాజ్‌గిరిలో రాహుల్ ప్రచారం

**హైదరాబాద్,నవంబర్28,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత మంగళవారం ఉదయం ఆటోలో జుబ్లీహిల్స్ ఏరియాలో ప్రయాణంతో రోడ్‌షోను మొదలు పెట్టారు. రాహుల్, ప్రియాంకలో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసే రోజున జోరుగా పర్యటనలు చేశారు. అనేక నియోజకవర్గాలలో ప్రజలతో కలియతిరిగారు. ప్రియాంక గాంధీతో పాటు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్, కెసి వేణుగోపాల్, రేవంత్‌రెడ్డి అభ్యర్థి మైనంపల్లి హనుమంత రావు కలసి పాల్గొని ఎన్నికల ప్రచారానికి మల్కాజిగిరిలో రాహుల్ శుభంకార్డు వేశారు. జైబోలో తెలంగాణఅంటూ ప్రియాంకవధేరా ప్రసంగం ప్రారంభించారు. హైదరాబాద్‌లో ఉదయం రాహుల్‌గాంధీ పారిశుద్ధ్యకార్మికులతో, ఆటోవాలా డెలివరీబాయ్‌ల తో ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల్లో భాగంగా అందరికీన్యాయం జరుగుతోందని భరోసాను రాహుల్ ఇచ్చారు ఆటోడ్రైవర్‌గా జీవితంలో ఎదొర్కొంటున్న సమస్యలు ఆటో అడ్డామీద కార్మికులుచెబుతుంటే ఆయన శ్రద్ధగావిన్నారు. మధ్యలో సందేహాలు వస్తే నివృత్తి చేసుకున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 12వేల ఆర్థిక సహాయం ఆటోవాలాకు ఇస్తామనిరాహుల్ తెలిపారు. హైదరాబాద్‌లో అభి వృద్ధిజరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే అని ఆయన అన్నారు. డెలివరీ బాయ్‌లు రాహుల్‌కు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. మా సంపాదన కేవలం పెట్రోల్ కే సరిపోతుందని వారు వివరించారు. గిగ్‌వర్కర్స్ సామాజిక భద్రత కోసం రాజస్థాన్‌లో అమలే చేసే పథకం తెలంగాణలో కాంగ్రె స్ ఆచరణలో పెడుతుందని రాహుల్ తెలిపారు. ప్రతి ఆర్థిక లావాదేవిలో కొంతభాగం గిగ్ వర్కర్స్ సోషల్ సెక్యురిటీ కోసం కేటాయిస్తున్నట్లు తెలిపారు. నాంపెల్లిలో జరిగిన రోడ్‌షోలో బిజెపి బిఆర్ఎస్ ఎంఐఎం పార్టీలు అవగాహ నతో ఒక్కటై పనిచేస్తున్నాయని ఆరోపించారు. బిజెపి ఇచ్చిన లిస్టుతో ఎంఐఎం అభ్యర్థులను ప్రకటించిందని రాహుల్ ఆరోపించారు. తెలంగాణలో దొర సర్కా ర్‌పోవాలంటే కాంగ్రెస్ చేతికి ఓటు వేయాలని కోరారు. మోది కెసిఆర్ ఓవైసి ముగ్గురు ఒక్కటే అనిఆయన అన్నారు. లక్షకోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్ కుంగిపోతున్నాయి అని ఆయన ఆరోపించారు. కెసిఆర్‌కు బైబై చెప్పే సమ యం వచ్చింది. పార్లమెంట్‌లో బిజెపి అన్నిరకాలుగా బిఆర్ఎస్‌కు సహాకరిం చింది. నోట్లరద్దు జిఎస్‌టి విషయంలో మద్దతుఇచ్చింది. బిజెపి విభజన రాజకీయం చేస్తోంది. కాంగ్రెస్ నేతల ఇళ్ళపై ఐటి ఇడి దాడులు చేశారు బిఆర్ఎస్ నాయకుల ఇళ్ళపై జరగలేదు ఇదేనిదర్శనం అని ఆయన అన్నారు. ప్రైవేటు స్కూళ్ళకు దీటుగా సర్కార్ బడులు తీర్చిదిద్దుతాం అని రాహుల్ అన్నారు. 24గంటలు ఉచిత విద్యుత్ రైతులకు ఇస్తాం ఇళ్ళకు 200 యూనిట్ల కరెంటు ఫ్రీగా ఇస్తాం. రైతుకు 15వేలు పెట్టుబడి సహాయం అందిస్తాం రైతుబంధు కూడాఇస్తాం అనిఆయనఅన్నారు. వంటగ్యాస్ రూ.500 సిలెండర్ ఇస్తాం,.మల్కాజిగిరలో పదేళ్ళ బిఆర్ఎస్ పాలనవల్ల ప్రజలకు ఏమి ఒరగలేదని ప్రియాంకవధేరా ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ కుటుంబంకు మాత్రమే ఉద్యోగం వచ్చింది. తెలంగాణ ప్రజల బతుకులు మారాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఆమె అభ్యర్థించారు. అవినీతి కెసిఆర్‌ను ఇంటికి పంపే సమయం వచ్చిందని ఆమె గుర్తుచేశారు. దొరలతెలంగాణ కావాలో ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోండని ప్రియాంక ప్రజలను అప్రమత్తం చేశారు.

## మార్పుకావాలి.. కాంగ్రెస్ రావాలి

≫ దొరల తెలంగాణను ప్రజల తెలంగాణగా మార్చుకోవడానికి మనం అందరం కలిసి ఇందిరమ్మరాజ్యం తెచ్చుకోవాలి. మీ కలలు సాకారం కావాలి. మార్పుకోసం ఓటువేయండి కాంగ్రెస్ రావాలి మార్పు తేవాలి. మీకు ఎప్పుడూ కృతజ్ఞురాలును. మన కలల తెలంగాణ సాకారం కోసం మార్పుకావాలి కాంగ్రెస్ రావాలి అని సోనియా వీడియో సందేశం ద్వారా ప్రజలను కోరారు.

## రాష్ట్రంలో మళ్లీ కరోనా కేసు

≫ తెలంగాణలో 415 కోవిడ్ టెస్టులు జరిగినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. అందులో 35 టెస్ట్‌ల వివరాలు తెలియాల్సి ఉంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు మొత్తం 3 కోట్ల 91 లక్షల 64వేల 762 కోవిడ్ టెస్టులు చేశారు.

## అరగంట తర్వాతే ఎగ్జిట్‌పోల్స్

≫ వచ్చేయాలని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పోస్టల్ బ్యాలెట్ ఎక్స్ఛేంజ్ సెంటర్ నడుస్తోందని వెల్లడించారు. ప్రతి రూట్‌కు నిర్దేశిత మార్గం, ఆ మార్గాన్ని డీవియేట్ చేయరాదని వాహనాల్ని ఎక్కడా ఆపరాదని స్పష్టం చేశారు. ఎపిక్ పంపిణీ మంగళవారం పూర్తి చేశామని తెలిపారు.

ఎపిక్ లేకపోతే 12 ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డులు ఉన్నట్లు తెలిపారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిపు గుర్తింపు కార్డు కాదని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 737 కోట్ల సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. రూ.302 నగదు, రూ.125 కోట్ల విలువైన మద్యం రూ.40 కోట్ల విలువైన డ్రగ్స్, రూ.186 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.84 కోట్ల విలువైన ఇతర కానుకలు స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు. 29న దీక్షా దివస్ తదితర ఎలాంటి కార్యక్రమాలకు ఎలాంటి అనుమతి లేదని... 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పారు. ఎక్కడ కూడా ఐదుగురికి మించి గుమికూడరాదని వికాస్‌రాజ్ పేర్కొన్నారు. హోమ్ ఓటింగ్ 27,178 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, అందులో సీనియర్లు 15,999 మంది ఉన్నారని తెలిపారు.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-11-2023 బుధవారం సంపుటి : 29
సంచిక : 299 పేజీలు : 10+4 వెల : 6.50


5 రాష్ట్రాలలో 1452 మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు 5లో

ఏజెన్సీలో మళ్లీ మావోయిస్టుల అలజడి 8లో

# అంతా గప్‌చుప్

## ఆగిన ప్రచార హోరు

**13 సెగ్మెంట్లలో గంట ముందే..**

రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్

మొదలైన ప్రలోభాల పర్వం

**పోల్ మేనేజ్‌మెంట్‌పై అభ్యర్థుల దృష్టి**

రేపు పోలింగ్, 3న ఫలితాలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్28:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. దాదాపు నెల రోజులుగా హోరెత్తించిన మైకులు బంద్ అయ్యాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మంగళ వారం సాయంత్రం 5 గంటలతో ప్రచార గడువు ముగిసింది. అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ 9వ తేదీన ప్రకటన వెలు వగా... ఈనెల మూడో తేదీన నోటిఫికేషన్ విడుద లైంది. ప్రకటన కంటే ముందే రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. నామినేషన్ల ఘట్టం పూర్త య్యాకి ప్రచారం మరింత ఉధృతంగా సాగింది. ప్రచార రథాలు, పాటలు, బహిరంగ సభలు, పాద యాత్రలు, ర్యాలీలు, బైక్ షోలు ఒకవైపు సాగగా, మరోవైపు అభ్యర్థులు, వారి అనుచరులు గడపగడపకు వెళ్లి ఓటర్లను కలవడం ఇలా తమకు తోచిన పద్ధతులలో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ప్రచారం జరిగినన్ని రోజులు అభ్యర్థులు ఉదయాన్నే సభల నిర్వహణ కోసం జన సమీకరణ చేసుకొని సభల్లో పాల్గొని తర్వాత రాత్రికి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలవడంతో ముగించే ≫2

# అరగంట తర్వాతే ఎగ్జిట్‌పోల్స్

## ప్రలోభాలకు తావు లేకుండా విస్తృత తనిఖీలు

**నాన్ లోకల్ నేతలు వెళ్లిపోవాలి: మీడియాతో సిఇఒ వికాస్‌రాజు**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతి నిధి, హైదరాబాద్,నవం బర్ 28:** ఎన్నికల ప్రచారా నికి సంబంధించి ఎలాం టివి ప్రదర్శించవద్దని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ పేర్కొ న్నారు. టీవీలు,రేడియో లు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో ప్రచారంనిషిద్ధమని స్పష్టం చేశారు. పోలింగ్ ముగి సిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్‌పోల్స్ నిషేధమని వివరించారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచార పర్వం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియాలోనూ ఎన్నికల ప్రచారం నిషిద్ధమని తెలిపారు. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఓటరు స్లిప్పులపై పార్టీలు గుర్తులు ఉండకూడదని చెప్పారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు వేశారన్న సీఈవో... విధుల్లో ఉన్నవారు 1.48 లక్షల మంది ఓటు వేశారని పేర్కొన్నారు. మంగళవారం కూడా ప్రభుత్వ ఉద్యోగులు, ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 27,094 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉన్నట్లు తెలిపారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న 7,571 ప్రాంతాల్లో బయట కూడా వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మొత్తం 3,803 సెక్టార్లలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని సీఈవో వికాస్‌రాజ్ వివరించారు. పోలింగ్ కేంద్రానికి ఏదైనా గుర్తింపు కార్డు తీసుకెళ్లాలని, పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం అని తెలిపారు. ఎన్నికల మెటీరియల్ డిస్‌ప్లే చేయరాదని, ఓటర్లను ప్రభావితం చేసే వాటిని మీడియాలో చూపరాదని కోరారు. ఒపీనియన్ పోల్స్ ప్రకటించారదని, ఎలక్ట్రానిక్స్ మీడియాలో ఎలాంటి ప్రకటనలు ఇవ్వరాదని స్పష్టం చేశారు. అదేవిధంగా బల్స్ ఎస్ఎంఎస్,వాయిస్ ఎస్ఎంఎస్‌లు పంపరాదని సూచించారు. రాష్ట్రంలో నాన్‌లోకల్ నేతలు వెళ్లిపోవాలని, స్థానికేతర ఓటర్లు ఉండరాదని.. వారు వెంటనే వెళ్లిపోవాలని చెప్పారు. ప్రలోభాలు అరికట్టడం చాలా కీలకమని ఇందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. 24 గంటల పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. పోలింగ్ సందర్భంగా అభ్యర్థికి ఒక వాహనానికి మాత్రమే అనుమతి ఇస్తున్నట్లు వివరించారు. వాహనాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి తీసుకోవాలని చెప్పారు. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని, ఈవీయం ర్యాన్డమైజేషన్ పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ తర్వాత అవసరమైతే అభ్యర్థుల తరఫువారు ఈవీఎం వాహనాలను ఫాలో చేయవచ్చని పేర్కొన్నారు. బుధవారం ఈవీఎం,ఎన్నికల సామాగ్రి పంపిణీ ఉంటుందని, ఈవీఎంల పంపిణీ, రవాణాకు సంబంధించి ఏదైనా సందేహాలు ఉంటే అభ్యర్థులు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు వెళ్లొచ్చని పేర్కొన్నారు. 30న తెల్లవారు జామున మాక్ పోలింగ్ ఉంటుందని, ఏజెంటు ఉదయం 5.30కి ≫2

# మార్పుకావాలి.. కాంగ్రెస్ రావాలి

**సోనియా విడియో సందేశం**



**హైదరాబాద్,నవంబర్ 28,ప్రభాతవార్త:** తల్లికి బిడ్డపై ప్రేమ వెలకట్టలేనిది. తెలంగాణ బిడ్డలపై నా ప్రేమ అలాంటిదే అనీ ఎక్స్ 'వేదిక ద్వారా సోనియాగాంధీ వీడియో ట్వీట్‌చేశారు. నేను మీ దగ్గరకు రాలేకపోవచ్చు, నా మనసెప్పుడూ మీకు దగ్గరగా వుంటుంది. మీ మనసు కూడా నాకు దగ్గరగా వుంటుంది. రాష్ట్రాన్ని ప్రజల తెలంగాణగా మార్చుకుందాం. తెలంగాణ ప్రజలకు మంచి ప్రభుత్వం లభించాలి. సోనియమ్మ అంటూ నాపై ఎంతో ప్రేమ చూపారు. మీ ప్రేమకు అభిమానంకు ఎప్పుడు రుణపడి వుంటాను, తెలంగాణ అమరవీరుల స్వప్నం పూర్తిగా అవడం చూడాలనుకుంటున్నాము. ≫2

# ఇందిరమ్మ రాజ్యం వస్తే ఆకలి-చావులే

## మళ్లీ రాగానే గజ్వేల్ మరింత అభివృద్ధి

**ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కెసిఆర్**



గజ్వేల్ ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

**గజ్వేల్, నవంబర్ 28 (ప్రభాతవార్త):** ఇందిరమ్మ రాజ్యం వస్తే ఆకలిచావులు తప్పవని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ఎమర్జెన్సీ వచ్చింది మరిచిపోయారా అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలోనే ఆకలిచావులు అధికంగా ఉండేవని, ఏ ముఖం పెట్టుకొని ఇందిరమ్మ రాజ్యం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందని, వ్యవసాయ పొలాల వద్ద 10 హెచ్‌పి మోటార్లు పెట్టి నీటిని తీసుకొని సాగు చేస్తున్నారంటున్నారని, రాష్ట్రంలో రైతులు 10 హెచ్‌పి మోటార్ వాడుతారా అని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఒకవేళ 10 హెచ్‌పి మోటార్ వాడితే రైతులందరూ ఒకేసారి మోటార్ ఆన్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్ ఉంటుందాఅని, రేవంత్‌రెడ్డి ≫8

# రాష్ట్రంలో మళ్లీ కరోనా కేసు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్28:** తెలంగాణలో మళ్లీ కరోనా మహమ్మారి కలకలం రేపుతోంది. తాజాగా రాష్ట్రంలో ఒక కరోనా కేసు నమోదైంది. చాలా రోజుల తర్వాత మళ్లీ కరోనా కేసు నమోదైనట్లు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంగళవారం సాయంత్రం కోవిడ్ బులిటెన్ విడుదల చేసింది. ఈ కేసుతో ఇప్పటి వరకు తెలంగాణలో 8,44,492 కేసులు నమోదైనట్లు వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. మంగళవారంనాడు ఒకరు కోవిడ్ నుంచి కోలుకోగా.. ఇప్పటి వరకు 8,40,377 మంది ప్రాణాలు విడిచారు. రాష్ట్రంలో ఇంకా నలుగురు కోవిడ్ ఐసోలేషన్ లేదా చికిత్స తీసుకుంటున్నారు. మంగళవారం ఒక్క రోజు ≫2

# రేపే ప్రజాస్వామ్య పండగ

## అమరవీరుల స్వప్నాన్ని సాకారం చేసుకుందాం

**తెలంగాణ ప్రజలకు కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ**

**హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య పండగ 30వ తేదిన జరగనుందని, ఈ ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, ప్రజాస్వామ్యం గెలవాలని బిజెపి కోరుకుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అవినీతి పార్టీలు, కుటుంబ పార్టీలు ఓడిపోవాలని తెలంగాణ సమాజం కోరుకుంటుందన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవహేళన చేసే పార్టీలకు, సామాజిక తెలంగాణకు అడ్డుగా ఉన్న పార్టీలకు, తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలకు అడ్డుగా ఉన్న పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. మరోసారి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల చేతుల్లో ప్రజలు పడకూడదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఓటేయాలన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోడి చెప్పినట్లుగా బిజెపిని ఆశీర్వదించాలని తెలంగాణ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నారన్నారు. 30వ తేదిన సునామీలాగా ప్రజలు మాకు ≫2




వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో ఆవశ్యకం.

- రోష్ ఫోకాల్డ్

# ప్రకృతితో చెలగాటాలొద్దు

విశ్వవ్యాప్తంగా మానవతప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపారప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు,దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో ఏడెనిమిదేళ్లలో ఇండియా జనాభా 145 కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్టుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ముఖ్యంగా అటవీసంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతిరోజూ మూడువందల ముప్ఫైఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించారు. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయలో ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికి వేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నది. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతటి నష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ఇక పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యం నియంత్రణ మాటలకే పరిమితం అవుతున్నది. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానాలు విధించినా పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యం పెరిగిపోతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని, ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకేప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటు చేసుకుంటున్నాయి. యేటా 380కిపైగా ప్రపంచ వ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఉపద్రవాలతో ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, హైతీ, న్యూజిలాండ్, నేపాల్ లాంటి ఎన్నోదేశాల్లో ఈ యేడాది వచ్చిన భూకం పాలు ప్రళయమే సృష్టించాయని చెప్పొచ్చు. మొన్న ఫిబ్రవరిలో సిరియాలో భూకంపం కారణంగా దాదాపు యాభైతొమ్మిది వేల మందికి పైగా అసులువు బాసారు. సెప్టెంబరులో మొరోకలో వచ్చిన ప్రకంపనాలతో దాదాపు నాలుగువేల మంది జీవితాలు సజీవ సమాధి అయిపోయాయి. ఇక పశ్చిమ అఫ్ఘానిస్థాన్‌లో సెప్టెంబరులో వచ్చిన భూప్రకంపనాలు విలయమే సృష్టించాయని చెప్పొచ్చు. ఇప్పటికీ ఆ బాధితులు కోలుకోలేకపోతున్నారు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూ ప్రకంపనాలు కన్పిస్తూనే ఉన్నాయి. చెన్నై, పూనె, ముంబయి, కోల్‌కతా, ఢిల్లీ, లాంటి దాదాపు డెబ్భైఎనభై నగరాలకు భూకంపాలు పొంచి ఉన్నట్లు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు.పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్తల వల్ల ఉపద్రవాలకు సంబంధించి ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్న కారణంగా ఏర్పడుతున్న ప్రకృతి విజృంభణకు అడ్డుకట్టవేయలేకపోతున్నారు. ఇక వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయరంగం కుదేలవుతున్నది. తుఫాన్‌ల బారి నుంచి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతాన్ని శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడుకునేందుకు త్రికరణ శుద్ధిగా కృషి చేయాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మరెన్నో ప్రళయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

మనుషులందరూ మట్టి నుంచి వచ్చినవాళ్లే. వారు పరస్పరం గౌరవ ప్రదంగా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉంది.



అంబేద్కర్

మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు కాని, మనిషిగా భూమిమీద బతకడం నేర్చుకోలేదు.



బెర్ట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### మద్యం మహమ్మారిని అరికట్టాలి

మద్యం మహమ్మారిని అరికట్టకపోతే మరెన్నో ప్రమాదాలు జరిగిప్రాణాలు గాలిలో కలిసిపోతాయి.విశాఖపట్నం హార్బర్‌లో బోటు ప్రమాదం మద్యంపార్టీలో ఒక వ్యక్తి మద్యం తాగి విచక్షణారహితంగా కాల్చిన సిగరెట్ వేరే బోటుపైకి విసరడంతో మంటలు చెలరేగి వారి నిర్లక్ష్యానికి మూల్యంగా కోట్ల నష్టం వాటిల్లింది.ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగినప్పుడు మీడియా మొదలుకొని అందరూ తెగ హడావిడి చేయడం, తర్వాత దాన్ని గురించి మరిచిపోవడం షరా మామూలే. అనుకోని సంఘటనలతో ప్రభుత్వానికి ఎక్స్‌గ్రేషియా రూపంలో కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ప్రజాధనం ఈ రకంగా కూడా వృథాఅవుతోంది. రాజుల కాలంలో మొదలైన సురాపానం తర్వాత వైద్య చికిత్స సమయంలో మత్తుకోసం, ఆ తర్వాత తరాల్లో అది ఆలవాటలైన సారాపానంగా మారి మన దేశంలోని స్వదేశీ మద్యంతో బ్రిటిష్ వాళ్ల పుణ్యాన విదేశీ మద్యంతోడై నేటికి మద్యం సేవించేవారి సంఖ్య దేశవ్యాప్తంగా 50 శాతానికి దగ్గరవుతోంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### నోటాకు ప్రాధాన్యత

ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్యానికి ప్రాణం లాంటివి. అలాంటి ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే మంచి అభ్యర్థులను ఎన్నుకోవడం పౌరుల కనీస బాధ్యత. కానీ రాజకీయపార్టీలు నేరచరితులు, కులం,మతం, డబ్బు, అధికారం వంటి విషయాల ప్రాతిపదికంగా ఎన్నికల్లో అభ్యర్థుల్ని నిలబెడుతున్నాయి. పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరూ నచ్చలేదని తెల్పడానికి నోటా అనే ఆప్షన్ ఉన్నప్పటికీ నోటాను ఒకఅభ్యర్థిగా పరిగణించడంలేదు. నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చినప్పటికీ పోటీచేసే అభ్యర్థులలో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారిని ఎన్నికైనట్లు ప్రకటిస్తున్నారు. ఇలా నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని గెలిచినట్లుగా ప్రకటించడం అసలైన ప్రజాస్వామ్యం అనిపించుకోదు.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

### అతివిశ్వాసం పనికిరాదు

తెలంగాణలో బిఆర్‌ఎస్ మూడోసారి గెలుస్తోందని కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నారని ప్రతి ఎన్నికల సభలోనూ చెప్పుకుంటున్నారు బిఆర్‌ఎస్ నాయకులు. అయితే ముందు ముందు ఏం జరగనుందో ఓటరు మనసులోఏముందో ఎన్నికల సమయం వచ్చేసరికి పరిస్థితులు ఎవరికిఅనుకూలంగా ఉంటాయో ఎవరుచెప్పగలరు! .

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రచార రథాలకు విరామం

నెలరోజుల నుండి ప్రతి ప్రచారరథం వారి అభిమాన నాయకుని గొప్పతనం వివరిస్తూ, పోటీలోఉన్న అభ్యర్థి ప్రత్యేక పాటలను రూపొందించడం జరిగింది.ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పదిగంటల వరకు ప్రచారంజోరుగా సాగింది.ప్రతి నియోజకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. కళాకారుల ప్రత్యేక ప్రచార రథాలు కళాకారులు చేసే ఆటపాటలు, కళారూపాలు, ప్రసంగాలు,ఓటర్లను ఆలోచింపచేశాయి.ఏ గల్లికి వెళ్లినా ప్రచార రథాల పాటలు ఆటలు వివిధ వాహనాలకు ప్రత్యేకంగా రూపొందించిన పోటీ చేస్తున్న అభ్యర్థుల ఫొటోలు, రాష్ట్రస్థాయి నాయకులు, జాతీయస్థాయి నాయకుల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలు, ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోతో కూడిన పోస్టర్లు,బ్యానర్లు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. ఏదిఏమైనా ఏ నియోజకవర్గంలో ఏపార్టీ ఎవరిది విజయమో, ఎవరిది అపజయమోడిసెంబర్3న జరిగే ఓట్లలెక్కింపుగురించివేచి చూద్దాం.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ప్రలోభాలకు లొంగకూడదు

ఈనెల 30న తెలంగాణలో జరగబోయే ఎన్నికలు ప్రజల అయిదేళ్ల భవితవ్యాన్ని నిర్దేశించేవని గుర్తుంచుకోవాలి.గెలుపే లక్ష్యంగా కొన్నిపార్టీలు మద్యం డబ్బులను విచ్చలవిడిగా పంపిణీ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఎన్నికలకు ముందు ఒక మాట, గెలిచాక ఒక మాట మాట్లాడే పార్టీల వల్ల కొన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా నిరుద్యోగ విద్యార్థులు వారి విలువైన కాలం కోల్పోయారు. ఉద్యోగశ్రేణిలో కొత్త రకం చేరకుండా పాలనలో నవ్యత రాదన్నసంగతి తెలియకుండా నాయకులు దశాబ్దకాలంగా ఉద్యోగార్థులను నియామకాల కోసం ఎదురు చూపులకే పరిమితం చేయడం శోచనీయం. సంక్షేమం,అభివృద్ధి అనేవి ప్రభుత్వానికి రెండుకళ్లు.ఈఎన్నికల్లో ప్రజలు విలక్షణ తీర్పు ఇవ్వాలి.

-సుగంధ శ్రీనివాస్, కరీంనగర్‌జిల్లా

### పెరుగుతున్న యాచకవృత్తి

ఈ మధ్యకాలంలో చాలా మంది సర్వాంగాలు సక్రమంగా ఉన్నా యాచక వృత్తిలోకి వచ్చేస్తున్నారు. ప్రధాన కూడళ్ల వద్ద,ట్రాఫిక్ సిగ్నల్స్‌పడినప్పుడు చిన్నారులు వాహనాల దగ్గరకు వచ్చి భిక్షాటనచేస్తున్నారు. ఇటువంటి చిన్నారులను సంబంధిత అధికారులు గుర్తించి, వసతి గృహాలకు తరలించాలి. వారికి చదువు చెప్పించి వారిని యాచకవృత్తి నుంచి బయటకు తీసుకురావాలి.

-షేక్ అస్లాం , శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మేనిఫెస్టోల్లో కనిపించని 'అప్పులు'!

*రాష్ట్రంలో ఉన్న అప్పు ఎంత? అదనంగా వీటికోసం చేయాల్సిన అప్పుఎంత? వీటిని నెరవర్చేం దుకు అవసరమైన నిధులను ఎలా సమకూర్చుతారు? వాటి పట్ల పార్టీలకు ఉన్నటువంటి విధానాలు ఏమిటి? ఈ కుప్పలు తెప్పలు అడ్డగోలుగా చేసే అప్పుల వల్ల ప్రతి మనిషి తలపై, భవిష్యత్తు తరంపై మోపబడుతున్న అప్పుభారం ఎంత? అనేటువంటి విష యాలను కూడా మేనిఫెస్టోలో ఎందుకు చేర్చరు? ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదా? ఈ విషయాల్లో అన్ని రాజకీయ పార్టీల ఆలోచన ధోరణి ఒకటే కదా? ఈ పార్టీలన్నీ ఒక్కతీరు ఆలోచనలతోనే ప్రజలను మభ్యపెట్టి ఎక్కునో, తక్కువో పైసలు పంచి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తాయి. కానీ నిజంగా సమాజంలోని అసమానతలు పోగొట్టడానికి అందరికీ సమాన అవకాశాలు, అందరికీ గౌరవప్రదమైన జీవన ప్రమాణాల మేర జీవించే సౌకర్యాలను కల్పించడానికి కృషి చేయవు.*

వి. దిలీప్

రాష్ట్రమంతా క్రమంగా చలి పెరుగుతుంటే అంతే సమాంతరంగా నిత్యం వేడి కూడా పెరుగుతున్నది. కాకపోతే అది రాజకీయ వేడి. ఎన్నికల వేడి. కొన్ని కలలు, కోటి ఆశలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ తనను తాను అవలోకించుకుంటున్నది. తనలోనే తాను మాట్లాడుకుంటున్నది. ఎందుకోసం ఈ బిడ్డలు ఇంతగా ప్రాణాలకు తెగించి కొట్లాడింద్రు అని. మొత్తం సమాజం ఒక నివురుగప్పిన నిప్పులా ఉన్నది. ఏ గొంతును తడిమినా పదేళ్లపాలన పట్ల నిరసన వేడి తగులుతున్నది. అట్లా అని కొత్త ప్రభుత్వంపైన ఆశావాహదృక్పథంలో ఏమీ లేదు. కొంత ఉపశమనం కోసం తండ్లాడుతున్నది.వీళ్లింతే, ఎవరో ఒకరులే కాసింత ఊపిరిపీల్చుకునే సమయమైనా కాసిన్నిరోజులు దక్కుతాయని, ఓటు వేయక తప్పదు కాబట్టి ఎవరో ఒకరు వారి మొఖాన పడేద్దాం అనే తలపుతో ఓట్లు వేస్తున్నారు. కానీ నిజంగా ఈ రాజకీయ పార్టీలు ఏవి కూడా సామాన్య ప్రజల జీవితాలను మరుస్తాయనే ఆశ ప్రజల్లో లేదు. వాటికి ఆయా రాజకీయ పార్టీల ఎన్నికల హామీపత్రాలే నిదర్శనం. అన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టోల్లో ఉన్న ఏకైక సాధారణ సూత్రీకరణ ఏదైనా ఉన్నదా అంటే అది సంక్షేమం పేర డబ్బు పంచడం. ఎక్కువో తక్కువో తేడాలు తప్పితే అందులో ప్రత్యేకతలు ప్రధాన రాజకీయ పార్టీలుగా ఉన్న ఏపార్టీ మేనిఫెస్టోలో లేవు. ప్రజల సుస్థిరాభివృద్ధికి, గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన ప్రణాళికలను ఏ పార్టీ అయినా చూపిస్తదేమో అని వెతికితే కూడా దొరకని స్థితి ఉన్నది. డబ్బులు పంచడాన్నే సంక్షేమంగా చూపించే స్థితికి దిగజారిన రాజకీయ పార్టీలన్నీ ప్రజల తక్షణ ప్రయోజనాల, అవసరతలను, బలహీనతలను ఆసరాగా చేసుకుని డబ్బుపంపిణీతో అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్న వారందరూ ఎన్నికంటే ఓటరు స్లిప్పులు లెక్కలు మాత్రమే చూస్తున్నారు కానీ ఆ స్లిప్పులకు ఒక విలువ ఉంటుందని, వాటిని కలిగిన ఉన్న మనుషులకు కొన్ని విలువలు, హక్కులు ఉంటాయని వాటికి దఖలు పడి పనిచేయడమే ప్రజా ప్రతినిధులుగా తమ పని అనే విషయాన్ని విస్మరించి రాజకీయాలను పూర్తిగా వ్యాపార వస్తువుగా మార్చిన ఘతనమాత్రం నాయకులందరికీ దక్కుతుంది. ఇవ్వాలా ఏ రాజకీయ పార్టీ మేనిఫెస్టో ఏది చూసినా ఏమి కనపడుతుంది అంటే దానికిన్ని పైసలు ఇస్తాం, దీనికిన్ని పైసలిస్తాం అని అంకెల తేడా మాత్రమే తప్ప ఆలోచనల తేడా ఏమీ లేదు. నూటికి డెబ్బై శాతంపైగా నివసిస్తున్న గ్రామీణ జనాభాలో అధికశాతం మంది వ్యవసాయం, వ్యవసాయ కూలీల మీద ఆధారపడి వారి జీవితాలను కొనసాగిస్తున్నారు. ఏ వైపున ఏ ప్రకృతి విపత్తు వచ్చి ఆరుగాలం పడ్డ శ్రమను నీళ్లపాలు చేస్తుందో తెలియని భరోసా లేని రైతుల బతుకులకు నిజంగా కావల్సింది ఏమిటి? వీళ్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి పొందేటువంటి రైతు బంధో, మరే పేరుతోనో పొందే డబ్బులా లేక వారి పంటలకు పంట నష్టానికి బీమా కల్పిస్తే గౌరవంగా పరిహారం పొందే హక్కా? నిజంగా ఏది రైతుల శ్రమకు తగిన పరిహారాన్ని, గౌరవాన్ని ఇనుమడింపచేస్తుంది. కౌలు రైతులను గుర్తించమని కొందరు అంటుంటే కౌలు రైతులకు పైసలిస్తాం అని ఇంకొకరు అంటున్నారే కానీ పంట పండించుకునే ప్రతిరైతుకు మద్దతు ధర కల్పిస్తామని హామీ ఎవరి మేనిఫెస్టోల్లో మచ్చుకైనా కనపడటంలేదు ఎందుకని? ఎందుకంటే ఈ రాజకీయ పార్టీలన్నీ పని చేసేది వారి వారి అనునాయ దళారీ బంటుల కోసమే. ఇవ్వాలా ప్రతి పేద కుటుంబ సంపాదనలో నూటికి డెబ్భైశాతం డబ్బులను విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారు అనేది మనందరి అనుభవపూర్వక అవగాహన.రోగమొచ్చి దవాఖానలోపడితే ఇన్ని లక్షలు ఇస్తాం అంటున్నాయి. కానీ ఆ అనారోగ్యజీవి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగి వచ్చేదాకా ప్రభుత్వాల బాధ్యత అని అనట్లేదు ఎందుకు? ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసి ప్రైవేట్ వైద్యాన్ని పరిమితం చేస్తామని హామీ లేదు ఎందుకు? కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందిస్తామని ప్రభుత్వ వైద్యాన్ని అవమానపరుస్తున్న



రాజకీయ నాయకులు నాణ్యమైన వైద్యం అందించడం మా ప్రభుత్వాల బాధ్యత అని మాట్లాడటం లేదు ఎందుకో? ఆలోచించండి. మళ్లీ విద్యావిధానంలో కూడా అందరిదీ ఒకటే భావజాలం. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తామని అంటాయే కానీ అన్ని విద్యాసంస్థల్లో ఒకేరకమైన, నాణ్యమైన విద్యను అందిస్తామని హామీ ఇవ్వడం లేదు ఎందుకో? కోట్లకు కోట్లు రూపాయలనువారి అనుచర దోపిడీ విద్యావ్యాపారస్తులకు కట్టబెట్టడం కోసం తాపత్రయపడే పాలకులు ఫీజు నియంత్రణ చట్టాన్ని తయారు చేసి ప్రైవేట్ విద్యాదోపిడీదారులను కట్టడి చేయడం లేదు ఎందుకు? ఎందుకంటే ఇవ్వాలా మొత్తం ప్రభుత్వాలను నడిపేది ఈ విద్య, వైద్య వ్యాపారస్తులు కాబట్టి. ఇవన్నీ ఆలోచించి అంబేద్కర్ మహాశయుడు ఆనాడే అన్నాడు 'ఈ రాజకీయ నాయకులు మీకు అన్ని ఉచితంగా ఇస్తారు కానీ ఒక్క విద్య,వైద్యాన్ని మాత్రం ఉచితంగా ఇవ్వరు' అని ఒకేలా అని గనుక ఇస్తే ప్రజలందరూ చదువుకుని ప్రశ్నించే శక్తులుగా మారుతారు. రోగాలకు, నొప్పులకు పేదల సంపదను కార్పొరేట్ జలగలు పీల్చుకుంటే సగటు కుటుంబంఆర్థిక బలిమితో ఆత్మగౌరవ జెండాలనెత్తుతారు. అలా చైతన్యంతో ఆర్థిక బలిమితో కూడిన ఆత్మగౌరవం కలిగిన ప్రజలుగా ఉంటే ఆయా పార్టీల వారి రాజకీయ క్రీడలు అంత సులభంగా సాగవనే పేదలకు ఈ రెండింటినీ అందివ్వకుండా జాగ్రత్తపడతారు మన పాలకులు. నిరుద్యోగ భృతిగా డబ్బులు ఇస్తున్నాం అంటున్నారు. కానీ అత్యధిక గ్రామీణ నిరుద్యోగాన్ని కలిగిన ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి కల్పనపట్ల వారికున్న ప్రణాళికలు ఏమిటో ఏ రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టలేదు. ఎందుకంటే ఉద్యోగాల కల్పన పట్ల ఈ పాలకులకు స్పష్టమైన అవగాహనలేదు. అసలు నిజంగా ఉన్నది ఉన్నట్టు మాట్లాడాలి అంటే ఉద్యోగాల నియామకం అనేది అన్ని పార్టీల అతిపెద్ద అబద్ధం.అత్యంత అసహ్యకరమైన విషయం ఏమిటంటే మొత్తంగా అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు యధేచ్ఛగా పారుతున్న మద్యపానం పట్ల మద్యపాన నియంత్రణ గురించివారి విధానాలను మేనిఫెస్టోల్లో ప్రకటించినవా? అవి ఎందుకు ప్రకటించలేదు అంటే అవన్నీ కూడా వారిచ్చిన డబ్బులు పంచే హామీల పథకాల అమలుకు ఈ మద్యపానం ద్వారా వచ్చే ఆదాయాన్ని నమ్ముకునే ఇచ్చినవి కాబట్టి. రాష్ట్రంలోని అన్నిరాజకీయ పార్టీలు ప్రజలను తాగుడుకు అలవాటు చేపించి కుటుంబాలను చిత్రం చేసే దౌర్భాగ్యం ఇవ్వాలా తెలంగాణ ఏపల్లెలో పోయినా కనపడుతున్నది. ఆ పార్టీ, ఈపార్టీ అనితేడా లేకుండా నిసిగ్గుగా ఎన్నికల్లో డబ్బులు పెంచడాన్ని సమర్థిస్తున్నవే. ఏ పార్టీ ఇచ్చినా తీసుకోండి అని ప్రోత్సహిస్తున్నారు కానీ అసలు డబ్బులు ఎందుకు పంచుతున్నారో అని ప్రశ్నించమని ఏ పార్టీ చెప్పడం లేదు. ఎందుకంటే అన్ని రాజకీయ పార్టీలు ఒకేతానులో ముక్కలు. ఇక్కడ అసలు ఒక ముఖ్య విషయాన్ని ప్రస్తావించాలి. ఎన్నికల్లో మేమిచ్చే హామీలు అమలు చేయకుంటే, మేనిఫెస్టోలో చేర్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్ములను బాహాటంగా నిలదీస్తే ప్రజలపై నిర్బంధాన్ని, బలప్రయోగాన్ని మోపమని ఏ రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టలేదు ఎందుకు?కనీసంగా పబ్లిక్ మీటింగ్‌లలో కూడా ఆ ప్రస్తావన తీసుకురారు ఎందుకు?సంక్షేమం పేరు మీద ప్రభుత్వాలు ప్రకటిస్తున్న డబ్బులు పంచే పథకాలకు ఎంత ధనం అవసరమవుతుంది. ఇప్పటికీ ఈ రాష్ట్రంలో ఉన్న అప్పు ఎంత? అదనంగా వీటికోసం చేయాల్సిన అప్పుఎంత? వీటిని నెరవర్చేందుకు అవసరమైన నిధులను ఎలా సమకూర్చుతారు? వాటి పట్ల పార్టీలకు ఉన్నటువంటి విధానాలు ఏమిటి? ఈ కుప్పలు తెప్పలు అడ్డగోలుగా చేసే అప్పుల వల్ల ప్రతి మనిషి తలపై, భవిష్యత్తు తరంపై మోపబడుతున్న అప్పుభారం ఎంత? అనేటువంటి విషయాలను కూడా మేనిఫెస్టోలో ఎందుకు చేర్చరు? ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదా? ఈ విషయాల్లో అన్ని రాజకీయ పార్టీల ఆలోచన ధోరణి ఒకటే కదా? ఈ పార్టీలన్నీ ఒక్కతీరు ఆలోచనలతోనే ప్రజలను మభ్యపెట్టి ఎక్కునో, తక్కువో పైసలు పంచి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తాయి. కానీ నిజంగా సమాజంలోని అసమానతలు పోగొట్టడానికి అందరికీ సమాన అవకాశాలు, అందరికీ గౌరవప్రదమైన జీవన ప్రమాణాల మేర జీవించే సౌకర్యాలను కల్పించడానికి కృషి చేయవు. ●

# అడవుల సంరక్షణ అందరి బాధ్యత

దుంగ జయరాం


అడవుల నిర్మూలన వలన, వాతావరణం ప్రతికూలత వలన, మానవుని చర్యల వలన సారవంతమైన భూమి బంజరు భూమి అంటే ఏ పంటలూ పండడానికి వీలు లేకుండా పోవడాన్ని ఎడారీకరణ అని అనొచ్చు. ఒక ప్రాంతంలో ఎక్కువ కాలం వర్షాలు కురవకపోవడం వలన ఆ ప్రాంతంలో పండవలసిన పంటలు పండకపోతే దానిని కరవు అంటారు. ఎడారీకరణ, కరవు రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. వాతావరణంలో వచ్చిన ఆకస్మిక మార్పులు, పశువులకు, ఇతర జంతువులకు మేత కొరకు ఎక్కువ పచ్చికను ఉపయోగించుకోవడం, అటవీ నిర్మూలన, సహజ వృక్ష సంపదను తొలగించడం, ఒక ప్రాంతంలో ఒకే పంటను దీర్ఘకాలికంగా పండించడం వంటి కారణాలు వలన నేల ఎడారీకరణ, కరవులు ఏర్పడతాయి. ఐక్యరాజ్యసమితి దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా రెండువేల సంవత్సరం నుండి కరవులు 29 శాతం పెరిగింది. 2.3 బిలియన్ల మందికి తాగడానికి మంచినీరు లేదు.2040 సంవత్సరం నాటికి 25శాతం పిల్లలు నీటి కొరతను ఎదుర్కొంటారు. 2050సంత్సరం నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం మంది కరవులకు లోనవుతారు. ఇక మనదేశానికి సంబంధించి మొత్తం భౌగోళిక ప్రాంతం 328.72 మిలియన్ హెక్టార్లలో 29.7 శాతం అంటే సుమారు 97.85 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం భూమి క్షీణతకు గురైంది. నీతి ఆయోగ్ ప్రకారం ప్రతీ సంవత్సరం 12 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం (నిమిషానికి 23 హెక్టార్లు) కరవు, ఎడారి కారణంగా నష్టపోతున్నాయి. ఇక్కడ 20 మిలియన్ టన్నుల ధాన్యం పండించవచ్చు. రాజస్థాన్‌లో 21.23 హెక్టార్ల ఎడారి భూమి ఉండగా, మహారాష్ట్ర, గుజరాత్‌లో వరుసగా 14.3 మిలియన్ హెక్టార్లు, 1.02 మిలియన్ హెక్టార్లు క్షీణించిన భూమి ఉంది. ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ నివేదిక ప్రకారం భారత్‌లో 90 శాతం రాష్ట్రాల్లో ఎడారీకరణ విస్తరించింది. దీంతో వ్యవసాయ రంగం కుదేలైపోతోంది. భారత్‌లో మొత్తం 29 రాష్ట్రాలకు గాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం బాగా పెరిగింది.రాజస్థాన్, ఢిల్లీ, గోవా, మహారాష్ట్ర, జార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో రోజురోజుకీ సారవంతమైన భూములు తగ్గిపోతున్నాయి. మిజోరంలో లంగ్లే ప్రాంతంలో నేల పెలుసుబారడం మరీ ఎక్కువగా పెరిగిపోతోంది. 5.8 శాతంగా ఇది ఉంది. 2003-11 మధ్యలో అత్యధికంగా 1.8 మిలియన్ హెక్టార్ల భూమి ఎందుకూ పనికిరాకుండా పోయింది.ఆంధ్రప్రదేశ్ 14.35 శాతం, తెలంగాణలో 31.40శాతం భూములు నిరుపయోగంగా మారాయి. ఎపిలో అనంతపురం ఉమ్మడి జిల్లా, తెలంగాణలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో అధికంగా ఎడారీకరణ జరుగుతోంది. ఈ ఎడారీకరణ, కరవుల వలన వృక్షసంపద నాశనం అవుతుంది. నేల కోతకు గురవుతుంది. నేల వంధ్యత్వంలోకి లోనవుతుంది. నీటి కాలుష్యం, కొన్ని రకాల జాతులు అంతరించిపోయి ప్రకృతి జీవవైవిధ్యాన్ని కోల్పోతుంది. పేదరికం పెరుగుతుంది. వలసలు ఎక్కువవుతాయి.ఆహార భద్రత సమస్యలు ఏర్పడతాయి. దేశ ఆర్థికాభివృద్ధి జరగదు.అందుకే అడవులను కాపాడుకోవాలి. వృక్షాలను పెంచడం, పచ్చదనం పెంపు, వర్షం నీరు నదులు సముద్రాలలో కలిసిపోకుండా చెక్ డ్యామ్‌లను నిర్మించి నీటి వనరులను సంరక్షించాలి. నేల స్థిరీకరణ కోసం షెల్టర్ బెల్టులను, ఉడ్లాట్‌లను ఉపయోగించాలి. భూసార పరిరక్షణ, జీవ వైవిధ్యం పెంపుతో పాటుగా వ్యవసాయ భూములలో గృహాలు, పెద్దపెద్ద భవనాలు నిర్మాణాలు చేయకూడదు. పరిమితికి మించి వ్యవసాయ బోర్లు తవ్వకూడదు. ●

# ఉచితాలతో సాధించే అభివృద్ధి ఎంత?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ఉచితాల మేనిఫెస్టోలతో ప్రజలను ఓటు అడిగితే మన పాలకులు దేశంలో చేపట్టబోయే ఆర్థిక అభివృద్ధి వ్యూహం ఏది? ఆర్థిక వృద్ధి ప్రక్రియలో ప్రజలను ఎలా కలుపుకొని పోతారు అనేది కదా ముఖ్యం. తద్వారా రేపు ప్రజలు ఉచితాల కోసం ఎదురు చూడని పరిస్థితి ఏర్పడాలి కదా. దేశం స్వయం సమృద్ధి సాధించాలి కదా. తద్వారా ప్రజలు ఉచితాలు మాకు ఎందుకని అనాలి కదా. ఉచితాల వలన మనిషి ఆధారపడి జీవించే అలవాటుపోవాలి. సంక్షేమ పథకాల ద్వారా పేదలను స్వతంత్రులను చేస్తాయి. ఐదుట్రిలియన్ డాలర్ల అభివృద్ధి పథంలో ఉన్న భారత్‌లో ఉచితాలేంటి? ఈ స్థాయి జిడిపి దేశంలో ఉంటే ప్రజలకు అందే తలసరి ఆదాయం ఎంత? తలసరి ఆదాయం రీత్యా మనదేశం ప్రపంచంలో 194 దేశాలలో 142 ర్యాంకు అనే దానిని ఎలా అర్థంచేసుకోవాలి. అంటే జిడిపి అందరిదీ కదా. కొందరిదేనా. నేడు దేశంలో ఒక శాతం ధనికులు 41 శాతం దేశ సంపదను కలిగి ఉండగా కింది భాగంలో ఉన్నపేదలు 50 శాతం కేవలం మూడు శాతం సంపదనే పొంది ఉన్నారు. మనదేశం ఒకవైపు బిలియనీర్ల రాజ్యంగా మరోవైపు నిరుపేదలు అధిక సంఖ్యలో ఉన్న దేశంగా ఉంది. వాళ్ల ఇన్‌క్వాలిటీ రిపోర్టు ప్రకారం 2022 ప్రపంచ పేదల 1/4వంతు పేదలు మనదేశ ప్రజలే. అంతేకాకుండా ఈ ప్రపంచంలో ఎక్కువగా ఆదాయ అసమానతలు ఉన్న దేశం కూడా మనదే. అమెరికా కన్నా బ్రిటన్, జపాన్, జర్మనీ, సౌత్‌ఆఫ్రికా కన్నా ఎక్కువ ఆదాయ అసమానతలు మనదేశంలోనే ఉన్నాయి. నేడు దేశాభివృద్ధిలో అందరి భాగస్వామ్యం లేనందున రిజర్వేషన్ల కోసం వెనుకబడిన వర్గాలు తాము నిరుపేదలుగా ఉన్నామని, ఆర్థికంగా అత్యంత అసమానతలతో వెనుకబడి ఉన్నామని తలచుకుంటున్నారు. సామ్యవాద తరహా సమాజాన్ని నిర్మించుకోవాలని ఆనాటి పాలకులు కాంక్షించినా అలాంటి అభివృద్ధి వ్యూహాన్నిగాని, అందరిని కలుపుకొని పోయే అభివృద్ధి గాని జరగనందున నేడు కొందరు బాగా వెనుకబడిన వర్గాలుగా మిగిలినందున కొన్నికులాలే ఆధిపత్యం చేస్తూ దేశాన్ని ఏలిన కారణంగా నేడు 75 యేళ్ల తర్వాత కులగణన అవసరమని తెలుస్తున్నది. తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కులాల వారి వృద్ధి వ్యూహాన్ని ఆచరించి ఉంటే నేడు ఈ పరిస్థితి దాపురించి ఉండేది కాదని కొందరు సామాజిక శాస్త్రవేత్తల వాదన. నేడు అశేష ప్రజానీకం ఆకలితో ఉన్నదేశం మనది గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 2023లో మొత్తం 125 దేశాలలో భారత్ స్థానం 111వదిగా ఉన్నదని తెలియచేశారు. మరి ఎవరు ఈ ఆకలి బాధలు అనుభవించుతున్నారు తెలుసుకోవాలి కదా? ఎవరు ఆకలితో నిద్రపోకూడదని ఉచితంగా ఐదు కిలోల బియ్యం



రాబోయే ఐదుసంవత్సరాలలో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన ద్వారా నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద 80 కోట్ల మందికి లబ్ధి చేకూర్చాలని గౌరవ ప్రధాని నిర్ణయించడం మంచిదే కానీ మరిదేనికి సంకేతం ఇది? అంటే ఇంతవరకు మనం సంక్షేమ రాజ్యాన్ని నిర్మించుకోలేదన్నమాట.సంక్షేమ రాజ్యం అంటే అందరికీ కనీస అవసరాలు లభించాలి. విద్య, ఉపాధి, తిండి, ఇల్లు ప్రతి మనిషికి ఉండాలి. ఆర్థిక వృద్ధికాదు ముఖ్యం అందరూ ఆదాయాలు పొందాలి. దేశంలో ఆర్థిక అభివృద్ధితోపాటు ఉద్యోగాలు పెరిగితే అది వెనుకబడిన వర్గాల వృద్ధి ప్రక్రియలో మమేకం చేయగలిగితే వారికి ఆదాయాలు దక్కితే దానిని ఆర్థిక అభివృద్ధి అంటారు. ఉద్యోగాల కోసం యువత విదేశాల బాటలో ఉన్నారు. స్వతంత్ర భారత్‌లో 75 సంవత్సరాల తర్వాత కూడా యువతకు ఉద్యోగాలు కల్పించలేక విదేశాలకు పంపే దుస్థితికి మనం తలదించుకోవాల్సిందే కదా? ఉండే చోట ఉపాధి దొరకక కూలీలు పక్క రాష్ట్రాలకు వలసపోతుంటే దేశంలో ఉపాధి దొరకని యువత లక్షలలో విదేశాలకు పరుగులు తీస్తున్నారు. అక్కడే సెటిల్ అయిపోతున్నారు.మనదేశంలో ఏముందిలే మన భవిష్యత్తు అనిబాధతో యువత ఉంది. ఉద్యోగాల కోసం రిజర్వేషన్ల కోసం దేశంలో 90 శాతంపైగా కులాలు వేచి ఉన్నారు. జనాభాలో 50 శాతంపైగా వెనుకబడినవర్గాల వారు ఉద్యోగాల రీత్యా పదవులు రీత్యా తమ వాటా తమకు దక్కనందున అత్యంత వెనుకబాటు తనంలో ఉండడం వలన ఇకవారికి ఉచితాలే గతి అయినందున పాలకులు దీనిని ఆసరాచేసుకొని లెక్కలేనన్ని ఉచితాలు ప్రకటించి దేశ పాలకులుగా ఆర్థిక వృత్తిని తమ గుప్పెట్లో పెట్టుకొని సింహభాగం ఆదాయాన్ని దక్కించుకొని 90శాతం జనాభాను పేదరికంలోకి నెట్టివేసి వారికి ఉచితాలు కల్పించుతూ మనదేశం ప్రపంచంలో జీడీపీరీత్యా నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థని మురిసిపోవడం విచిత్రమైన అసాధారణమైన పరిస్థితి. నిరుద్యోగంతో ఆర్థిక అసమానతలతో సంపద కేంద్రీకరణతో పెరిగిన జిడిపి ఎవరికోసం? ఆర్థిక వ్యవస్థ అంతా ప్రైవేట్‌రంగం వైపుగా రైళ్లు విమానాలు ఓడరేవులు విద్యుత్ శక్తి ఇలా ముఖ్యమైన రంగాలు ప్రైవేట్‌పరం చేశారు. నీళ్లు భూమి ప్రకృతి అంతా ప్రైవేట్‌పరం పెట్టుబడులు మా దగ్గర లేవని పాలకులు ప్రైవేట్ పెట్టుబడిదారులను ప్రోత్సహించే ప్రక్రియ ఇది అంటున్నారు.ధనికుల దగ్గర డబ్బు పేదలకు ఏమో ఉచితాలు. భారత్ బ్రిటిష్ రాజ్యం నుంచి బిలీనియ రాజ్యాంగ మారిందేమో అని అనుమానం రాక మానదు. ఆహార భద్రత స్థిర నివాసం లేనివారు దేశంలో పెరిగిపోవడం ప్రపంచ దేశాలలో ఇండ్లు లేని వారి రీత్యా మనదేశం స్థానం ఆరవది. ఆకలితో ఉండడంగానీ, ఇండ్లు లేకపోవడం కానీ డబ్బులు లేకనేకదా? దేశంలో కావాల్సి నన్ని ఆహార ధాన్యాలు ఉన్నాయి. ఇండ్లు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని పట్టణ ప్రాంతంలో చిన్న కుటీర పరిశ్రమలను నిర్లక్ష్యం చేయడంవలన అల్పాదాయాలు ఆకలి,దేశంలో విలయ తాండవం చేస్తున్నది. పేరుకేమో మన ఆర్థికవ్యవస్థ 3.75 ట్రిలియన్ డాలర్లు నెలసరి ఆదాయం ఏమో 2022-23లో 98374 రూపాయలు. ఇవి ప్రభుత్వ లెక్కలు.మరి దేశంలో ఆకలి ఎందుకు ఉన్నది ఇల్లు లేనివారు ఎవరువారే కదా వెనుకబడిన వర్గాలు వెనుకబడిన కులాలు. అందుకే నేడు 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కులగణన అవసరం ఏర్పడింది. వారి ఆర్థిక సామాజిక స్థితిగతులను అంచనా వేసే ప్రయత్నం జరగాలి. ●

# ఐస్‌లాండ్‌లో ఒకేరోజు 700 భూకంపాలు



## అగ్నిపర్వత విస్ఫోటన ముప్పు

**ఐస్‌లాండ్, నవంబర్ 28:** ఐరోపాలో అత్యధిక క్రియాశీలక అగ్నిపర్వత వ్యవస్థలకు నిలయమైన ఐస్‌లాండ్‌లో ఆదివారం 700 భూకంపాలు సంభవించాయి. సోమవారంఉదయం గ్రిందావిక్ పట్టణానికి సమీపంలో 48 గంటల్లో బలమైన భూకంపం సంభవించినట్లు ఇండిపెండెంట్ ఒక నివేదికలో పేర్కొంది. అగ్నిపర్వత విస్ఫోటనం సంభావ్యత ఉందని ఐస్లాండ్ మెటీరియాలజికల్ ఆఫీసు హెచ్చరికలు చేసింది. అక్టోబర్ చివరలో రాజధాని రేక్‌జావిక్‌కు సమీపంలో ఉన్న ప్రాంతంలో భూకంప కార్యకలాపాలు, భూగర్భ లావా ప్రవాహాలు పెరిగినప్పటి నుంచి ఐస్‌లాండ్ అధిక ప్రమాద ముప్పును ఎదుర్కొంటోంది. ఆదివారం దాదాపు 300 భూకంపాలు సంభవించాయి. పట్టణానికి సమీపంలో అర్ధరాత్రి ఒక గంటలకు పైగా ఇవి కొనసాగాయి.

ఈ నెల 26న గ్రిందావిక్‌కు ఉత్తరాన ఉన్న డైక్ సమీపంలో దాదాపు 700 భూకంపాలు గుర్తించాం అని పేర్కొంది. గత 48 గంటల్లో 2.7 తీవ్రతతో బలమైన భూకంపం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. నగరం అంతటా పెద్ద అగాధాలు కనిపించడంతో భూకంప కార్యకలాపాలు అగ్నిపర్వత విస్ఫోటనం పొంచి ఉన్నందున పౌరులు గ్రిందావిక్‌ను వదిలి వెళ్లాలని ఆదేశించారు. ఇది ఇప్పటికీ ఇక్కడ ప్రమాదకరం. నేను ఇంతకు ముందెన్నడూ చూడలేదు. సాధారణంగా బయటికి వెళ్లడానికి కొన్ని నిమిషాల హెచ్చరిక ఉంటుంది. కానీ ఈ రోజు ఉన్న వాతావరణం మాకు ఇంకా తక్కువ ఉంది అని పౌర రక్షణ అధికారి ఒకరు చెప్పారు. ప్రతిదీ నమ్మశక్యంగా లేదు. నేను డిస్టోపియన్ సినిమాలో ఉన్నట్లు భావిస్తున్నాను. నేను ఈ పీడకల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నాం అని గ్రిందావిక్ పట్టణానికి చెందిన ఆండ్రియా అనే ఓ వ్యక్తిఅన్నారు. అయిదుగురు ఐస్‌లాండ్ మంత్రులు శుక్రవారం గ్రిందావిక్‌కు పట్టణానికి చెందిన ఆండ్రియా అనే ఓ వ్యక్తి అన్నారు. అయిదుగురు ఐస్‌లాండ్ మంత్రులు గ్రిందావిక్‌ను సందర్శించారు. అక్కడ నుంచి ఖాళీచేసిన నివాసితులను తమ వ్యక్తిగత వస్తువులను తీసుకోవడానికి అనుమతించారు. అయితే మౌలికసౌకర్యాలు దెబ్బతినడంతో అక్కడి ప్రజలు తిరిగి గ్రిందావిక్‌కి రావడానికి కొన్ని నెలల సమయం పడుతుందని పబ్లిక్ సేఫ్టీ డైరెక్టర్ విదార్ రేనిసన్ చెప్పినట్లు ఐస్‌లాండ్ మీడియా పేర్కొంది.

## పాక్ సహా మూడు దేశాలను కుదిపేసిన భూకంపాలు

**ఇస్లామాబాద్, నవంబరు 28:** పాకిస్థాన్, న్యూగినియా, టిబెట్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుఝామున భూకంపాలు చోటు చేసుకున్నాయి. పాకిస్థాన్‌లో 4.2 తీవ్రతతో మంగళవారం తెల్లవారుఝామున 3.38 గంటలకు భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. భూకంపకేంద్రాన్ని 34.66 డిగ్రీల ఉత్తర అక్షాంశం 73.51 డిగ్రీల తూర్పు రేఖాంశం మధ్య 10 కిలోమీటర్ల లోతులో గుర్తించినట్లు పేర్కొంది. అయితే భూకంప కారణంగా ఆస్తి, ప్రాణనష్టం గురించి ఇప్పటివరకు ఎటువంటి సమాచారం తెలియరాలేదని ఎన్‌సిఎస్ వెల్లడించింది. అయితే, దీనికి ముందు పపువా న్యూగినియా తీరంలో రిక్టర్ స్కేల్‌పై 6.5 తీవ్రతతో భూకంపం చోటు చేసుకుందని చెప్పింది. మంగళవారం తెల్లవారుఝామున 3.16 గంటలకు భూకంపం వచ్చిందని తెలిపింది. అమెరికా జియోలాజికల్ సర్వే మాత్రం భూకంప తీవ్రతను 6.6గా పేర్కొంది. ఆస్ట్రేలియా వాతావరణ విభాగం మాత్రం ఈ భూకంపం వల్ల తమ తీరానికి ప్రస్తుతం సునామీ ముప్పు లేదని పేర్కొంది. ఇక, చైనా సరిహద్దుల్లో టిబెట్ లేదా జియాంగ్‌లో ఉదయం 3.45 గంటలకు రిక్టర్ స్కేల్‌పై 5.0 తీవ్రతతో భూకంపం సంభవించిందని, భూకంప కేంద్రం 140 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించింది. మంగళవారం ఉదయం కొద్ది నిమిషాల వ్యవధిలోనే మూడు వేర్వేరు దేశాల్లో భూకంపాలు నమోదయ్యాయి.

## భారీగా బంగారం స్వాధీనం

**న్యూఢిల్లీ, నవంబరు 28:** రెండు కిలోల బంగారంతో వెళుతున్న ఒక ట్రక్కును బెంగాల్ చెక్‌పోస్టు వద్ద తనిఖీ అధికారులు పట్టుకున్నారు. ఈ బంగారంవిలువ మొత్తం 1.27కోట్లవరకూ ఉంటుందని వెల్లడించారు. బంగ్లాదేశ్‌నుంచి వస్తున్నా ఖాళీ ట్రక్కుల ద్వారా బంగారాన్ని భారత్‌లోకి స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. 145వ బెటాలియన్‌కు చెందిన బిఎస్‌ఎఫ్ జవాన్లు ఈతనిఖీలు ముమ్మరం చేసారు. తనిఖీల్లోనే 2054.110 గ్రాముల బంగారం వివిధ సైజుల్లో పట్టుబడింది. ఐసిపి పెట్రాపోల్ వద్ద బిఎస్‌ఎఫ్ తనిఖీల్లో ఈ బంగారం స్మగ్లింగ్ బయటపడింది. 17 బంగారం ముక్కలతో ఉన్న స్మగ్లర్‌ను పోలీసులు పట్టుకున్నారు.ట్రక్కు కానయబిన్‌లో వాటిని దాచి ఉంచి రవాణాచేస్తున్నాడు. భారత్ బంగ్లాదేశ్ బోర్డర్ మధ్య ఉన్న 4097.70 కిలోమీటర్ల సరిహద్దును బిఎస్‌ఎఫ్ పహారాకరాస్తోంది. ప్రాథమిక దర్యాప్తు తర్వాత ట్రక్కును ఐసిపి పెట్రాపోల్ చెక్‌పోస్టు ఆవరణకు తరలించారు. ఎనిమిది బంగారం బిస్కట్లుతోపాటు 17 బంగారపు కడ్డాలను స్వాధీనంచేసుకున్నామని అధికారులు తెలిపారు. బంగారం క్యూబ్‌లు, ఐదు చిన్నపాటి బార్లు విభిన్న సైజుల్లో వారికి లభించినట్లు తేలింది. స్మగ్లర్‌ను అబ్దుల్ జోహాబ్ మాలిక్‌గా గుర్తించారు.

## కేజ్రీవాల్‌కు గోవా కోర్టు సమన్లు



**పనాజి,నవంబరు 28:** ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు గోవాకోర్టు సమన్లు జారీచేసింది. అంతేకాకుండా ఆయన ఈనెల 29వ తేదీ అంటే బుధవారం కోర్టుకు హాజరుకావాలని ఆదేశించిఇ. ఆమ్ ఆద్మీపార్టీ గోవా యూనిట్ దీనిపై స్పందించింది. సమన్లు అందుకున్నామరని, అయితే తమ ఢిల్లీ ముఖ్యమంత్రిపై దాఖలయిన కేసు వివరాలు తెలియవని వెల్లడించింది. కోర్టు వర్గాల వివరాల ప్రకారం ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 171/ఇ, ఐపిసిలోని లంచం వ్యవహారాలకు సంబంధించిన వివరాలను పొందుపరిచారు. పనాజిలోని జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఈ సమన్లను జారీ చేసారు. ఆప్ గోవా చీఫ్ అమిత్ పాలేకర్ మాట్లాడుతూ మంగళవారమే తమకు సమన్లు అందాయని కేవలం ఒక్కరోజు మాత్రమే గడువు ఉన్నదని అన్నారు. 2018లోనే ఛార్జిషీటు దాఖలుచేసారని అయితే ఈకేసుకు సంబంధించిన వివరాలు తెలియవన్నారు. పాలేకర్ కూడా న్యాయవాది కావడంతో కేజ్రీవాల్ తరపున కోర్టుకు బుధవారం హాజరు కానున్నట్లు తెలిపారు.

## అమెరికా అభ్యర్థనకు ఓకే.. కెనడాకు మాత్రం నో

### కీలక కేసుల దర్యాప్తుపై భారత దౌత్యవేత్త వ్యాఖ్యలు




**ఒట్టావా,నవంబరు 28 :** ఖలిస్తా ఉగ్రవాదులు నిజ్జర్,పన్నూలకు సంబంధించిన కేసులల్లో అమెరికా, కెనడా కోరిన దర్యాప్తులకు భారత్ వేర్వేరుగా స్పందించింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్‌సింగ్ పన్నూ హత్యకు కుట్ర కేసులో అమెరికా దర్యాప్తునకు భారత ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ వెల్లడించారు. కానీ, నిజ్జర్ హత్య కేసులో మాత్రం కెనడా దర్యాప్తునకు ఢిల్లీ కారణంగానే భారత ప్రభుత్వం స్పందన కూడా వీరి విషయంలో భిన్నంగా ఉందని ఆయన వివరించారు. కెనడాలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంజయ్ కుమార్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు.

నాకు తెలిసినంత వరకు (పన్నూ హత్య కుట్రకేసు) దర్యాప్తునకు సంబంధించి అమెరికా అధికారులు నిర్దిష్టమైన గురించి ఆ దేశం కీలక సమాచారం అందించింది. ఈ కుట్రలో భారత్‌లోని వారికి సంబంధం ఉండొచ్చని అమెరికా భావించింది. ఇక్కడ భారత్‌కు సంబంధం అంటే.. ప్రభుత్వానికి అని కాదు. 140కోట్ల మందిలో ఎవరో ఒకరికి అని. న్యాయపరంగా ఆ సమాచారం సమర్థించదగినది కావడంతో అమెరికా దర్యాప్తునకు భారత ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంద్ని అని సంజయ్ వర్మ వ్యాఖ్యానించారు. ఇక, నిజ్జర్ కేసు విషయానికొస్తే.. దీని దర్యాప్తునకు సంబంధించి కెనడా నుంచి ఎలాంటి నిర్దిష్టమైన సమాచారం లేదా ఆధారాలు అందలేదు. కేసు గురించి ఎలాంటి వివరాలు లేనప్పుడు.. మేం దానిపై ఎలా స్పందించగలం? అందుకే, అధారాలివ్వండని మేం అడుగుతున్నాం. ఆ సమాచారం ఇవ్వనంతవరకు కెనడా దర్యాప్తుపై మేం ఎలాంటి నిర్ణయం తీసుకోలేం. ఈ రెండు కేసుల్లో స్పందన భిన్నంగా ఉండడానికి కారణమిద్దే అని సంజయ్ వర్మ వెల్లడించారు.

## పురాతన శిల్పాల వివాదం, ప్రధానుల భేటీ రద్దు




**లండన్,నవంబరు 28 :** పురాతన శిల్పాలను తిరిగిచ్చే విషయంలో తలెత్తిన వివాదం కారణంగా ..గ్రీక్ ప్రధానితో సమావేశాన్ని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ రద్దుచేసుకున్నారు.పురాతన శిల్పాలను తిరిగిచ్చే విషయంలో తలెత్తిన వివాదం.. బ్రిటన్-గ్రీస్ మధ్య దౌత్యపరమైన వివాదానికి కారణమైంది. దీంతో బ్రిటన్ ప్రధానిపై గ్రీస్ ప్రధాని ఆరోపణలు చేశారు. వివరాల్లోకి వెళితే.. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ మంగళవారం లండన్‌లో గ్రీస్ ప్రధాని కిరియా కోస్ మిత్సటాకిస్‌తో సమావేశం కావాల్సి ఉంది. అనూహ్యంగా ఈ భేటీని రిషి సునాక్ రద్దు చేసుకున్నారు. బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న 2500 ఏళ్లనాటి పార్థినాన్ శిల్పాలను తిరిగిచ్చే విషయంలో గ్రీస్ పట్టుదలగా ఉండడం, దాని గురించి ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందన్న అనుమానాలతో భేటీని రద్దు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. "కేవలం శిల్పాల కోసం సమావేశం నిర్వహించాలనుకుంటే.. అది సరైంది కాదు" అని బ్రిటన్ ప్రభుత్వాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. వాటిని గ్రీస్‌కు తిరిగి ఇచ్చే ఆలోచన తమకు లేదని తెలిపారు."పార్థినాన్ శిల్పాల విషయంలో గ్రీస్ వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. బ్రిటన్ ప్రధానితో వీటి గురించి చర్చించే అవకాశం ఉంటుందని ఆశించా. తమ పదవి ప్రాధాన్యత, దానిపై న్యాయపరమైన నమ్మకం కలిగిన వారు ఇతరుల వాదలను ఎదుర్కొనేందుకు భయపడరు. ముందే షెడ్యూల్ చేసిన సమావేశాన్ని కొన్ని గంటల ముందు బ్రిటన్ ప్రధాని రద్దు చేయడంపై నాకు కలిగిన చిరాకును వారికి తెలియజేస్తాను' అని గ్రీస్ ప్రధాని తెలిపారు. పార్థినా శిల్పాలను బ్రిటన్ మ్యూజియంలో ఉంచడం అంటే.. మోనాలిసా పెయింటింగ్‌ను రెండు భాగాలు చేయడంతో సమానమని కిరియోకోస్ మిత్సటాకిస్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత సమస్య ఆ శిల్పాల యమజాని ఎవరనే దాని గురించి కాదు, వాటిని ఒక్కటిగా కలపడం గురించి కాదు, వాటిని ఒక్కటిగా కలపడం గురించని కిరియాకోస్ బిబిసి ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. మరోవైపు గ్రీస్ ప్రధానితో సమావేశం రద్దుపై బ్రిటన్ ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.గ్రీస్‌తో సంబంధాలు కలిగి ఉండటం బ్రిటన్‌కి ఎంతో ముఖ్యం. అక్రమ వలసలపై ఇరు దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంద్ని అని తెలిపింది. అయితే,గ్రీస్ ప్రధానితో చర్చలు జరిపేందుకు ప్రధాని రిషి సునాక్‌కి బదులు, ఉపప్రధాని ఒలివర్ డౌడెన్ అందుబాటులో ఉంటారని ప్రకటనలో పేర్కొంది.

## హత్యకేసు నిందితుడిపై లారెన్స్ గ్యాంగ్ కాల్పులు

**భివాని,నవంబరు 28:** ఒక హత్యకేసులో నిందితుడిని మట్టుపెట్టే లక్ష్యంతో నలుగురు షార్ప్‌షూటర్లు రెండు బైకులపై వచ్చి కాల్పులు జరిపిన సంఘటన భివానిలో సంచలనం కలిగించింది. తన ఇంటి బయట నిలుచుని ఉన్న ఇంటి యజమాని హరికిషన్‌పైనే ఈకాల్పులు జరిపారు. యజమాని హరికిషన్ చాకచక్యంగా తప్పించుకుని ఇంట్లోకి పారిపోయాడు. దీనితో ఇంటి బయట బలమైన ఇనుపగేటు కావడంతో హంతకులు కాల్పులు జరిపినా హరికిషన్ తప్పించుకున్నాడు. అయితే ఇంతకూ హరికిషన్‌కూడా ఒక హత్యకేసులో నిందితుడే. లారెన్స్ బిష్ణోయి గ్యాంగ్‌లోని రవిబాక్సర్ హత్యకేసులో హరికిషన్ నిందితుడు.

ఇటీవలే బెయిల్‌పై వచ్చాడు. మూడునెలల క్రితమే భివానిపోలీసులు హరికిషన్ హత్యకు వేసిన పథకాన్ని భగ్నంచేసారు. ఐదుగురిని అరెస్టుచేసారు. మళ్లీ దుండగులు రెండు బైక్‌లపై వచ్చి భివానిలోని డాబర్ కాలనీలోని హరికిషన్ నివాసానికి చేరుకున్నారు. ఎప్పుడు బయటికి వస్తాడా అని ఎదురుచూసిన ఆగంతకులు బయటికి వచ్చిన హరికిషన్‌పై కాల్పులు జరిపారు. ఈ దాడిలో హరికిషన్‌కు నాలుగు బుల్లెట్ గాయాలయ్యాయి. రోహతక్‌లోని వైద్యసంస్థకు తరలించినట్లు పోలీసు అధికారి దీపక్ చెప్పారు. కాల్పులు జరిపిన దుండగులను సమీపంలోనే ఉన్న ఒక మహిళ చీపురుతో వెంబడించింది.

దీనితో కాల్పులు జరుపుకుంటూ దుండగులు తాము వచ్చిన బైక్‌లపై పరారయి పోయారు. దుండగుల్లో ఒకడు మహిళపైనా కాల్పులుజరిపినా ఆమె తప్పించుకో వడంతో వెనువెంటనే ప్రమాదాన్ని పసిగట్టిన దుండగులు పరారయ్యారు. అయితే ఆ మహిళ హరికిషన్ బంధువుల లేక సమీపంలో నివసిస్తున్నవారా అన్నది తెలియరాలేదు. మొత్తంగాచూస్తే ఆ మహిళ హరికిషన్ ప్రాణాలను కాపాడింది.

## ఐదు రాష్ట్రాల్లో 8051 మంది అభ్యర్థులు

### 1452 మందిపై క్రిమినల్‌కేసులు

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థుల్లు నేరచరితులు అత్యధికంగానే ఉన్నారు. మొత్తం 8051 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం అభనయర్థుల్లో 1452 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. మరో 959 మంది తీవ్రస్థాయి నేరారోపణలు ఎదుర్కొంటున్నారనట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ బయటపెట్టింది. ఈనెల 30న జరుగుతున్న తెలంగాణతోపాటు మిజోరమ్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్;; రాజస్థాన్ రాష్ట్రల్లో పోటీచేస్తున్న 89051 మంది అఫిడవిట్లను పరిశీలించిన ఎడిఆర్ వారిలో 1452 మందినేరచరితులున్నారు.మొత్తం అభ్యర్థుల్లో 2117మంది జాతీయ పార్టీలకు చెందిన వారున్నారు. 20561 మందిప్రాంతీయ పార్టీలకు చెందినవారున్నారు. ఇక ఎలాంటిగుర్తింపులేని పార్టీలకు చెందిన 537 మంది పోటీలోఉన్నారు. వీరితో పాటు స్వతంత్రులుగా మరో 3346 మంది అభ్యర్థులుగా ఉన్నట్లు ఎడిఆర్ నివేదికలో వెల్లడించింది. ఐదు రాష్ట్రాల్లో 22మంది అభ్యర్థులపై హత్యకేసులున్నాయి. మరో 82 మందిపై హత్యాయత్నం కేసులున్నాయి. మరో 1076 మందిపై మహిళలపై నేరాలకు పాల్పడినట్లు కేసులున్నాయని ఎడిఆర్ తన నివేదికలో తెలిపింది. వీరిలో ఐదుగురు అభ్యర్థులు అత్యాచారాలకు పాల్పడినట్లు కేసులు నమోదయ్యాయని ఎడిఆర్ తెలిపింది. ప్రజాస్వామ్య విధానంలో జరుగుతున్న ఈఎన్నికల్లో కూడా నేర చరిత్ర కలిగినవాళ్లు పోటీ చేస్తుండటాన్ని ప్రజా సంఘాలు మేధావి సంఘాలు తప్పుపడుతున్నాయి. ప్రబుత్వాన్ని నడిపే పాలకులు ప్రజల్ని పాలించే ప్రజాప్రతినిధులు ఎలాంటి నేరచరిత్ర లేనివారు ఉండాలని కోరుకుంటున్నారన్నారు. అలాంటి వాళ్లనే ఓటువేసి గెలిపించాలనికోరారు.

## రాజస్థాన్ ముఖ్య ఎన్నికల అధికారికి అస్వస్థత

**జైపూర్, నవంబరు 28:** రాజస్థాన్ ముఖ్య ఎన్నికల అధికారి ప్రవీణ్ గుప్తా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం ఆయన జైపూర్‌లోని సవాయి మాన్‌షింగ్‌ప్రభుత్వ ఆసుపత్రిలో చేరినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయ ప్రతినిధి వెల్లడించారు. అనారోగ్యానికి గురైన ప్రవీణ్ గుప్తా ఆసుపత్రిలోచేరి హెల్త్‌చెకప్, ఇసిజి పరీక్షలు చేయించుకున్నారు. పూర్తి వైద్యపరీక్షలకోసం ఆయన్ను ఐసియుకి తరలించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1995 బ్యాచ్‌ఐఎఎస్ అధికారి అయిన ప్రవీణ్ కుమార్‌గుప్త రాష్ట్ర సిఇఒగా అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడానికిగాను అవిరళ కృషి చేసారు.




## యుఎస్‌ఎ ప్రార్థనా స్థలాల్లో రాజకీయాలొద్దు

### ఖలిస్థానీల దుశ్చర్యపై 'సిఖ్స్ ఆఫ్ ఆమెరికా' ఖండన

**వాషింగ్టన్, నవంబరు 28 :** అమెరికాలో గురు ద్వారాకు వెళ్లిన భారత రాయబారి తరణ్‌జీత్ సంధూను ఖలిస్థాన్ మద్దతుదారులు అడ్డుకోవ డాన్ని 'సిఖ్స్ ఆఫ్ అమెరిక్లా తీవ్రంగా ఖండించింది. అమెరికాలో గురుద్వారాకు వెళ్లిన భారత రాయబారి తరణ్‌జీత్ సింగ్ సంధూను ఖలిస్థానీలు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ దుశ్చర్యను అక్కడి సిక్కు సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని 'సిక్స్ ఆఫ్ అమెరికా కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. గురుద్వారాలు ప్రార్థనా స్థలాలని.. వాటిని వ్యక్తిగత రాజకీయ అభిప్రా యాల నుంచి దూరంగా ఉంచాలని పేర్కొన్నట్లు పీటీఐ వార్తా సంస్థ తెలిపింది. 'న్యూయార్క్‌లోని గురుద్వారాలో భారత రాయబారి తరణ్‌జిత్ సింగ్‌ను కొంతమంది అగౌరవపర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వారంతా గురుద్వారా సాహిబ్ శాంతి, పవిత్రతలను ఉల్లంఘించారు. ఎటువంటి భయం, ఒత్తిడిలేకుండా భక్తులు స్వేచ్ఛగా గరు ద్వారాకు రాయగలిగేలా.. ఈ ఘటనలో ప్రమేయం ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్వాహ కులను కోరుతున్నాం. గురుద్వారాలు ప్రార్థనా స్థలాలు. వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాల నుంచి వాటిని దూరంగా ఉంచాలి అని సిక్స్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకుడు, ఛైర్మన్ జస్టిప్ సింగ్ జస్సీ అధ్య క్షుడు కన్వల్‌జిత్ సింగ్ సోనీ ఒక ప్రకటనలో కోరారు. సిక్కుల గురుపూర్ణిమ సందర్భంగా న్యూయార్క్ లోని హిక్స్ విల్ గురుద్వారాకు భారత రాయబారి తరణ్‌జీత్ సింగ్ సంధూ వెళ్లారు. ఈక్రమంలోనే నిజ్జర్‌హత్యకేసులో భారత్ ప్రమేయంపై ఖలిస్థాన్ ఉగ్రవాది పన్నూ హత్యకు జరుగుతున్న కుట్రపై ప్రశ్నలు సంధిస్తూ ఖలిస్తాన్ మద్దతుదారులు.. సంధూపైకి దూసుకు వెళ్లేందుకు యత్నించారు. దీంతో గురుద్వారాలోని సిక్కులు వారిని అడ్డుకుంటూ.. తరణ్‌జీత్‌చుట్టూ కవచంగా ఏర్పడి ఆయనను సురక్షితంగా బయటికి వంపారు.

## రాష్ట్రపతి ముర్ముకు కొత్త ఓటరు కార్డు

**న్యూఢిల్లీ, నవంబరు 28:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కొత్త ఓటర్ల గుర్తింపు కార్డును ఢిల్లీ సిఇఒ పి.కృష్ణమూర్తి అందచేసారు. రాష్ట్రపతి భవనకు వెళ్లిన కృష్ణమూర్తి ద్రౌపది ముర్ముకు ఉన్న కొత్త కార్డును అందచేసారు. ఓటరు గుర్తింపు కార్డులో చిరునామాను మార్చుకోవడం కోసం కృష్ణమూర్తి ఈనెల 10వ తేదీ రాష్ట్రపతి భవన్‌కువెళ్లారు. అప్పటినుంచి ఆమె ఒడిశాలో ఓటుహక్కు కలిగి ఉన్నారు. ఓటరు ఐడిని ఇపుడు ఢిల్లీకి మారుస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి రాష్ట్రపతి కార్యా లయం ప్రకటన జారీచేసింది. ఒడిశాకు చెందిన ద్రౌపది ముర్ము భారత 15వ రాష్ట్రపతిగా గతేడాది జులై 25న ప్రమాణ స్వీకారంచేసారు. దీనితో ఆమె తన ఓటరు గుర్తింపు కార్డులో చిరునామాను బదలీచేసుకునేందుకు నిర్ణయించి అధికారులకు సమాచారం ఇచ్చారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
O.A. NO. 556/2023

Between:
M/s ICICI Bank Ltd. ...Applicant
AND
Smt. Komire Sreelatha & Others ...Defendants

To,
D3) Sri Varikuppala Narasaiah, S/o Venkat Varikuppala, H.No. 1-192/3, Vaddera Colony, Prashanthnagar, Siddipet, Medak, Telangana- 502103

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Please take the summons in the above O.A. filed by the Applicant for recovery of **Rs.35,35,196.99 ps/- Rs. Thirty Five Lakhs, Thirty Five Thousand One Hundred Ninety Six And paisa Ninety Nine Only)** As on 23-03-2023 against the Defendants. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha Telugu edition daily newspaper Siddipet" edition and posted the Matter 22-12-2023

In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under;
1) To show casuse within Thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No IIIA of the original application;
3) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business and properties specified or disclosed under serial number III A of the original application without the prior approval of the Tribunal;
5) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 22-12-2023 at 10.30 a.m at Debts Recovery Tribunal -II, 1st floor, Triveni Complex, Abids Hyderabad- 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal this the 22nd day of November, 2023

REGISTRAR
Debts Recovery Tribunal- II
1st Floor, Triveni Complex, Abids, Hyderabad.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

ఋణగ్రహీత చిరునామా: 1) మెస్సర్స్ సాయిరామ్ కృష్ణ కార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, డి.నెం. 2-2-23-22/సి, మారుతి నివాస్, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ కాలనీ, భాగ్ అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500013. వేరొక చిరునామా: మెస్సర్స్ సాయిరామ్ కృష్ణ కార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, 43-29-54-1, జిఎఫ్ 101,102, బాలాజీ మెట్రో కమర్షియల్, నరోన రోడ్డు, దొండపర్తి, విశాఖపట్నం -530016. వేరొక చిరునామా: మెస్సర్స్ సాయిరామ్ కృష్ణ కార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, సర్వే నెం.66-1, సమీప డి.నెం.8-60, ఎన్‌హెచ్ రోడ్డు, ఎయిర్‌పోర్ట్ రోడ్డు, నిడమనూరు, విజయవాడ- 521104. 2) శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి, ప్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ప్రషాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, షేక్‌పేట, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 3) శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి, ప్లాటు నెం.85, రోడ్డు నెం.72, ప్రషాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, షేక్‌పేట, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 4) శ్రీ బియ్యర్ హర్ష శెట్టి, తండ్రి: బియ్యర్ ఆనంద్‌శెట్టి, హెచ్ నెం.2-2-23-22/సి, మారుతి నివాస్, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ కాలనీ, భాగ్ అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500013. హామీదారులు: 1) శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి, ప్లాటు నెం.85, రోడ్డు నెం.72, ప్రషాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, షేక్‌పేట, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 2) శ్రీ బియ్యర్ హర్ష శెట్టి, తండ్రి: బియ్యర్ ఆనంద్‌శెట్టి, హెచ్ నెం.2-2-23-22/సి, మారుతి నివాస్, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ కాలనీ, భాగ్ అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500013. 3) శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి, ప్లాటు నెం.85, రోడ్డు నెం.72, ప్రషాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, షేక్‌పేట, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 4) మెస్సర్స్ యంఆర్‌కె ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ మంచికట్ల వెంకట స్వామి, డి.నెం.21-4-83/1, ప్లాట్ నెం.16/ఎ, ఐడిఎ, రామగుండం శివారు, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.17-05-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.16-05-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.9,45,41,921/- (అక్షరాల తొమ్మిది కోట్ల నలభై ఐదు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.23.08.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.24-08-2022న (ఆంధ్రజ్యోతి : విశాఖపట్నం, కృష్ణాజిల్లా, హైదరాబాద్ & కరీంనగర్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం, విజయవాడ & హైదరాబాద్ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.17-05-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం-1: ఎ) తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా, కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ పరిధి, పెద్దపల్లి సబ్ డిస్ట్రిక్ట్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోదావరిఖని, మల్కాపురం రెవెన్యూ శివారు, శ్రీనగర్ కాలనీ ఏరియా, డి.నెం.21-1-63/1బి, ఆర్‌యస్ నెం.165లోని 1167 చ॥గ॥ల విస్తీర్ణంలో 204.31 చ॥మీ॥లలో క్రింద అంతస్తు మరియు 377.14 చ॥మీ॥లలో మొదటి అంతస్తులతో కూడిన కమర్షియల్ భవనం శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.3287/2014 ప్రకారం). హద్దులు: తూర్పు: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, పడమర: హెచ్ నెం.21-1-57/3తో గల ఎరబిల్లి సుగుణ గారి ఇల్లు మరియు మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, ఉత్తరం: 100 అ॥ల వెడల్పు రాజీవ్ రోడ్డు, దక్షిణం: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం.
బి) పెద్దపల్లి జిల్లా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోదావరిఖని, మల్కాపురం రెవెన్యూ శివారు, శ్రీనగర్ కాలనీ ఏరియా, ఆర్‌యస్ నెం.165లోని డి.నెం.21-1-63/1బితో గల 28.89 చ॥గ॥ల స్థలం అందు గల కమర్షియల్ భవనం శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి గారికి చెందినది (డాక్యుమెంట్ నెం.2779/2015 ప్రకారం). హద్దులు: తూర్పు: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, పడమర: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, ఉత్తరం: దానం పొందిన వారి ఖాళీ ప్రదేశం, దక్షిణం: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం.
ఆస్తి నెం-2: కరీంనగర్ జిల్లా, రామగుండం మండలం, గోదావరిఖని, మల్కాపూర్ శివారు, ఐడిఏ రామగుండం, డి.నెం.21-4-83/1, సర్వే నెం.125లోని ప్లాటు నెం.16/ఎతోగల 2568.78 చ॥గ॥లు సమానమైన 2148.02 చ॥మీ॥ల విస్తీర్ణంలో 919.09 చ॥మీ॥లు (9894.00 చ॥అ॥లు) ప్లింత్ ఏరియాలో ఏ.సి.షీట్ షెడ్ మరియు ఆర్‌సిసి భవనం మరియు 1669.00 చ॥అ॥ల పరిధిలో గల ఆర్‌సిసి భవనం, 85 ఆర్‌ఎంటి ప్రహరీగోడతో గల ఫ్యాక్టరీ భూమి మరియు భవనం యావత్తు. మెస్సర్స్ ఎంఆర్‌కె ఇండస్ట్రీస్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ మంచికట్ల వెంకటస్వామి గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.6323 /2006 హద్దులు: తూర్పు: 15 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, పడమర: ప్లాటు నెం.15, ఉత్తరం: 18 మీ॥ల వెడల్పు రోడ్డు (60 అ॥ల వెడల్పు రోడ్డు), దక్షిణం: ఎస్.మారుతి & ఎస్.ఉమ (మెస్సర్స్ గౌతమీ ఇండస్ట్రీస్) వారి ఖాళీ ప్రదేశం మరియు రైస్ మిల్లు.

తేది: 28-11-2023, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# సిద్దిపేట ప్రజలే నా బలం..బలగం

### 30న జరిగే పోలింగ్‌లో సిద్దిపేట పేరును రాష్ట్రం, దేశంలో మార్మోగేలా చేద్దాం: రోడ్ షోలో మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అప్పుడే పుట్టిన బిడ్డా తల్లి చేతిలో ఉంటే ఎంత సురక్షితంగా ఉంటుందో తెలంగాణ రాష్ట్రం సైతం సిఎం కెసిఆర్ చేతిలో ఉంటే అంతే సురక్షితంగా ఉంటుందని పొరపాటున కాంగ్రెస్ చేతిలోకి రాష్ట్రం వెళ్తే కుక్కలు చింపిన ఇస్తారల్లా మారుతుందని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చివరి రోజు భారీ ర్యాలీతో రోడ్ షో నిర్వహించారు. నర్సాపూర్ చౌరస్తా నుంచి బయలు దేరిన రోడ్‌షో సిద్దిపేట పాత బస్టాండు వరకు సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లా డారు. అభివృద్ధి, పని చేసే వారిని చూసి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిందేమిలేదని ప్రతిపక్షలకు ఓటుతోనే గుణపాఠం చెప్పాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గ ప్రజల దయ సిఎం కెసిఆర్ అశీస్సులతో ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. దేశ వ్యాప్తంగా అభివృద్ధిలో అవార్డులు ఇస్తే సిద్దిపేట పేరులేనిది అవార్డులే లేవన్నారు. అవార్డులు అంటే సిద్దిపేట, సిద్దిపేట అంటే అవార్డులు అన్నారు. అభివృద్ధికి మారు



మంగళవారం సిద్దిపేట రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

పేరుగా సిద్దిపేట మారిందన్నారు. ఒకప్పుడు చుక్క నీరు లేని సిద్దిపేట నేడు జలశాయలుగా మారిందన్నారు. సిద్దిపేటే నా కుటుంబం బలం బలగం దేవుడి ఇచ్చిన శక్తితో మరింత సేవ చేస్తానని తెలిపారు. నా జన్మంతా సిద్దిపేట ప్రజలకే అంకింతమని మీకు ఎంత సేవ చేసిన తక్కువేనని తెలిపారు. సిద్దిపేట ప్రజల ప్రేమ అదారాభిమానులు వెలకట్టలేనివన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో సిద్దిపేట పేరును రాష్ట్రంలో దేశంలో మార్మోగేలా చేద్దామన్నారు. సభలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు రోజాశర్మ, మారెడ్డి రవీందర్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు, రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు. మంత్రినిర్వహించిన రోడ్ షోలో ప్రజలు గులాబీ పూలవర్షం కురింపించారు.

# డిసెంబర్ 1న పోలింగ్‌లో పాల్గొన్న వారికి సెలవు

### ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్లు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరగనున్న పోలింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి డిసెంబర్ 1న ఐచ్ఛిక సెలవును ప్రకటించారు. ఈ నెల 30న పోలింగ్ ఉన్నందున పోలింగ్ పనుల్లో భాగంగా 30వ తేదీతోపాటు 29న కూడా వారు పోలింగ్ విధుల్లోనే ఉంటారు. కాబట్టి రెండు రోజులపాటు పోలింగ్ విధుల్లో ఉంటున్నందున వారికి డిసెంబర్ 1న ఐచ్ఛిక సెలవును ఇస్తున్నట్టు జిల్లా కలెక్టర్లు వేర్వేరుగా ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను విద్యాశాఖు చెందిన పాఠశాల, ఇంటర్ విద్యజిల్లా అధికారులు అమలు చేయాలని ఉత్తర్వుల్లో కలెక్టర్లు పేర్కొన్నారు. పోలింగ్ విధుల్లో లేని వారు డిసెంబర్ 1న యధావిధిగా విధులకు హాజరు కావల్సి ఉంటుంది. కేవలం పోలింగ్ విధుల్లో పాల్గొన్నసిబ్బందికి మాత్రమే ఐచ్ఛిక సెలవును అమలు చేయనున్నారు. రెండురోజుల క్రితం పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి డిసెంబర్ 1నఐచ్ఛిక సెలవును ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో)కి విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన సీఈవో ఇందుకు తగిన ఆదేశాలు ఇస్తామని ఉపాధ్యాయ సంఘాలనేతలకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇప్పుడు జిల్లా కలెక్టర్లు ఇందుకు అనుగుణంగా ఉత్తర్వులను జారీ చేయడం గమనార్హం.

# విద్యా సంస్థలకు రెండు రోజులు సెలవులు

### 30న పోలింగ్ నేపథ్యంలో కలెక్టర్ల నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలకు సెలవులను ప్రకటించారు. గురువారం పోలింగ్ ఉన్నందున రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ పోలింగ్ కేంద్రాలు పాఠశాలలు, కాలేజీలను కేటాయించడంతో నేడు(బుధవారం) పోలింగ్ కేంద్రాలలో పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను చేసుకోవాల్సి ఉంటుంది కాబట్టి పోలింగ్ జరిగే గురువారంతోపాటు బుధవారం కూడా విద్యాసంస్థలకు సెలవులను ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థలకు పోలింగ్ కేంద్రాలు లేకపోయినప్పటికీ కొన్ని స్కూల్స్‌ను కొనసాగిస్తే మిగిలిన వాటికి ఇబ్బంది కలుగుతుంది కాబట్టి విద్యా సంస్థలకు అన్నింటికీ కూడా సెలవులను ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్లు ఎక్కడికక్కడ తీసుకున్నారు. దీంతో అధికారికంగా ప్రభుత్వం రెండు రోజుల సెలవులు విద్యాసం స్థలకు ప్రకటించకపోయినప్పటికీ అనివార్యంగా ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో జిల్లా కలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. పోలింగ్ విధుల్లో ఎక్కువ మంది స్కూల్ టీచర్లతోపాటు ఇంటర్మీడియట్ విద్యకు చెందిన వారు ఉన్నారు.

# కెసిఆర్‌కు ఓటు వేస్తే కాటు ఖాయం

కామారెడ్డి భూములు కంచెవేసి కాపాడుకుంటా

మాస్టర్ ప్లాన్ మళ్లీ తెరపైకి వస్తుంది

దోమకొండ బీబీపేట కామారెడ్డిలో రేవంత్ ఎన్నికల ప్రచారం

**కామారెడ్డి(హైదరాబాద్)నవంబర్ 28,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు పాములాంటి వాడు ఓటు వేశారో మిమ్మల్ని కాటు వేస్తాడని కామారెడ్డి అభ్యర్థి టిపిసిసిఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం కామారెడ్డి నియోజకవర్గంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కామారెడ్డి పట్టణంలో రోడ్‌షో వీధికూడలిలో సమావేశాలు చేశారు. దోమకొండ, బీబీనపేటలో ఆయన సభల్లో పాల్గొని ప్రజలను తనకుఓటు వేయాలనికోరారు. పదేళ్ళుగా సిఎం గా ఉన్న కెసిఆర్ ఇక్కడి ప్రజలను మోసం చేశారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఇవ్వలేదు. భూములకు పట్టాలు ఇవ్వలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలలుఇవ్వలేదు. కానీఇప్పుడు వచ్చిఓటు వేయాలని అడుగుతుండు అని రేవంత్ విమర్శించారు. పదేళ్ళుగా గుర్తుకు రాని అమ్మగారి



ఊరు ఇప్పుడు ఆయనకు గుర్తుకు వచ్చింది. సిద్దిపేట సిరిసిల్ల కాదని ఇక్కడ ఆయన పోటికిదిగిండు అంటే కారణం మీ భూముల పై కన్నేసిండు కనుకనే అని ఆయన హెచ్చరించారు. ఎన్నికల తరువాత మాస్టర్ ప్లాన్ తెరపైకితెస్తాడు. మీ భూములు గుంజుకుంటడుఅని రేవంత్ జోస్యంచెప్పారు. కేసిఆర్‌నునమ్మడంల అంటే పాములను పక్కన పెట్టుకొని పడుకోవడమే అని ఆయన జాగ్రత చెప్పారు. కామారెడ్డిభూములు కంచెవేసి కాపాడుకుంటా నేను అందుకే ఇక్కడ పోటికిదిగిన అని ఆయన అన్నారు. కెసిఆర్ గెలిచినా ఓడినా ఫామ్ హౌజ్‌లో పడుకుంటారు అని అపహాస్యం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు సంక్షేమ పథకాలు అందుబాటలోకి వస్తాయి. ఇందిరమ్మరాజ్యంలో ఆరు గ్యారెంటీలు అమలులోకి వస్తాయి. బీబీపేటలో మాట్లాడుతూ గజ్వేల్‌లో భూములను పందికొక్కువలే కెసిఆర్ మేసిండు, అల్లుడికి సిద్దిపేట కొడుక్కు సిరిసిల్ల పంచిపెట్టిండు కెసిఆర్ ఉపాయంతో కామారెడ్డికి వచ్చిండుకామారెడ్డి నియోజకవర్గంలో రైతులకున్న భూములు కొల్లగొట్టడానికి కెసిఆర్ వచ్చాడు. డిసెంబర్ 9న ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. కాంగ్రెస్ వచ్చిన రైతు బంధు ఆగదు అని ఆయన భరోసా ఇచ్చారు. పాముకు ఎవరైనా పాలు పోస్తారా? మీరు కెసిఆర్‌నెత్తిన పాలు పోయకండి అది మీకే ప్రమాదం అని కామారెడ్డిలో జరిగిన వీధికూడలి సమావేశాల్లో ప్రజలకు హెచ్చరిక చేశారు.

# బిఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలను పాతరేసింది

### ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి: సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి




**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలకు పాతరేసిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. రేపు జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాష, జస్టిస్ చంద్ర కుమార్, ఓట్ నీట్ గ్యారంటీ సంస్థ అధ్యక్షురాలు సాగ్రబేగం, తెలంగాణ ఉద్యమకారుడు పాశం యాదగిరితో కలిసి మంగళవారం మీడియాతో మాట్లాడారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చలేదని చాడ విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయలేదన్నారు. ఆత్మగౌరవ పరిపాలన కూడా లేదన్నారు. సీఎంను మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కలిసే పరిస్థితులు లేవన్నారు. రాష్ట్రంలో పదేళ్లుగా రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని .. ప్రజలు మార్పు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఏపీలో రాజకీయంగా నష్టపోతామని తెలిసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని చాడ వెంకట్‌రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ గెలిసే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని చాడ ఆశాభావం వ్యక్తం చేశారు. జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2.70 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిని భర్తీ చేయడంలో కేసీఆర్ విఫలమయ్యారని విమర్శించారు.

# రాష్ట్రంలో ఎస్ఎంఎస్‌లపై నిషేధం

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గడువు ముగియడంతో బల్క్ ఎస్ఎంఎస్‌లపై అధికారులు నిషేధం విధించారు. పోలింగ్ ముగియనున్న ఈ నెల 30వ తేదీ సాయంత్రం వరకూ అభ్యంతరకర, రాజకీయ పరమైన, బల్క్ ఎస్ఎంస్‌ల ప్రసారంపై ఎన్నికల అధికారులు నిషేధం ఉన్నట్లు ప్రకటించారు. వీటిపై నిశితంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల కమి షన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా ఎస్ఎంఎస్‌లు పంపరాదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే విచారణ జరిపి భారత శిక్షాస్మృతి ప్రజా ప్రాతినిధ్యం చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# న్యాయం జరగాలంటే ఆ నలుగురిని ఎన్నికల్లో బొంద పెట్టాలి

### దొర అహంకారానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి యుద్ధం: కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ విజయశాంతి

**మంథని - ప్రభాతవార్త:** ఎంతో మంది ప్రాణత్యాగాల తో సాధించుకున్న తెలంగాణను దొరల చేతిలో పెట్టడంతో పది సంవత్సరాలు తెలంగాణను అన్ని విధాలుగా దోచుకున్న దొర కెసిఆర్ అన్నారు. ఆ కుటుంబంలోని నలుగురిని ఎన్నికల్లో ఓట్లతో బొందపెట్టాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు దొర అహంకారానికి తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ మాజీ ఎంపి విజయశాంతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజైన మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని మంథనిలో ఆమె ఎన్నికల బహిరంగ సభలో ఆమె మ్యానిఫెస్టో కమిటి చైర్మన్ మంథని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో రూపొందించిన మ్యానిఫెస్టోను తెలంగాణ ప్రజలు మనసుకు హత్తుకుంటున్నారన్నారు. ఆత్మబలిదానంపైన అధికారంలోకి వచ్చిన తెలంగాణను అన్నివిధాలుగా దోచుకున్న 420 కెసిఆర్ అని ఆమె అన్నారు. దొర అహంకారం దించాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టాలా ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. కెసిఆర్ రూ.1600కోట్ల కట్టిన సెక్రటరేట



మంగళవారం మంథనిలో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న విజయశాంతి

ఎవరికోసమన్నారు. సెక్రటరేట్‌కు ఎమ్మెల్యేలను ప్రజలను, ప్రతిపక్ష నాయకులకు ప్రవేశం లేకపోతే ఎందుకోసం నిర్మించినట్లని ఆమె అన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, అమరవీరుల స్తూపం ఏర్పాటులో వందల కోట్లు జేబులో వేసుకున్నాడని ఆమె అన్నారు. తెలంగాణ బతకాలంటే కెసిఆర్‌ను రాజకీయంగా సమాధి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో రాష్ట్రంలోని అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈసారి 2023లో రాష్ట్రప్రజలు ఆలోచించి డబ్బులకు మద్యానికి లొంగకుండా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. లిక్కర్‌కేసులు కవితను జైలుకు పంపిస్తామని చెప్పిన మోడీ, అమిత్‌షా, నడ్డాలు ఎందుకు కవితను అరెస్టు చేయలేక పోతున్నారని అన్నారు. స్వయంగా ప్రధాని మోడీ కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడినా ఎందుకు కేంద్రం చర్యలు తీసుకోవటం లేదన్నారు. బిజెపికి ఓటు వేస్తే అది కెసిఆర్‌కు ఓటు వేసినట్లే నని ఆమె అన్నారు. విజయశాంతి బహిరంగ సభలో తెలంగాణ సమాజ్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి. వినయ్ కుమార్‌తో పాటు మంథని నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐదు రాష్ట్రాల్లో ప్రచారం చేసినా మిజోరం వెళ్లని ప్రధాని

### అవినీతిలో బిఆర్ఎస్ నంబర్ వన్: రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్

**హైదరాబాద్,నవంబరు28,ప్రభాతవార్త:** మిజోరంలో నరమేధం సంభవిస్తే అక్కడికి వెళ్ళి గిరిజనులను పరామర్శించని దేశ ప్రధానమంత్రి ఇప్పుడు ఐదు రాష్ట్రాలతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ విమర్శించారు. మంగళవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి రెండు కలిసిపోయాయని అన్నారు. ఎన్నికలలో గెలవడానికి బిజెపి ఇడిని ప్రయోగిస్తుందనిఆయనతెలిపారు. తెలంగాణలో ఆరు గ్యాంరెంటీలు బాగున్నాయని వీటి వల్ల ప్రజలు సంక్షేమంగా సంతోషంగా బ్రతుకుతారని ఆయన తెలిపారు. ఢిల్లీలో సర్కార్ ఆటోమూడ్‌లో వుంది తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నది. రాజస్థాన్‌లో పేపర్‌లీకేజి కసులో బాధ్యులను కఠినంగాశిక్షించాం. అవినీతిలో బిఆర్ఎస్ సర్కార్‌నెంబర్‌వన్ తెలంగాణలో అధికారంలోకి వస్తున్నాం అని ఆయన అన్నారు.

## నేటి నుంచి మూడు రోజులు మద్యం దుకాణాలు బంద్

### ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్న ఇసి

### వైన్స్ షాపుల ఎదుట మందుబాబుల క్యూ

**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు, బార్లు మూతపడనున్నాయి. బుధవారం నుంచి శుక్రవారం వరకు మద్యం దుకాణాలను విధిగా మూసి వేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు తమ ఆదేశాలు కచ్చితంగా అమలయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించింది. నిబంధనలు ఉల్లంఘించిన మద్యం దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలను ముమ్మరం చేశారు. అలాగే, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రై కమిషనరేట్ల పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లు నిబంధనలు పాటించేలా ఆయా కమిషనరేట్ల పోలీసు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. బెల్టు షాపులను సైతం వదలకుండా ఎక్కడా బహిరంగంగా మద్యం విక్రయాలు జరుగకుండా చర్యలు చేపట్టాలరు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం నుంచే వైన్స్ షాపుల ఎదుట మందు బాబులు భారీగా బారులు తీరారు. ఒకరిపై ఒకరు ఎగబడి మరీ మద్యం బాటిళ్లను కొనుగోలు చేశారు. మూడు రోజులకు సరిపడా మద్యాన్ని ముందస్తుగా స్టాక్ చేసి పెట్టుకున్నారు. అయితే, కొన్ని చోట్ల మద్యం కోసం మందుబాబుల మధ్య తోపులాట కూడా జరిగింది.

## హైదరాబాద్ ఆడబిడ్డ రాజస్థానీ కోడలు నీలిమను గెలిపించండి

### రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 28,ప్రభాతవార్త:** హైదరాబాద్ ఆడబిడ్డ, రాజస్థానీ కోడలు అయిన సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కోట నీలిమను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఓటర్లను కోరారు. సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట డివిజన్ డీవీ కాలనీ, గల్ఫ్‌బేకరి వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరైన రాజస్తాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. రాజస్థాన్ కోడలైన నీలిమకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణా కల సాకారం చేసిన సోనియా గాంధీకి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి కానుక ఇవ్వాలని పిలుపు నిచ్చారు. అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ న్యాయాన్ని గెలిపించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపైన ఓట్లు



మంగళవారం రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ను భారీ గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు.

వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒక్క అవకాశం ఇచ్చి సనత్‌నగర్ భవిష్యత్ మార్చే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.

**భారీ బైక్ ర్యాలీ:** కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముగింపులో భాగంగా రామ్‌గోపాల్ పేట లోని కిమ్స్ ఆసుపత్రి వద్ద నుంచి పద్మారావునగర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.

## కెసిఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలి

### తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**తాండూరు, నవంబరు 28, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నిరుద్యోగ యువ గర్జన సభకు ముఖ్య అథితిగా కోదండరాం హాజరయ్యారు. ఉద్యమ కారులు విఠల్, అశోక్‌తో పాటు కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఉమ్మడి పోరాటాల ఫలితంగా అమరవీరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ నియంతన పాలన సాగిస్తున్నారని అన్నారు. ఉద్యమ ఆకాంక్ష దిశగా అడుగులు వేయకపోగా రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చి.. రాజ్యాంగ వ్యవస్థను కుప్పకూల్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కుటుంబ జాగీరుగా మార్చుకున్నారని విమర్శించారు. నిధులను తన కుటుంబానికి మళ్లించుకొని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన మన నీటి ప్రాజెక్టులు కుంగిపోయి ప్రమాదంలో పడ్డాయని తెలిపారు. కాలువల్లో కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి నిళ్లు పారుడేమో గాని ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ సాగించిన అవినీతి డబ్బుల కట్టలు ఎన్నికల్లో



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం.

ప్రవహిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజలంతా ఐక్యంగా నిలిచి కేసీఆర్ కుటుంబాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. మరోవైపు కాంగ్రెస్ పెట్టిన 6గ్యారెంటీ పథకాలు నిరుపేద ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు.

రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ తాండూరు నియో జకవర్గ కన్వీనర్ సోమశేఖర్, కాంగ్రెస్ రాష్ట్రనాయకురాలు కల్వ సుజాత, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## పత్రికా ప్రకటనలు ఎన్నికల ఉల్లంఘన కానేకాదు

### కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ వివరణ

**హైదరాబాద్,నవంబర్28,ప్రభాతవార్త:** తెలంగాణలో పత్రికా ప్రకటనలు ఇవ్వడం ఉల్లంఘన కాదని కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ సమర్థించుకున్నారు. బెంగళూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం ప్రకటనలు ఆపాలని ఇచ్చిన ఉత్తర్వులు ఎన్నికల ప్రవర్తన నిబంధనలు ఉల్లంఘన కిందికి రావని ఆయన అన్నారు. ఈ ప్రకటనలో ఎక్కడ కూడా ప్రజలను ఓట్లు వేయాలని అభ్యర్థించలేదని ఇదే విషయాన్ని ఈసికి తెలియజేస్తున్నామని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఆరు నెలలుగా అమలు చేస్తున్న పథకాల గురించి తెలంగాణ వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడాన్ని నిలిపివేయాలని సోమవారం ఈసి ఆదేశించింది. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రకటనలపై సంజాయిషీ ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సోమవారం మెమోను జారీచేశారు. కర్ణాటకలో గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల నేపథ్యంలో తమ ప్రభుత్వం చేసినవే ప్రకటనలో రూపంలో ఇచ్చామని డికె అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి మేం ఉల్లంఘించలేదు. మేం ఏం చేశామో దాన్నే కర్ణాటకతోపాటు వేర్వేరు రాష్ట్రాలలో ప్రతిక ప్రకటన ఇచ్చాం అది కర్ణాటక తమిళనాడు, తెలంగాణ కావొచ్చుఇందులో తప్పేముందని డికె ప్రశ్నించారు ఒక వేళ ఓట్లు అభ్యర్థిస్తే తప్పు అవుతుంది.

## బూటకపు హామీలతో ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ బూటకపు హామీలితో ప్రజలను మోసం చేస్తోందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. మంగళవారం మీడియా సెంటర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గత మూడు రోజులుగా బిజపి జాతీయ నాయకత్వం మోడి, అమిత్ షా, నడ్డాలు ప్రచారంలో పాల్గొన్నారని, ఈ ప్రచారానికి అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. మోడిపై ప్రజలకు అపారమైన విశ్వాసాన్ని వ్యక్తంచేస్తున్నారన్నారు. బిజెపి మేనిఫెస్టో ఒక పవిత్రగ్రంథంగా ప్రజలు భావిస్తున్నారన్నారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రధాని రోడ్ షోకు, సభలకు విశేష ఆదరణ లభించింది. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ప్రజలు నమ్మడం లేదన్నారు. కెసిఆర్ అబద్దపు మాటలు, వాగ్దానాలు విని ప్రజలు విసిగి వేసారి పోయరన్నారు. బిజెపి మేనిఫెస్టో ప్రజలు మనోగతాన్ని ప్రభావితం చేసే సంకల్ప పత్రం అన్నారు. వేలపాట మాదిరిగా పోటీ పడి పథకాలను ప్రకటిస్తున్నారన్నారు. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలకు సంబంధించిన ఆమోదయోగ్యమైన హామీలను బిజెపి ఇచ్చిందన్నారు. అప్పుల కుప్పగా మారిన తెలంగాణ అధోగతి పాలు కావద్దు అన్నారు. కర్ణాటక ప్రజలు సొమ్ముతో తెలంగాణలో ఎన్నికల ప్రకటనలు ఇస్తున్నారు. కర్ణాటక కాంగ్రెస్‌కు ఏటిఎంగా మారిందన్నారు. బిజెపికి ఓటు వేయాలని బిసిలు, ఎస్సీలు, మహిళలు నిర్ణయించుకున్నారన్నారు. కారు షెడ్యూకు పోతుందని, కమలం వికసిస్తుందన్నారు. చరిత్రలో కాంగ్రెస్‌కు 60 సీట్లు దాటిన దాఖలాలు లేవు అన్నారు. ఇప్పుడు 60 సీట్లు



వస్తాయని ఎట్లా ఊహించుకుంటున్నారని ప్రశ్నించారు. తెలంగాణప్రాంతంలో ఇప్పటి వరకు కాంగ్రెస్‌కు 60 సీట్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. ఆంధ్రా ప్రాంతం ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మోడి మూడు రోజుల పర్యటన పార్టీ విజయానికి ఎంతో దోహదం చేసిందన్నారు. బిజెపి ఏ మతానికి వ్యతిరేకం కాదన్నారు.

# విజయతీరాలపై విశ్వాసంతో కాంగ్రెస్ శ్రేణుల సమరోత్సాహం

## రాహుల్,ప్రియాంక సభలు, రోడ్‌షోలతో చిగురిస్తున్న ఆశలు: 9యేండ్లుగా డీలా పడ్డ పార్టీలో ఆరు నెలలో అనూహ్య పునరుజ్జీవం



**హైదరాబాద్,నవంబర్28,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రక్రియ కొద్దిగంటల్లో మొదలు కాబోతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో, కార్యకర్తల శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతోంది. సంవత్సరం క్రితం ఉప ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపి స్థాయిలో రాణించక మూడో స్థానంకు పరిమితమైంది. డిపాజిట్లు దక్కించుకోలేని దైన్యపరిస్థితి నుంచి కాంగ్రెస్ కోలుకొని ఇపుడు అధికార పగ్గాలు అందుకే స్థాయిలో సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో బప డింది. రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాంగ్రెస్ అధిష్ఠానం నియామకం చేయడంతో కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపిందనడంలో అతిశయోక్తి లేదు. దీనికి తోడుగా తెలంగాణలో రాహుల్ భారత్‌జోడో యాత్ర, కర్నాటక ఎన్నికల ఫలితాలు ఉత్ప్రేరకంగా మారినాయి. బిఆర్ఎస్‌కు బలమైన ప్రత్యర్థిగా దాదాపు 105 అసెంబ్లీ స్థానాలో సవాల్ విసురుతోన్నది. అంతేకాదు ఎంఐఎంకు కూడా కాంగ్రెస్ ముచ్చెమటలు పట్టిస్తున్నది. బిఆర్ఎస్ మూడు నెలల ముందే ఎన్నికలకు సన్నద్ధమైంది. అన్నిపార్టీలకంటేముందుగానే ఎన్నికల బరిలో నిలిపే అభ్యర్థులను ప్రకటించడం జరిగింది. పోటీ చేసే అభ్యర్థులకు బిఫారంలు,ఎన్నికల చేతి ఖర్చుల కింద పార్టీ నిధులు కూడా ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల ఎంపిక రేపు నామినేషన్ ముగిసే సమయం వరకు జరిగింది. నాలుగు దశల్లో అభ్యర్థులను ప్రకటించారు. బిఆర్ఎస్‌కు కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు, కవిత స్టార్‌కాంపైనర్లుగా జనంలోకి పోయారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ, బెంగుళూరు తిరిగారే కానీ ప్రజాక్షేత్రంలోకి వెళ్ళలేక పోయారు. ప్రతి నియోజకవర్గంలోని ఔత్సాహిక అభ్యర్థులు వారి వారి గాడ్‌ఫాదర్ గ్రూపు రాజకీయాల్లో తలమునకలై ఎలాగైన పోటీ చేసే అవకాశం సంపాదించాలని టికెట్ల పంచాయతీలో మునిగి పోయారు. టికెట్టురాని వారు గాంధీభవన్ ముట్టడి దాడులు విధ్వంసాలు, వాల్‌పోస్టర్ వార్‌లతో అంతర్గత పోరులో నిమగ్నమైనారు. కాంగ్రెస్ అధినాయకత్వం రాహుల్, కెసివేణుగోపాల్, ఆఃలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, కర్నాటక ఉపముఖ్యమంత్రి శివకుమార్ దౌత్యంతో కాంగ్రెస్‌లో అసంతృప్తజ్వాలు పాలపొంగులా చల్లబడ్డది. కాంగ్రెస్ అధిష్ఠానం మధ్యప్రదేశ్,రాజస్థాన్ చత్తీస్‌ఘడ్ ఎన్నికలకు తొలిప్రాధాన్యత ఇచ్చారు. దీనితో కర్నాటక ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి ఇతర మంత్రులు మాత్రమే తెలంగాణలో తొలుత సీరియస్‌గా ప్రచారంచేశారు. రాజస్థాన్ ప్రచారం నవంబర్ 23 ముగిసే వరకు ఆఃలభారత కాంగ్రెస్ నాయకులు ప్రియాంక, రాహుల్, మల్లికార్జునఖర్గే తెలంగాణకు వస్తూ పోతు ప్రచారం సాగించారు. 23 నవంబర్ వరకు రేవంత్‌రెడ్డి ఒక్కడు మాత్రమే ప్రచారం తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించారు. రేవంత్‌రెడ్డి 63న నియోజకవర్గాలలో 87 బహిరంగసభలలో పాల్గొన్నారు. తెలంగాణలోని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, దుద్దిళ్ళశ్రీధర్‌బాబు, టి.జీవన్‌రెడ్డి మాజీ టపిసిసి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి పొన్నం ప్రభాకర్ వంటి హేమాహేమిలు వాళ్ళ నియోజకవర్గంకు మాత్రమే పరిమితమైపోయారు. హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తి కొన్ని సార్లు, వాతావర్ణ పరిస్థితులు సరిగాలేక హెలికాప్టర్ ముందుకు సాగక అనుకున్న సమయానికి బహిరంగసభలకు రోడ్‌షోలకు చేరుకోకపోయినా రోడ్డు మార్గంలో వెళ్ళి రేవంత్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు ఆత్మ స్థైర్యం నింపి వచ్చారు. నవంబర్ 23 రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారం ముగిసిపోవడంతో తెలంగాణలో ఎన్నికల ప్రచారంకు రాహుల్‌గాంధీ, ప్రియాంక, మల్లికార్జునఖర్గే, రాజస్తాన్ మాజీ మంత్రి ఎమ్మెల్యే సచిన్‌పైలట్,దిగ్విజయ్ సింగ్, చిదంబరం, కెసివేణుగోపాల్, కన్నయ్య వంటి ఉత్తరాది కీలక కాంగ్రెస్ మిడతల దండులా వచ్చారు. ప్రియాంకగాంధీ ఒక రోజు రాత్రి ఖమ్మంలో పడుకున్నారు. రాహుల్‌గాంధీ అశోక్‌నగర్‌లో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న సిటిలైబ్రరీలో నిరుద్యోగులతో ముచ్చటించాడు. ప్రియాంక జగిత్యాల నియోజకవర్గంలో ఒక పేద ఇంటిలో జరిగే సత్యనారాయణ వ్రతంకు హాజరైనారు. ఇందిరాగాంధీ మనవడు మనవరాలు తెలంగాణ పట్టణాలు పల్లెలు కలియదిరగడంతో ప్రస్తుతం 53 నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అధికార బిఆర్ఎస్ కారును ఓవర్‌టేక్‌చేసే స్థాయిలో చేతివాటం చూపుతున్నది. నాంపెల్లిలో ఎంఐఎం అభ్యర్థికి కూడా ముచ్చెమటలు పట్టిస్తున్నరీతిలో కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల ప్రచార నిర్వహణ చేస్తూ ఓటర్ల మనసును గెలుచుకుంటున్నారు.

**కాల పరీక్షకు నిలిచిన రేవంత్ నాయకత్వం**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి నాయకత్వం అంశపరీక్షకు, కాలపరీక్షకు నిలిచి నెగ్గింది. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచినా ఓడినా ఆయన పోరాట నాయకత్వ లక్షణం తెలంగాణ రాజకీయ చరిత్రలో నిలిచిపో తాయి. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ తారకరామారావు, టిఆర్ఎస్ ట్రబుల్‌షూటర్ హరీష్‌రావు, కవితక్క అందరు రేవంత్‌ను రేవంత్‌ను టార్గెట్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థిగా రేవంత్‌రెడ్డి ఎంపిక చేసుకోవడానికి కాంగ్రెస్ అధినాయకత్వంకు ఒక పరిష్కారవేదికగా మారింది. రేవంత్‌రెడ్డిని మినహా తెలంగాణలోని ఏ ఇతర నాయకులను ఎంఐఎం, బిజెపి, బిఎస్‌పి పార్టీలు టార్గెట్ చేయడంలేదు. రేవంత్‌రెడ్డి టిపిసిసి అధ్యక్షుడిగా నియామకం చేయగానే కాంగ్రెస్ పాతకాపులు ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఆయనను వ్యతిరేకించి కొమటిరెడ్డి బ్రదర్స్‌లో ఒకరైన రాజగోపాల్‌రెడ్డి రాజీనాచేసి బిజెపిలో చేరి ఉప ఎన్నికలు తెచ్చి కాంగ్రెస్‌కు డిపాజిట్ రాకుండా చేశారు.ఆయన గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేపడుతున్నా ప్రజావ్యతిరేక విధానాలపై అనే పోరాటాలు చేశారు. రెండేళ్ళుగా ఆయన పార్టీపై పట్టుసాధించి కాలపరీక్షలో నెగ్గారు.ఇప్పుడు అభ్యర్థుల ఎంపిక, తిరుగుబాటు అభ్యర్థులను దారికి తెచ్చుకోవడం, ఇతరపార్టీల అసమ్మతి నాయకులను ఆకర్షించడం, బిజెపిలోని ప్రముఖులను పార్టీలోకి తీసుకొని రావడం వంటి అనేక అంశాల ప్రాతిపదికన ఆయన నాయకత్వం పటిమనెగ్గింది.

# జంట నగరాలలో ఎన్నికలకు భారీ బందోబస్తు

### ఎన్నికలు ముగిసే వరకు 144 సెక్షన్

### సున్నిత ప్రాంతాలలో అదనపు పహారా...రాజకీయ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దు

### గొడవలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు, ప్రజలు ధైర్యంగా ఓటింగ్‌లో పాల్గొనాలి

### సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా వినతి



**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు జంట నగరాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, ఇప్పటి నుం చి పోలింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ అమల్లో వుంటుందని సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా తెలిపారు. పోలింగ్ వేళ సున్నిత, అతిసున్నిత ప్రాంతాలలో అదనపు బ లగాలను మోహరించామని, రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభ పెట్టరాదని ఆయన కోరారు. పోలింగ్ రోజున ఎవరైనా ఎక్కడైనా గొడవలకు పాల్పడితే వారిని వెంటనే అరెస్టు చేయాలని బందోబస్తులో వున్న పోలీసులను ఆయన ఆదేశించారు. విధి నిర్వహణలో వున్న పోలీసులు ఏమాత్రం అలక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని, వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని బందోబస్తులో వున్న పోలీసులను ఆయన హెచ్చరించారు. పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత చేబట్టినందున ప్రజలు ధైర్యంగా ము ందుకు వచ్చి తమ ఓటును వినియోగించుకోవాలని ఆయన కోరారు. జంట నగరాలలో పోలింగ్‌కు చేబట్టిన ఏర్పాట్లపై కమిషనర్ సందీప్ శాండిల్యా మంగళవారం నాడు వీడియో ద్వారా వివరించారు. జంట నగరాలలో ఎన్నికల బందోబస్తు కోసం మొత్తం 45 వేల మంది పోలీసులను నియమించామని ఆయన తెలిపారు. ఇందులో రా ష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర బలగాలు, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన పోలీసులు వున్నారని ఆయన వివరించారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 63 కోట్ల రూపాయల నగదు, మద్యం ఇతర విలువైన వస్తువులను జప్తు చేశామని, 2400 మందిపై నాన్ బెయిలబుల్ వారంట్లు అమలు చేశామని, ఎ న్నికల వేళ లైసెన్స్ కలిగిన ఆయుధాలను జప్తు చేసుకున్నామని కమిషనర్ తెలిపారు. నగరంలో మొత్తం 1600 మంది రౌడీలు వున్నారని, వీరిని ప్రతిరోజు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, వీరంతా ఎన్నికల్లో ఎలాంటి గొడవలకు పాల్పడకుండా చూస్తున్నామని ఆయన వెల్లడించారు. ఎన్నికల వేళ ఇప్పటివరకు రెండున్నర లక్షల వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని, ఈ సందర్భంగా పత్రాలు లేని వాహనాలను జప్తు చేశామని ఆయన వివరించారు. పోలింగ్ రోజున పోలీసులు పక్కాగా విధులు నిర్వర్తించే లా చూస్తున్నామని, నగరంలో మొత్తం 1700 పోలింగ్ ప్రాంతాలు వుండగా 4915 పోలింగ్ కేంద్రాలున్నాయని. ఇందులో 616 సున్నితమైనవిగా నిర్ధారించామని ఆ యన వెల్లడించారు. సున్నితమైన ప్రాంతాలలో అదనపు బలగాలను మోహరించామని, జంట నగరాలకు సరిహద్దుగా వున్న ప్రాంతాలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, ఎక్కడా ఎలాంటి గొడవలకు తావులేకుండా చూస్తున్నామని సందీప్ శాండిల్యా వెల్లడించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే జంట నగరాలలో పోలింగ్ శాతం తక్కువగా వుంటుందని ఆయన తెలిపారు. జంట నగరాలలో 50 శాతం మేరకే పోలింగ్ జరుగుతుంటుందని, దీనిని ఈసారి అధిగమిం చేలా ప్రజలు ఓటింగ్‌లో పాల్గొ నాలని ఆయన కోరారు. ఓటింగ్‌కు పోలీసు శాఖ విస్తృతమైన ఏర్పాట్లు చేసినందున, ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఎక్కడైన ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు జరిగినట్లు తెలిస్తే వెంటనే 100కు ఫోన్ చేయాలని, లేదా సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ ఆయా ప్రాంతాల ప్రజలను కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలతో పాటు రాజకీయ పార్టీల కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్ద గుమికూడవద్దని, ఇలా చేయడం నేరమని, ఈ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఇక ఓటింగ్ వేళ రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నించరాదని ఆయన కోరారు. ఇలాంటి పనులు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజలు కూడా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకో వాలని సందీప్ శాండిల్యా కోరారు.

# సత్తాచాటాల్సిందే

### తెలంగాణపై అగ్రనాయకత్వం ప్రత్యేక దృష్టి

### ప్రతి ఒక్క ఓటు కీలకంగా ప్రచారం

### 19 స్థానాలపై ప్రత్యేకంగా బిజెపి ఫోకస్..

### గెలిచి తీరుతామన్న ధీమా



**హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రసవత్తంగా మారుతున్నాయి. ఈ సారి ఎన్నికల్లో బిజెపి తన సత్తా చాటేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తుంది. అందులో భాగంగానే ప్రతి ఒక్క అవకాశాన్ని వినియోగించుకుని ముందుకు పోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రచారశైలితో పాటు బహిరంగ సభ, రోడ్ షోలను బిజెపి నిర్వహించింది. అంతేకాకుండా దేశ వ్యాప్తంగా ఉన్న అగ్రనేతలు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షులు నడ్డాతో పాటు కీలక నేతలందరూ ప్రచారంలో హోరెత్తించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి మూడు రోజులు పాటు తెలంగాణలో ఉండి ప్రచారం నిర్వహించారు. అంతేకాకుండా అమిత్ షా, నడ్డాతో పాటు కేంద్ర మంత్రులు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటనలు చేశారు. తెలంగాణలో పాగా వేయాల్సిందేనంటూ బిజెపి నేతలు పట్టుదలతో ఉన్నారు. మ్యాజిక్ ఫిగర్‌కు చేరుకోవాలంటూ అగ్రనేతలు దిశానిర్దేశనం చేశారు. గతంలో జరిగిన ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఎన్నికల్లో బిజెపి నేతలు తమ ప్రచారంతో హోరెత్తించారు. అధికారం తమదే అంటూ ప్రచారం. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌పై, కాంగ్రెస్‌లపై విమర్శలు గుప్పించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి అడ్డూ అదుపులేకుండా పోయిందని, కుటుంబ పాలనను తిప్పికొట్టాలంటూ ప్రచారం చేశారు. తాము అధికారంలోకి వస్తే బిసి సిఎం అంటూ ప్రచారాన్ని ఉధృతంగా నిర్వహించారు. దీంతో పాటు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ తదితర అంశాలను ప్రధానంగా ప్రచారం నిర్వహించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లిం రిజర్వేషన్లను ఎత్తివేస్తామని ప్రకటించడంతో పాటు ఉచితంగా రామదర్శనం చేపిస్తామన్నారు. బిసి ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తామంటూ నిర్వహించిన ప్రచారాలకు అనూహ్య స్పందన వచ్చింది. అంతేకాకుండా ప్రధానమంత్రి సైతం పలు బహిరంగ సభలు, రోడ్ షోలు నిర్వహించడంతో బిజెపి నేతల్లో ఉత్సాహం నెలకొంది.

అయితే 2018,2014 ఎన్నికలతో పోలిస్తే పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. 2014లో ఐదు స్థానాలకు గెలువగా 2018 జరిగిన ఎన్నికలలో ఒకే ఒక్కస్థానంలో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆ తరువాత జరిగిన మధ్యంతర ఎన్నికల కారంగాణ బిజెపి సంఖ్యాబలం పెరిగింది. ప్రస్తుతం ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. అంతేకాకుండా పలు సర్వేలు, పలు నివేదిక ప్రకారం బిజెపికి కనీసం 18 నుంచి 20 సీట్లు అవకాశం ఉందని చెప్తున్నాయి. 18 సీట్లు సాధిస్తే కింగ్ మేయర్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయన్న వాదన వినిపిస్తుంది. బిజెపికి సానుకూలంగా విజయావకాశాలు ఉన్న స్థానాలను పరిశీలిస్తే...హుజురాబాద్, కరీంనగర్, వేములవాడ, వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్, ముథోల్, నిర్మల్, ఖానాపూర్, ఆర్మూర్, కామా రెడ్డి, మునుగోడు, దుబ్బాక, జగిత్యాల, ఎల్‌బి నగర్, మహబూబ్ నగర్, కల్వకుర్తి, గోషామహల్, నిజామాబాద్ అర్బన్, జుక్కల్ తదితర స్థానాలను ఖచ్చితంగా గెలుస్తామని నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మోడీకి దేశంపై కాంగ్రెస్‌కు కరెన్సీ కట్టలపై ధ్యాస

### మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే



**ధర్మపురి,ప్రభాతవార్త :** భారతదేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని భారత ప్రధాని మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని, నరేంద్ర మోడీకి నిరంతరం దేశంపై ధ్యాస ఉండగా, కాంగ్రెస్ వారికి కరెన్సీ నోట్లపై ధ్యాస ఉంటుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్‌షిండే అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభకు ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది కుటుంబ పాలన అని, కుటుంబ పాలన పార్టీలకు చమర గీతం పాడాలని పిలుపునిచ్చారు. నరేంద్రసింగ్ మోడీని ఎదుర్కొవడానికి దేశంలో ప్రతిపక్ష పార్టీలన్ని కూటమిగా ఏర్పడినప్పటికీ మోడీని ఎం చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. దేశాన్ని అభివృద్ధి చేయడంలో మోడీ మొదటిస్థానంలో ఉంటే, ప్రతిపక్షాలు అవినీతిలో మొదటి స్థానంలో నిలుస్తున్నారని ఆరోపించారు. దేశ ప్రజల కోసం ప్రధాని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హిందువులు అధికంగా ఉన్నారని హిందువులందరూ ఐక్యమత్యంగా ఉంటూ బాజాపా పార్టీకి మద్దతు తెలుపాలని కోరారు. మోసం చేసే పార్టీలకు మద్దతు తెలుపుతారా లేదా దేశానికి ధీమా కల్పిస్తున్న బాజాపా పార్టీకి మద్దతు తెలుపుతారా అనేది ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. 9 ఏండ్ల పాలనలో ప్రధాని మోడీ ఒక్క రోజు సైతం సెలవు తీసుకోకుండా దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మహారాష్ట్రలో డబుల్ ఇంజన్ పాలన నడుస్తుందని అలాగే తెలంగాణలో సైతం డబుల్ ఇంజన్ పాలన నడిస్తే రాష్ట్రం సైతం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఎస్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాజాపా జాతీయ నాయకులు మురళీధర్ రావు, బాజాపా అసెంబ్లీ అభ్యర్థి ఎస్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణరావు, బాజాపా నాయకులు గుజ్జుల రామకృష్ణరెడ్డి, ధర్మపురి నియోజకవర్గానికి చెందిన యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రచారం..మొదలైన నిర్బంధ తనిఖీలు



**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి ఈ నెల 30వ తేదీన జరగనున్న ఎన్నికలకు మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగియడంతో ఎన్నికల నియమావళి అమలుకు పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్బంధ తనిఖీలు చేబట్టారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో సాయంత్రం ఐదు గంటలకు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నాలుగు గంటలకు ప్రచారం ముగియడంతో ఆయా ప్రాంతాల పోలీసులు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేసేందుకు రంగంలో దిగారు. ఇందు లో భాగంగా రహదారులపై వాహనాలను తనిఖీ చేయడం, పత్రాలు లేని వాహనాలను జప్తు చేయడం, వాహనాలలో ఎలాంటి పత్రాలు లేకుండా వున్న నగదు, నగల తో పాటు మద్యం, ఇతర విలువైన వస్తువులను జప్తు చేయసాగారు. ఇదే సమయంలో ప్రచార సమయం ముగిసిన తరువాత మైకులతో హోరెత్తిస్తున్న వాహనాలను కూ డా పలుచోట్ల పోలీసులు జప్తు చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు.

ఇటువంటి వాహనాలపై, వాటి యజమానులపై, సంబంధిత పార్టీ నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేయసాగారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభ పెట్టకుండా వుండేందుకు ఆయా ప్రాంతాల పోలీసులు సెక్టార్ల వారిగా త నిఖీలు చేబట్టారు. ఇదే సమయంలో రాజకీయ పార్టీల నాయకులకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయసాగారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బులతో పాటు మద్యం కీలకంగా వ్యవహరించనుండడంతో వీటిపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా వుంచారు. మద్యం దుకాణాలు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకే మూతపడడంతో ఈ గడువు ముగిసిన తరువాత ఎక్కడైనా మద్యం దుకాణాలు తెరిస్తే వాటి లైసెన్స్‌ను రద్దు చేయడంతో పాటు చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతాలలో వున్న బెల్టు దుకాణాలపైనా పోలీసులు నిఘా వుంచారు. అయితే బెల్టు దుకాణాలపై పోలీసుల నిఘా ఏమాత్రం ఫలితాలిస్తాయనేది తెలియరావడం లేదు. ఎన్నికల వేళ ఓటర్లతో పాటు ఆయా ప్రాంతాల నాయకులను ప్రలోభ పెట్టడంలో మద్యం సరఫరా జరగడం ఎప్పటినుంచో వున్నా దీనిని ఈసా రి ఎలాగైనా నిలువరించాలని పోలీసు శాఖ పట్టుదలతో వుంది.

ఇక ఎన్నికల ఘట్టంలో బుధ, గురువారాలు కీలకంగా మారడంతో ఈ రెండు రోజుల్లో విధుల్లో వుండే పోలీసులు ఎలా వ్యవహరించాలనే దానిపై ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు ఇవ్వసా గారు. ఎన్నికల బందోబస్తులో వున్న పోలీసుల్లో అనేక మంది ఇప్పటికే తమకు కేటాయించిన పోలీసు స్టేషన్లకు చేరుకోగా వీరంతా బుధవారం మధ్యాహ్నం వరకు పోలింగ్ స్టేషన్లు లేదా పోలింగ్ కేంద్రాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల బందోబస్తు కోసం ఆయా జిల్లాలకు కేటాయించిన పోలీసు సిబ్బందిని, పారామిలటరీ బలగాలను, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన పోలీసుల ను వారి గమ్యస్థానాలకు తరలించేందుకు వాహనాలను ఇప్పటికే సమకూర్చారు.

# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకంపై మీకున్న అధికారాలేంటో చెప్పండి

### నరేష్‌కుమార్ తప్ప అర్హులైన ఐఎఎస్‌లు లేరా ?

### ఢిల్లీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

### నేడు మళ్లీ విచారణ

**హైదరాబాద్, నవంబరు 28 , ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకంపై మీకున్న అధికారాలేంటో చెప్పాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అదే విధంగా సిఎస్‌గా నరేష్‌కుమార్ తప్ప వేరే ఐఎఎస్ అధికారులు లేరా? అని ప్రశ్నించింది. పదవీ కాలం ముగిసినప్పటికీ సిఎస్‌గా మళ్లీ నరేష్‌కుమార్‌ను కొనసాగించాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ నిర్ణయించడాన్ని సవాల్ చేస్తూ అమ్ ఆద్మీ పార్టీ (ఆప్ ) దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం సిజే డివై చంద్రచూడ్, జస్టిస్ జే పర్దీవాలా, జస్టిస్‌మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం మంగళవారంవిచారించింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఎఎం సింఘ్వీ వాదించారు. ఢిల్లీ ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ (ఎస్‌జి) తుషార్ మెహతా వాదనలు వినిపించారు. చీఫ్ సెక్రెటరీల నియామకానికి సంబంధించి కేంద్రప్రభుత్వానికి ఉన్న అధికారా లను గూర్చి వివరించాలని ఎస్‌జిని ఆదేశిస్తూ తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

# పక్కా రాష్ట్రాల నుంచి మద్యం రవాణా

### అక్రమ పద్దతులలో తెలంగాణకు తరలింపు

### భారీగా పట్టుబడుతున్న గుడుంబా, చీప్ లిక్కర్

### వనపర్తి జిల్లాలో 150 కార్టన్ల మద్యం సీజ్

### 44 ప్రత్యేక బృందాలతో ముమ్మకంగా తనిఖీలు : ఎక్సైజ్ శాఖ

**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పక్క రాష్ట్రాల నుంచి భారీగా మద్యం తరలుతోంది. అక్రమ పద్దతులలో చీప్ లిక్కర్, గుడుంబాను తరలిస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి మద్యం విచ్చలవిడిగా రాష్ట్రానికి చేరుతోంది. గురువారం తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనుండటంతో బుధవారం నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో మద్యం షాపులు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు ఎక్కడా మద్యం విక్రయాలు జరుగకుండా చూడాలనీ, అక్రమంగా మద్యం విక్రయాలు జరిపే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు స్పష్టం చేసింది. దీంతో ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ నిఘా ఉంచారు. అలాగే, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రై కమిషనరేట్ల పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లు నిబంధనలు పాటించేలా ఆయా కమిషనరేట్ల పోలీసు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. దీంతో ఎన్నికలలో పోటీ చేస్తున్న కొందరు అభ్యర్థులు మద్యం, గుడుంబా, చీప్ లిక్కర్ రవాణాపై దృష్టి సారించారు. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే అరటి పండ్లు, కొబ్బరి బోండాల లారీలలో గుట్టుగా గుడుంబా, చీప్ లిక్కర్‌ను తరలిస్తున్నారు. వనపర్తి జిల్లాలో అక్రమంగా తరలిస్తున్న 150 కార్టన్ల లిక్కర్ బాటిల్స్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లారీలో గన్నీ బ్యాగులను అడ్డు పెట్టి కర్నాటక నుంచి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు వల పన్ని ఈ అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు, మద్యం డంపులను ఎక్కువగా రైస్ మిల్లులు, గొడౌన్లు, కోల్డ్ స్టోరేజీలు, పాడుబడిన ఇండ్లు, పశువుల పాకల్లో నిల్వ ఉంచినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులకు కీలక సమాచారం అందింది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం డంపులను గుర్తించేందుకు గాను 173 షాడో బృందాలు, 44 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు ఆ శాఖ అధికారులు వెల్లడించారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న పలు పార్టీల అభ్యర్థులు తమకు అత్యంత సన్నిహితులకు చెందిన దుకాణాలు, ఫంక్షన్ హాళ్లు తదితర చోట్ల డంప్ చేసి అక్కడి నుంచి దశలవారీగా ఓటర్లకు పంపిణీ చేసేందుకు సమాచారం అందిందనీ, ఈ స్థావరాలపై క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# అండర్ ట్రయల్ ఖైదీతో ములాఖత్‌కు న్యాయవాదిని అనుమతించండి

### చర్లపల్లి జైలు అధికారులను ఆదేశించిన హైకోర్టు

**హైదరాబాద్, నవంబరు 28 , ప్రభాతవార్త :** అండర్ ట్రయల్ ఖైదీతో న్యాయవాది ములాఖత్ అయ్యేందుకు అయన న్యాయవాదిని అనుమతించాలని చర్లపల్లి జైలు అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్ రెడ్డి ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. చర్లపల్లి జైలులో అండర్ ట్రయల్‌గా ఉన్న తన క్లయింటును ములాఖత్ ద్వారా కలిసేందుకు జైలు అధికారులు నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది జబాలి దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి విచారించారు. జైలు అధికారుల తరపున స్టాండింగ్ కౌన్సిల్ వాదించారు. ఖైది... కరడుగట్టిన నేరస్తుడని, అత్యంత భద్రత, నిఘాలో ఉంటారని, ములాఖత్‌లో ఆయనను ఎవరెవరు కలవాలనేది జైలు సూపరింటెండెంట్ నిర్ణయిస్తారని కోర్టుకు తెలిపారు. పిటిషనర్ తరపున న్యాయవాది రిజ్వాన్ వాదనలు వినిపించారు. రాజ్యాంగంలోని ఆర్టికిల్ 14,21, 22 నిబంధనలతో పాటు ఖైదీల చట్టం ప్రకారం ఖైదీలకు సైతం న్యాయసహాయం అందించాల్సిన అవసరం ఉందని నివేదించారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఖైదీని కలిసేందుకు న్యాయవాదిని అనుమతించాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణ అతలాకుతలం

## రైతుబంధు చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే: మద్దూర్ కార్నర్ మీటింగ్‌లో మంత్రి హరీష్‌రావు



మంగళవారం మద్దూర్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**కొడంగల్ నవంబరు 28ప్రభాతవార్త:** దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతుబంధు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుం దని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీర్ హరీష్‌రావు అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూర్ మండల కేంద్రంలో రోడ్డుపై నిర్వహించిన బీఆర్ఎస్ కార్నర్ మీటింగ్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో మాయ మాటలతో అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 నెలలు గడుస్తున్నా అక్కడ ఇచ్చిన 5 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి రైతులకు 3 గంటల కరెంట్ చాలం టున్నాడు. 3 గంటల కరెంటు రైతులకు సరిపో తుందా...మీరే తేల్చుకోవాలన్నారు. తెలంగాణ లో తప్పిజారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు కరెంటు కష్టాలు తప్పవన్నారు.

## ప్రజల ఆశలను వమ్ము చేసిన కేసిఆర్

### జహీరాబాద్ రోడ్ షోలో ప్రియాంక గాంధీ

**జహీరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల ఆశలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వమ్ము చేశారని, అమలు చేసిన ప్రతి పథకం అవినీతి కంపుతో నిండుకున్నాయని తెలంగాణ సర్కార్‌పై ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ధ్వజమెత్తారు. మంగళవారం సంగారెడ్డిజిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో జాతీయ రహ దారిపై నిర్వహించిన రోడ్‌షోలో ప్రియాంక గాంధీ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టులతో పాటు అన్ని పథకాలలో కోట్లాది ఊపాయల అవినీతి జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుందని విచారం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ ద్వారా వేల ఎకరాల భూమిని ప్రజల ఉంది, రాష్ట్రంలోని భూములను, ఆస్తులను కేసీఆర్ కుటుంబం లాగేసుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో నిరుద్యోగాన్ని తొలగించడంతో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని, తన కుటుంబ సభ్యులకు మాత్రం మంత్రి పదవులు, ఎమ్మెల్సీ పదవులును మాత్రం ఇప్పించారని విచారం వ్యక్తం చేశారు.

# రేపటి వరకు జెఇఇ మెయిన్ దరఖాస్తులు

## జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మొదటి సెషన్

## ఫిబ్రవరి 2 నుంచి రెండో సెషన్‌కు దరఖాస్తులు

## ఏప్రిల్ 1 నుంచి 15 వరకు పరీక్షలు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** దేశం లోని ఐఐటీ, ఎన్ఐటీల్లోని ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2024 మొదటి సెషన్ దరఖాస్తులు రేపటి(గురువారం)తో ముగియనుంది. ఈ నెల 1 నుంచి దరఖాస్తులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) తరపున స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. మొదటి సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌కు సంబంధించిన అడ్మిట్ కార్డులను పరీక్షలకు మూడు రోజుల ముందు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించనున్నారు. మొదటి సెషన్ పరీక్షలు ముగి సిన అనంతరం ఫిబ్రవరి 12న ఫలితాలను విడు దల చేయనున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షలను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నందున.. 13 భాషల్లో నిర్వహించనున్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మల యాళం, మరాఠీ, ఒడిశా, పంజాబీ, తమిళ్, ఉర్దూభాషల్లో పరీక్షలను నిర్వహించనున్నారు. ఇక జేఈఈ మెయిన్-2024 రెండో సెషన్‌కు సంబంధించిన దరఖాస్తులను ఫిబ్రవరి 2 నుంచి మార్చి 2 వరకు స్వీకరించనున్నారు. ఇక రెండో సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. ఫలితాలను ఏప్రిల్25న విడుదల చేయనున్నారు.

# ఇందిర కాళీమాత ఆమెను విమర్శించడం తగదు

## పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హానుమంతరావు

**హైదరాబాద్.నవంబర్ 28,ప్రభాతవార్త:** స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీని మాజీ ప్రధాని వాజ్ పాయి కాళీమాతతో పోల్చాడు అలాంటి ఇందిరను విమర్శించడం కెసిఆర్‌కు తగదు అని పిసిసి మాజీ అధ్యక్షుడు హన్మంతరావు అన్నారు. మం గళవారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లా డుతూ ప్రజల్లో మార్పు వచ్చింది కాంగ్రెస్ అధికా రంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. భారత్ జోడో యాత్ర తరువాత దేశంలో అనే రాజకీ యమార్పులు జరిగాయని అన్నారు. దీక్షాదివస్ చేయడంలో అర్థంలేదని కొట్టివేశారు. కెసిఆర్ 2009లో చేసింది నిజమైన దీక్షనా నాకు అనుమానంగా వుంది,అది దొంగ దీక్షాదివాస్ కాంగ్రెస్ 41 మంది ఎమ్మెల్యేలు లేఖ రాయడంతో సోనియాగాంధీ స్పందించింది నిజానికి తెలం గాణ కోసం పోరాటం చేసింది కాంగ్రెస్ మాత్రమే అని పిసిసి మాజీ అధ్యక్షుడు హానుమంతరావు చరిత్ర చెప్పారు. కెసిఆర్‌కు ఏమైనా అయితే పెట్రోల్ పోసుకొని చస్తామని హరీష్‌రావు చెప్పాడు అక్కడ వంద పెట్రోల్ డబ్బాలు ఉన్నా యి కానీ ఒక్క అగ్గిపెట్ట లేదు అని అవహేళన చేశారు. సాయుధ ధళాల ప్రత్యేక చట్టం పై ఇరోమ్ షర్మిల 13 సంవత్సరాలు దీక్ష చేసింది ఆమెకు ఏం కాలేదు. ఓట్ల కోసం చావు నోట్లో తలపెట్టి అని అంటున్నావ్ 13ఏళ్ళు షర్మిల ఉపవాసం ఉండి చావలేదు నీవు పదిరోజులకే చస్తావా అని ప్రశ్నించారు. కెసిఆర్ దీక్షప్రారం భించిన రోజును దీక్షాదివస్ చేస్తే డిసెంబర్9న సోనియాగాంధీ పుట్టినరోజున తెలంగాణ ప్రక టించిన రోజును ఎంతఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు.

రోశయ్య సిఎంగా ఉన్నపుడు కెసిఆర్ దీక్షచేస్తే వెళ్ళినాను ఆయన అహ్మద్ పటేల్‌తో ప్రకటన చేయించు దీక్ష విరమిస్తా అని ప్రాధేయపడ్డారు. కెసిఆర్‌ది దొంగదీక్ష అని ఆయన వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో మరో ఆధ్యాత్మికధామం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, శ్రీ అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమారామలింగేశ్వరస్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), నవంబరు 28 ప్రభాతవార్త :** భారతదేశంలో వివిధ ప్రాంతాల్లో కొలువైవున్న ఒక్కొక్క అష్టాదశ శక్తిపీఠాలను సిద్ధిపేట జిల్లా కొండపాకలోని వందెకరాల ఆనందనిలయం ప్రాగణంలో ఐదెకరాల్లో ఆవరణలో అన్ని అష్టాదశ శక్తిపీఠాలను పర్వదినం కార్తీకపౌర్ణమి సోమవారం 27న ఉదయం 5.11గంటలకు శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు (జగద్గురువులు) శ్రీ అభినవోద్దండ విద్యాశంకరభారతి మహా స్వామి, శ్రీ గురుమదనానంద సరస్వతీ పీఠాధీశ్వరులు శ్రీ మాధవానంద సరస్వతీస్వామివార్ల కరకమలము చేత వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రీయంగా యంత్ర, విగ్రహ, ప్రాణ ప్రతిష్ఠలు, శిఖర ప్రతిష్ఠ, కళాన్యాసములు, షోడశ తత్వన్యాసములు, పూర్ణాహుతి, కుంభాభిషేక ములు కన్నులపండువగా నిర్వింహినట్లు, అమ్మవార్ల శక్తిపీఠాలన్నింటిని ఇకమీదట ఒకేచోట వ్యయప్రయాసలకు గురికాకుండా భక్తిశ్రద్ధలతో దర్శించుకొనే విధంగా తెలంగాణలో మరో ఆధ్యాత్మికధామం నెలకొల్పబడిందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, శ్రీ అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమారామలింగేశ్వరస్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. కె.వి.రమణాచారి ఈరోజు రెడ్ హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాకు వివరించారు. ఈ దేశాలయాల ప్రతిష్ఠా మహోత్సవం 25శనివారం ఉదయం 8.45 నుండి వరుణా యనం, గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవవా చనం, పంచగవ్యప్రాశన, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, నవగ్రహ, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది దేవతల ఆవాహనం, కలశస్థాపనలు, వేదపారాయణం, మూలమంత్ర జపాలు, చండీపారా యణం తదితర పూజాకార్యక్రమాలు; 26 ఉదయం 8నుండి వేదపారాయణం, అష్టాదశ శక్తిపీఠముల, అనుష్ఠానములు, గణపతి, మంటప దేవతాహోమములు, మహాస్నపనము తదితర పూజాదికార్యక్రమాలు నిర్వహించినట్లు, 27 సోమవారం ఉదయం 4నుండి ప్రాతఃకాలపూజలు, గర్త సంస్కారం, బీజన్యాసము, రత్నన్యాసము,



అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్ఠాది పూజలు నిర్వహిస్తున్న శ్రీవిద్యాశంకరభారతి మహాస్వామి, శ్రీసరస్వతీస్వామి, కె.వి.రమణాచారి దంపతులు, వేదపండితులు

ధాతున్యాసము నిర్వహించబడినాంతరం 5.11 గంటలకు ప్రధాన యంత్ర, విగ్రహ, ప్రాణ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాదికార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లురమణాచారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆనందనిలయం ట్రస్ట్ ఛైర్మన్ లత రమణ, సిద్ధిపేట పోలీస్ కమిషనర్ శ్వేత పాల్గొన్నారు.

# ఏజన్సీలో మావోయిస్టుల అలజడి

## పూసుగుప్పలో లారీ దగ్ధం

## ఎన్నికల వేల ఉలికిపాటు

**చర్ల ప్రభాతవార్త:** ఎన్నికల వేళ ఏజన్సీ ప్రాంతంలో మావోయిస్టుల అలజడి సృష్టించారు. మంగళవారం సాయంత్రం చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో చర్ల పూసుగుప్ప ప్రధాన రహదారిపై లారీని తగలబెట్టారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దాన్యం సీజన్ కావడంతో చర్లకు చెందిన ఓ వ్యాపారి ఆ ప్రాంతంలో ధాన్యాన్ని కొనుగోలు చేసారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీలో లోడ్ చేసి పూసుగప్ప నుండి చర్ల తరలిస్తుండగా మార్గం మధ్యలో సాయుధ మావోయిస్టులు లారీని అడ్డగించారు. డ్రైవర్‌ను లారీలోడ్ చేసిన ముఠా సభ్యులను క్రిందకు దింపి లారీ ఎవరిది.. ధాన్యం ఎవరు కొనుగోలు చేసారు,ఎక్కడికి వెళ్తుంది అని ఆరా తీసారు. అనంతరం లారీలో ఉన్న ధాన్యాన్ని క్రిందకు దింపాలని ముఠా సభ్యులకు హుకుం జారీ చేసారు. భయంతో ముఠా



సభ్యులు హుటాహుటిన లారీలో ఉన్న ధాన్యాన్ని క్రిందకు దింపి అటుగా ఎవరూ రాకుండా ప్రధాన రహదారిపై అడ్డుగా ఉంచారు. లారీ కింద మొద్దులు పేర్చి డ్రైవర్‌ను డీజిల్ ట్యాంక్ లోంచి డీజిల్ తియ్యాలని సూచించడంతో డ్రైవర్(ముఠా సభ్యుడు) ఓనర్ తిడతాడని చెప్పడంతో ఆయనకు దేహశుద్ధి చేసి డీజిల్ తీసి గన్‌తో షూట్ చేసి మరి లారీని తగలబెట్టినట్లు తెలిసింది. ఈ ఘటనలో సుమారు 15 మంది వరకు సాయుధ మావోయిస్టులు పాల్గొన్నట్లు సమాచారం. తాజా ఘటనతో పోలీసులు అప్రమత్తం అయ్యారు.

# సుప్రీంకోర్టులో మంత్రి మల్లారెడ్డికి ఊరట

## ఎన్నికల్లో పోటి చేయకుండా నిలువరించాలని దాఖలైన పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, నవంబరు 28 , ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి మల్లారెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. బిఆర్ఎస్‌పార్టీ తరఫున మేడ్చల్ నుంచి శాసనసభ స్థానానికి పోటి చేస్తున్న మల్లారెడ్డి తన విద్యార్హతల కు సంబంధించి తప్పుడు సమాచారం ఇచ్చినందున ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. హైదరాబాద్‌కు చెందిన ఆంజనేయరెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. మల్లారెడ్డి ఎన్నికల అధికారులకు మూడు వేర్వేరు అఫిడవిట్లు దాఖలు చేసి విద్యార్హతలను వేర్వే రుగా చూపించారని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. ఈ విషయం రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకు పోయినప్పటికీ పట్టించుకోలేదని విన్నవించారు. మల్లారెడ్డి తరఫున న్యాయవాదులు నిరంజన్ రెడ్డి, అల్లంకి రమేష్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం ఎన్నికల ప్రక్రియ మొదలైన ప్రస్తుత దశలో జోక్యం చేసుకోలేమని పిటిషన్ కొట్టివేసింది. పిటిషన్ దాఖలు చేసే అర్హత పిటిషనర్‌కు లేదని ధర్మాసనం పేర్కొంది.

# ఆర్టీసి టిఎంయుతో అశ్వత్థామరెడ్డికి సంబంధం లేదు

## ఆర్టీసి టిఎంయు ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి

**హైదరాబాద్,నవంబరు 28 ప్రభాతవార్త:** ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్‌కు అశ్వద్థామ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి స్పష్టం చేశారు. యూనియన్ నాయకులు, కార్యకర్తలు ఏకమొత్తంగా వెలివేసినా కూడా మరోసారి ఆర్టీస కార్మికులను తాకట్టుపెట్టి కాంగ్రెస్ పార్టీని మో సగించి లబ్దిపొందాలని చూడడం సిగ్గుచేటన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో ఆయన విలేక రులతో మాట్లాడారు. ఈ సమయంలో ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాది, నేనే నాయకుడిని అంటూ చెప్పడంలో గల అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నుంచి లబ్దిపొందాలని చూస్తున్నాడే తప్ప నిజంగా ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో చిత్తశుద్దిలేదని అన్నారు. అశ్వద్ధామరెడ్డికి కార్మికులపై ఎలాంటి ప్రేమ లేదని, బిజెపిలో చేరి ఇచ్చిన సీటును అమ్మకానికి పెట్టి లబ్దిపొందారని, ఆలోగా కాంగ్రెస్ నుంచి లబ్దిపొందాలని కుట్రలు పన్నాడని, కుట్రలు, కుతంత్రాలతో రాజకీయాలు చేయడం ఆయనకు అలవాటుగా మారిందని అన్నారు.

అశ్వద్ధాతమరెడ్డి లాంటి అవినీతి, అక్ర మార్కులవల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టమే కాని లాభం లేదని,ఇదిగుర్తించాలన్నారు. కేవ లం థామస్‌రెడ్డి, కమలాకర్‌గౌడ్, ఏఆర్. రెడ్డిల నాయకత్వంలో నడుస్తున్నదే అలసలైన తెలంగాణ ఆర్టీసి మజ్దూర్ యూనియన్ అని అన్నారు.

# 96 ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్28:** రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ప్రచార గడువు చివరి నిమిషం వరకు హోరెత్తించాయి. గత కొన్ని రోజులుగా బిజెపి, కాంగ్రెస్ అగ్రనేతలంతా తెలంగాణలోనే మకాం వేసి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో బిఆర్ఎస్, కర్ణాటక ఎన్నికల్లో గెలిచి... మంచి జోష్ మీదున్న కాంగ్రెస్ తెలంగాణలో కూడా ఎలాగైనా అధికారం హస్తగతం చేసుకోవాలని ఆరు గ్యారంటీలతో ప్రచారం నిర్వహించింది. మరోవైపు అధికారమే లక్ష్యంగా... బీసీ ముఖ్యమంత్రి నినాదంతో బిజెపి అగ్రనేతలంతా ఎన్నికల ప్రచారంలో హోరెత్తించారు. ఎన్నికల షెడ్యూల్ రాక ముందు నుంచే బిఆర్ఎస్ ప్రచారంలో దూకుడుగా వ్యవహరించింది. ఆ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావులు రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేశారు. సిఎం కెసిఆర్ అక్టోబర్ 15న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన అనంతరం అదే రోజు హుస్నాబాద్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. అప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. రోజుకు రెండు, మూడు, నాలుగు చోట్ల జరిగిన ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొన్న కెసిఆర్ మొత్తం 96 బహిరంగ సభల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 25న జిహెచ్ఎంసీ ప్రాంతానికి సంబంధించి పరేడ్ గ్రౌండ్స్‌లో జరగాల్సిన సభ జరగలేదు. హైద రాబాద్ జిల్లాకు చెందిన 15 నియోజకవర్గాలు, ఉమ్మడి,రంగారెడ్డి జిల్లాకు చెందిన ఏడు నియోజకవర్గాల్లో కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభలు జరగలేదు. మంత్రి కెటిఆర్ 60 రోజులు ప్రచారంలో పాల్గొన్నారు. 30 పబ్లిక్ మీటింగ్‌లు, 70 రోడ్‌షోలు, 30కి పైగా ప్రత్యేక ఇంట ర్వ్యూలు, 150కి పైగా టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహించి పార్టీ క్యాడర్‌లో జోష్ నింపారు. ఎన్నికల ప్రచారం ముగింపు రోజు సిఎం కెసిఆర్ గజ్వేల్ సభలో పాల్గొన్నారు.

**కెటిఆర్ 60 రోజులు,30 పబ్లిక్ మీటింగ్‌లు, 70 రోడ్‌షోలు**

**రాహుల్ 23, ప్రియాంక 26 సభలు, రేవంత్ 55 సభలు**

**ప్రధాని నరేంద్ర మోడీ 5 రోజులు, 8 సభలు, 1 రోడ్‌షో**

**కేంద్ర మంత్రి అమిత్‌షా 8 రోజులు, 17సభలు, 7రోడ్‌షోలు**

అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించింది. ఆ పార్టీ నేతలు కూడా ప్రచారంలో మరింత దూకుడుగా వ్యవహరించారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్రంలో మొత్తం 10 సభల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ 23 సభల్లో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ 26 సభల్లో, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 55 సభల్లో,కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 3 సభల్లో,డిప్యూటీ సిఎం డికె శివకుమార్ 10 సభల్లో చత్తీస్‌గఢ్‌సిఎం భూపేష్ భఘేల్ 4 సభల్లో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావుకు మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో రాహుల్‌గాంధీ,ప్రియాంకగాంధీ, రాజస్తాన్ సిఎం అశోక్ గహ్లోట్,టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి,ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ...తెలంగాణ ఎన్నికల ప్రచారంలో ప్రత్యక్షంగా పాల్గొనకుండా రాష్ట్ర ప్రజలకు సందేశం పంపించారు. 'దొరల తెలంగాణను ప్రజల తెలంగాణగా మార్చుకుందాం, తెలంగాణ ప్రజల స్వప్నాలు సాకారం కావాలి. ఈసారి మీరంతా సర్వశక్తులు ఒడ్డి మార్పు తీసుకురావడానికి కృషి చేయండి,మార్పు కావాలి. కాంగ్రెస్ రావాలి' అని పిలుపునిచ్చారు. గులాబీతోటలో కమల వికాసమే లక్ష్యంగా పెట్టుకున్న బిజెపి ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ప్రచారాన్ని ముమ్మరం చేసింది. జాతీయ నాయకత్వాన్ని ప్రచారంలోకి దింపింది. కర్ణాటక ఎన్నికల్లో ఓటమి చవిచూసిన అగ్ర నాయకత్వం తెలంగాణపై దృష్టి కేంద్రీకరించి వ్యూహాత్మకంగా ప్రచారం నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,అమిత్‌షా, జేపీ నడ్డాతో పాటు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ,నిర్మలా సీతారామన్,పీయూష్ గోయల్, అనురాగ్ సింగ్ ఠాకూర్, సాధ్వీ నిరంజన్ జ్యోతి, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులైన యుపీ సిఎం యోగి ఆదిత్యనాథ్,గోవా సిఎం ప్రమోద్ సావంత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, అస్సాం ముఖ్యమంత్రి హిమంత విశ్వశర్మ పలు అసెంబ్లీ నియోజకవర్గాలలో బిజెపి అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే కాషాయ పార్టీ పాలమూరు నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. ఈ సభకు ముఖ్య అతిధిగా దేశ ప్రధాని మోడీ హాజరై పలు కీలక హామీలు ఇవ్వడంతో పాటు బిఆర్ఎస్ సర్కార్ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మొత్తం ఐదు రోజులు 8 సభలు,ఒక రోడ్‌షోలో పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బీసీ ఆత్మగౌరవ సభ,పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన మాదిగ ఉప కులాల విశ్వరూప మహాసభ,కామారెడ్డి, మహేశ్వరం, తూప్రాన్, నిర్మల్, మహబూబాబాద్, కరీంనగర్‌లో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభ, హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచి కాచిగూడ వీర్ సావర్కర్ విగ్రహం వరకు నిర్వహించిన రోడ్‌షోలో మోదీ పాల్గొని పార్టీ క్యాడర్‌లో జోష్ నింపారు. కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా తెలంగాణలో 8 రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొని 17 సభలు, 7 రోడ్‌షోలలో ప్రసంగించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఐదు రోజులు, 8 సభలు, 3 రోడ్ షోలలో పాల్గొన్నారు.

# భారత్‌పై ఆసీస్ ఘనవిజయం

## ఐదు వికెట్ల తేడాతో మూడో మ్యాచ్ కైవసం

**గువాహాతి:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరిగిన మూడో టి20 మ్యాచ్‌లో ఆసీస్ జట్టు విజయం సాధించింది. 20 ఓవర్ల మానయచ్‌లో ఐదు వికెట్ల నష్టానికి 225 పరుగులుచేసింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత జట్టు మూడు వికెట్ల నష్టానికి 222 పరుగులు చేయడంతో ఆస్ట్రేలియా జట్టు ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆసీస్‌జట్టులో గ్లెన్ మ్యాక్స్‌వెల్ 104 పరుగులుచేసి రికార్డుసాధించాడు. అలాగే మ్యాథ్యూవేడ్ 28పరుగులుచేసి కొంతమేర జట్టును రక్షించారు.ఇక తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ జట్టులోని యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ చెలరేగిపోయాడు. ఆసీస్‌జట్టు భారత్‌ను వన్డేప్రపంచకప్ ఫైనల్‌ల్లో ఓడించిందన్న కోపంలో ఉన్నాడేమోకానీ కంగారూ బౌలర్లకు చుక్కలు చూపించాడు. సెంచరీతో చితక్కొట్టాడు. 57 బంతుల్లోనే 123 పరుగులుచేసాడు. అందులో ఏడు సిక్సులు, 13 ఫోర్లు ఉన్నాయి. దీనితోనే భారత్ 3వికెట్ల నష్టానికి 222 పరుగులుచేసింది. కాగా ఈ మ్యాచ్‌లో చివరివరకూ కట్టడిచేసినప్పటికీ ఆసీస్‌కు చివరి రెండు బంతులే కీలకం అయ్యాయి. చిట్టచివరి బంతికి ఆసీస్ మొత్తం 225 పరుగులుచేసి విజయాన్ని నమోదుచేసింది. చివరి ఓవర్‌లో ఆసీస్‌కు 21 పరుగులు అవసరం అయ్యాయి.గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ప్రసిద్‌కృష్ణ బౌలింగ్‌లో చుక్కలుచూపించాడు. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో భారత్ ఇప్పటివరకూ 2-1స్కోరుతోనే నడుస్తోంది. కాగా ఈ మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్లు వీర విహారంచేసారు. 48 బంతుల్లోనే మ్యాక్స్‌వెల్ 104 పరుగులుచేసి నాటౌట్ గానిలిచాడు. ట్రావిస్ హెడ్ 18 బంతుల్లో 35 పరుగులుచేస్తే మాథ్యూవేడ్ 16 బంతుల్లో 28 పరుగులు చేసాడు. టీమిండియా బౌలర్లలో రవిబిష్ణోయ్ రెండు వికెట్లు తీస్తే అక్షర్‌పటేల్, ఆవేశ్‌ఖాన్, అర్షదీప్ సింగ్‌లు తలొక వికెట్ తీసారు. ఆరంభంలోనే అదిరిపోయే లక్ ఆసీస్‌జట్టు సొంతం చేసుకుంది. ప్రపంచకప్ ఫైనల్ హీరో ట్రావిస్ హెడ్‌కూడా ఈమ్యాచ్‌లో రెచ్చిపోయాడు.



# కెసిఆర్ హ్యాట్రిక్ పక్కా

## కాంగ్రెస్ చెత్త బుట్టలో విసిరేసిన పార్టీ

## కర్ణాటక డబ్బు సంచులతో ఓట్ల వేట

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 28, ప్రభాతవార్త:** వందల సభలు..రోడ్ షోలు..హాల్ మీటింగ్‌ల్లో కోట్లాది మందిని నేరుగా కలుసుకుని, వాళ్ల మనసులు తెలుసుకున్నామని ఎక్కడ చూసిన ఊత్సాహంతో జనం నీరాజనం పట్టారని దీంతో గులాభీ ప్రభంజనం ఖాయమైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కెటిఆర్ ఎన్నికల రోడ్ షో నిర్వహించి తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా బాసర నుంచి భద్రాచలం వరకు ప్రజలు వెల్లువలా తరలివచ్చారని తెలిపారు. ప్రజల్లో ఒక పాజిటివ్ వైబ్రేషన్ కనిపించిందని ముచ్చటగా మూడోసారి గెలుపుఖాయమని కెసిఆర్ హ్యాట్రిక్ కొడుతున్నారని తెలిపారు.

## ఇందిరమ్మ రాజ్యం వస్తే ఆకలిచావులే

≫ వ్యవసాయంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు అందిస్తుంటే రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందనడం రైతులను అవమానపరిచినట్లే అన్నారు. 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు పలు ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని, అప్పుడు చేయని పనులు ఇప్పుడు ఏమి చేస్తారన్నారు. ప్రస్తుతం 75 సంవత్సరాలు ఉన్న నేను తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాలు, మతాలు అనే పిచ్చి ఆలోచన లేకుండా అందరిని ఆర్థికంగా ఎదిగేందుకే కృషి చేస్తున్నానన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండి రాష్ట్రానికి పైసా సహాయం చేయలేదని, అలాంటి వారికి ఓటు ఎందుకు వేయాలన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండి అన్ని రాష్ట్రాల్లో కలిపి 150 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒక్క కాలేజీ కూడా ఇవ్వలేదని, నేను స్వతాహగా పది సంవత్సరాలలో జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. నవోదయ పాఠశాలను ఇచ్చే బాధ్యత కేంద్రానిదే అయినప్పటికీ ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వలేదని, రాష్ట్రంలో 1019 గురుకుల పాఠశాలలు, మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. రైతుబంధు పుట్టించింది కెసిఆర్ అని, రైతుబంధు కావాలా వద్దా అని ప్రజలను నేరుగా అడిగారు. ప్రజలంతా హర్ష ధ్వానాలతో రైతుబంధు ఉండాలని చెప్పి చేతులు లేపి కెసిఆర్‌కు మద్దతు పలికారు. గజ్వేల్ నుండి మరోసారి అవకాశం ఇస్తే గజ్వేల్ తలరాత మార్చే బాధ్యత నాదేనని సిఎం కెసిఆర్ కరాకండిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు కేశవరావు, బండ ప్రకాష్, ఎమ్మెల్సీలు డాక్టర్ యాదవరెడ్డి, మధుసూదనాచారి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, భూంరెడ్డి, ఎలక్షన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బిఆర్ఎస్‌ను ఓడిస్తామంటున్నారు

## జాగోతెలంగాణ బసుయాత్ర విజయవంతం

## రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి

**హైదరాబాద్,నవంబర్ 28,ప్రభాతవార్త:** జాగో తెలంగాణ బస్సుయాత్ర విజయంతంగా పూర్తయిందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 29జిల్లాల్లో పర్యటించి 198 మీటింగ్‌లు పెట్టామన్నారు. సిఎం కెసిఆర్ శిష్యులు కొందరు తమ బస్సు యాత్రను ఆపేందుకు ప్రయత్నించారని అయినప్పటికీ విజయవంతంగా పూర్తిచేశామన్నారు. బిఆర్ఎస్ నాయకులు భూదందాలు, ఇసుక మాఫియా, ప్రాజెక్టుల కమిషన్లను ప్రజలు గుర్తుపెట్టుకుని ఈఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడిస్తామని చెబుతున్నారన్నారు. ఈమేరకు మంగళవారం జోగో (మేలుకో )తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బస్సు యాత్ర ముగింపు సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. దీనికి వ్యవస్థాపకులు జస్టిస్ చంద్రకుమార్‌తోపాటు పలువురు ప్రొఫెసర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ జాగో తెలంగాణ బస్సుయాత్ర సందర్భంగా ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. దేశసమగ్రతకు మతకల్లోలలాలు మంచివి కావని దేశాభివృద్ధికి హిందువు, ముస్లింలు ఐక్యత ఎంతో అవసరమన్నారు. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటేనని ఈడీ,సిబిఐ అధికారులు ఎంఐఎం నేతలపై విచారణ జరపరన్నారు. దేశంలోని నేరస్తులను బిజెపి ప్రభుత్వం సత్ప్రవర్తన కింద జైలునుంచి విడుదల చేస్తుందన్నారు. బిజెపిలో వివేక్ వెంకటస్వామి ఉన్నన్నిరోజులూ మంచోడన్న నాయకులు ఆయన పార్టీ మారగానే ఐటీ దాడులు చేపిస్తున్నారని ఆరోపించారు.




# పాలేరులో పాగా వేసేదెవరో?

**ఖమ్మం రూరల్- ప్రభాతవార్త**

యావత్ తెలంగాణాలో పాలేరు నియోజకవర్గం ప్రత్యేక ఆకర్షణగా మారింది. పాలేరు సీటు కోసం అటు షర్మిల, ఇటు సీపీఎం పోటీ పడగా చివరకు కాంగ్రెస్ పార్టీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని



రంగంలోకి దింపింది. బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పోటీ చేస్తుండగా సీపీఎం సైతం ఒంటరి పోరుకు సిద్ధమైంది. పాలేరు ఎన్నికలు ఎంత ప్రతిష్టాత్మకంగా మారాయో కోట్ల కొద్దీ పట్టుబడుతున్న నోట్ల కట్టలు చెప్పకనే చెబుతున్నాయి. పాలేరు నుండి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న


> ప్రతిష్టాత్మకంగా పాలేరు రాజకీయం
> చేసిన సేవలపైనే కందాళ ఆశలు
> ఓటు బ్యాంకునే నమ్ముకున్న పొంగులేటి
> మేము సైతం అంటున్న సిపిఎం
> ప్రచారం ముగియడంతో పంపకాలపై దృష్టి
> పాలేరు పల్లెల్లో పచ్చనోట్ల జాతర

పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ఆర్థికంగా స్థితిమంతులు కావడంతో ఈ ఎన్నిక పార్టీల నడుమ అన్నట్లుగా కాకుండా వ్యక్తుల మధ్య ఎన్నికగా మారిపోయింది. ఇద్దరు అభ్యర్థులు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విస్తృత ప్రచారం నిర్వహించారు. సిట్టింగ్ శాసనసభ్యులుగా ఉన్న కందాళ ఉపేందర్‌రెడ్డికి ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగత సహాయాలు చేయడం ద్వారా కూడా స్థానిక ప్రజల మన్ననలు అందుకున్నారు. ఈ నేపథ్యంలో తాను చేసిన సేవలను నమ్ముకొని కందాళ ప్రజల్లోకి వెళుతుండగా, కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాత్రం పాలేరులో బలంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకుపైనే భారీ ఆశలు పెట్టుకున్నారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులతో ప్రచారం నిర్వహించారు. పాలేరు అభ్యర్థిగా పొంగులేటిని అధిష్టానం ఆలస్యంగా ప్రకటించడం, ఆయనకు వేరే నియోజకవర్గాల బాధ్యత కూడా ఉండడంతో కొద్ది రోజులు మాత్రమే ప్రచారానికి ఆయనకు అవకాశం లభించింది. పొంగులేటి రోడ్‌షోలు, సమ్మేళనాలకు మాత్రమే పరిమితం కాగా ఆయన సోదరుడు, కుమారుడు, ఆయన సతీమణి పల్లెల్లో విస్తృతంగా శ్రీనివాసరెడ్డి తరుపున ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు, ఆ పార్టీ ప్రకటించిన గ్యారంటీ కార్డులు, సొంత ఇమేజ్ పొంగులేటికి కలిసొచ్చే అంశాలు కాగా, ఏపీ సీఎం జగన్‌తో ఉన్న సన్నిహిత సంబంధాల రీత్యా కమ్మ సామాజిక వర్గం కొంత దూరంగా ఉన్నట్లు కనబడుతుంది. మరో వైపు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా రామసహాయం మాధవీరెడ్డి పోటీ చేయగా అధిష్టానం ఆమెపై బహిష్కరణ వేటు వేసింది. కొద్దో గొప్పో ఆమె ప్రభావం కూడా పొంగులేటిపై పడనుంది.

| కులాల వారీగా ప్రస్తుత ఓటర్లు | |
|---|---|
| బీసీలు | 66,000 |
| ఎస్సీలు | 46,000 |
| ఎస్టీ బంజారా | 38,000 |
| అగ్రవర్ణాలు | 31,000 |
| ముస్లింలు | 9,300 |
| ఇతర వర్గాలు | 45,987 |
| **2018 ఎన్నికల్లో** | |
| కందాల ఉపేందర్‌రెడ్డి (కాంగ్రెస్) | 89,407 |
| తుమ్మల నాగేశ్వరరావు (బిఆర్ఎస్) | 81,738 |
| బత్తుల హైమావతి (సిపిఎం) | 6,769 |



మరో వైపు కందాళకు స్థానికుడు అన్న సానుకూలతతో పాటు ఏ కష్టంతో వెళ్లినా తక్షణమే స్పందిస్తారన్న పేరున్నప్పటికీ ఆయన ఐదేళ్ల పదవీకాలంలో ప్రధాన అనుచరులుగా ఉన్న కొందరు నేతల వైఖరి ఆయనకు ఇబ్బందిగా మారింది. ఆయా మండలాల్లో వారిపై ఉన్న వ్యతిరేకత కందాళపై పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో ఇటు కందాళ, అటు పొంగులేటి గెలుపు తమదంటే తమదని ప్రకటిస్తున్నప్పటికీ ఓటర్ల నాడి అర్థం కాకపోవడంతో ఇరు శిబిరాల్లోనూ ఒకింత ఆందోళన కనిపిస్తూనే ఉంది. అదలా ఉండగా బీఆర్ఎస్, కాంగ్రెస్‌లతో పొత్తులు విఫలమై ఆఖరి నిమిషంలో సీపీఎం పోటీకి సిద్ధపడగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాలేరు అభ్యర్థిగా రంగంలోకి దిగారు. పాలేరులో ఒంటరిగా గెలిచే పరిస్థితి ప్రస్తుతం ఆ పార్టీకి లేనప్పటికీ రాష్ట్ర కార్యదర్శి హోదాలో ఉన్న తమ్మినేని ఇక్కడ పోటీ చేస్తుండటం అందరినీ





ఆలోచనలో పడవేసింది. ఈ నేపథ్యంలో సీపీఎంకు పడబోయే ఓట్లు బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల్లో ఎవరికి నష్టం చేస్తాయన్నది ఫలితాలతోనే తేలనుంది. కాగా పాలేరులో పాగా వేయడానికి గాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు విజయం కోసం అన్ని అవకాశాలను వినియోగించుకుంటున్నారు. చివరి నిమిషంలో భారీగా పంపకాలకు సిద్ధపడ్డరనడానికి పాలేరులో పట్టుబడుతున్న డబ్బు సంచులే ప్రధాన సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

## త్రిముఖం కాదు.. చతుర్ముఖ పోటీ

**ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**

> రేసులో ఉన్నట్టు నిరూపించుకున్న సంజీవ్ రెడ్డి
> నామినేషన్ వేసిన తీరుతో స్పష్టం చేసిన నేత
> ఒసి-బిసి-మైనార్టీ కాంబినేషన్
> దళిత, గిరిజన నేతల మద్దతు సైతం
> రెడ్డి కమ్యూనిటీలో ఓ వర్గం మద్దతు
> ఆయన వెంటే 'కట్టర్ కాంగ్రెస్
> గెలిస్తే 'హస్తం గూటికే?
> మారుతున్న రాజకీయ పరిణామాలు


నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ఆదిలాబాద్ నియోజక వర్గ రాజకీయం ఒక్కసారిగా మారింది. ఇప్పటి వరకు సెగ్మెంట్‌లో త్రిముఖ పోటీ నెలకొందనే చర్చ ఉండగా, కాంగ్రెస్ రెబల్, ఇండిపెండెంట్ అభ్యర్థి సంజీవ్ రెడ్డి నామినేషన్ వేసిన తీరు చూస్తుంటే.. చతుర్ముఖపోటీ తప్పదన్నట్లు పరిస్థితి మారింది. సంజీవ్‌రెడ్డి వెంట ఇటీవల పార్టీకి రిజైన్ చేస్తున్నట్లు ప్రకటించిన మాజీ డీసీసీ ప్రెసిడెంట్ సాజిత్‌ఖాన్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత కనిపించడం ఇండిపెండెంట్‌కు మరింత బలాన్నిచ్చింది. 'ఓసీ-బీసీ-మైనార్టీ కాంబినేషన్‌తోపాటు ఆయనకు రెడ్డి కమ్యూనిటీలోని ఒక వర్గం మద్దతు ఉన్నట్లు తెలుస్తున్నది. మరోవైపు దళిత, గిరిజన నేతలు సైతం సపోర్ట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఆయన గెలిస్తే హస్తం గూటికే చేరుతారనే చర్చ నడుస్తుండగా, 'కట్టర్ కాంగ్రెస్ నేతలు ఆయన ర్యాలీలో కనిపించడం దీనికి బలాన్ని చేకూర్చుస్తున్నది. మాజీ మంత్రి దివంగత రామచంద్రారెడ్డికి ఉన్న మంచిపేరు సంజీవ్ రెడ్డిని విజయ తీరాలను చేరుస్తుందని 'ట్రిపుల్-ఎస్' త్రయం భావిస్తున్నది. ఇప్పటి వరకు బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి జోగురామన్న, బీజేపీ నుంచి బరిలో ఉన్న పాయల్ శంకర్, కాంగ్రెస్ తరఫున టికెట్ సంపాదించిన ఎన్ఆర్ఐ కంది శ్రీనివాస్ రెడ్డి మధ్యే ప్రధాన పోటీ ఉన్నట్లు కనిపించింది. అయితే కాంగ్రెస్ రెబల్‌గా నామినేషన్ వేస్తామని గతంలోనే ప్రకటించిన సంజీవ్ రెడ్డి.. అంతగా ప్రభావం చూపే అవకాశాలు లేవేమోనని అందరూ భావించారు. అయితే ఆయన సుమారు పదివేల మందితో భారీ ర్యాలీ నిర్వహించిన నామినేషన్ దాఖలు చేయడాన్ని చూస్తుంటే, పోటీపై సీరియస్‌గా ఉన్నట్లు కనిపిస్తున్నారు. మరోవైపు సంజీవ్ రెడ్డి బరిలో ఉండడంతో ఈ ముగ్గురిలో ఎక్కువగా నష్టపోయేదెవరనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో మొదలైంది. సంజీవ్ రెడ్డి కమ్యూనిటీలోని ఓ వర్గం ఇంటర్నల్‌గా సపోర్ట్ చేస్తుందనే ప్రచారం జరుగుతుండగా, ఇది కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస్ రెడ్డి ఓటు బ్యాంకుపై ప్రభావం చూపుతున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా దశాబ్దాలుగా హస్తం పార్టీలో ఉన్న కట్టర్ కాంగ్రెస్ కార్యకర్తలు సైతం సంజీవ్ రెడ్డికి ఓపెన్‌గా సపోర్ట్ చేస్తున్నారు. ఇది కాంగ్రెస్ ఓటు బ్యాంకును దెబ్బతీసే ప్రమాదమున్నది. అంతేకాకుండా మాజీ మంత్రి సీ రామచంద్రారెడ్డి పేరుతో కాంగ్రెస్‌కు ప్రతిసారి పడే ఓట్లు ఈ సారి సంజీవ్ రెడ్డివైపు డైవర్ట్ అయ్యే అవకాశాలున్నాయి. సాజీద్ ఖాన్.. మైనార్టీ ఓట్లను లాగే అవకాశాలున్నందున ఆ ప్రభావం కాంగ్రెస్‌తోపాటు బీఆర్ఎస్ ఓటుబ్యాంకుపై పడే సూచనలు కనిపిస్తున్నాయి. గండ్రత్ సుజాత మున్నూరు కాపుతోపాటు కొంత బీసీ ఓటు బ్యాంకును సంజీవ్ రెడ్డి వైపు డైవర్ట్ చేయడంలో సక్సెస్ అయితే జోగురామన్న ఎక్కువగా నష్టపోయే అవకాశమున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఓటు బ్యాంకును సంజీవ్ రెడ్డి లాగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తుండగా, ఈ రాజకీయ పరిణామాలతో బీజేపీ లాభపడే ఛాన్సెస్ సైతం ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆదిలాబాద్ సెగ్మెంట్ చరిత్రను పరిశీలిస్తే, నియోజకవర్గ ప్రజలు స్వతంత్ర అభ్యర్థులను ఆదరించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. నియోజకవర్గంలో ఇప్పటి వరకు నాలుగుసార్లు ఇండిపెండెంట్లు విజయం సాధించారు. 1962లో విఠల్ రావు దేశ్ పాండే, 1978, 1985లో సీ.రామచంద్రారెడ్డి, 1983లో చిలుకూరి వామన్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అంతేకాకుండా 1972, 1994, 1999 ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన అభ్యర్థులు కూడా ఇండిపెండెంట్లే కావడం గమనార్హం. నియోజకవర్గ ప్రజలు ఇండిపెండెంట్లకు సైతం సపోర్ట్ చేసే అవకాశాలున్న నేపథ్యంలో సంజీవ్ రెడ్డి ప్రభావం చూపగలిగే అవకాశాలు సైతం ఉన్నాయని, నియోజకవర్గ ప్రజలు ఇండిపెండెంట్లకు సైతం సపోర్ట్ చేసే అవకాశాలున్న నేపథ్యంలో సంజీవ్ రెడ్డి ప్రభావం చూపగలిగే అవకాశాలు సైతం ఉన్నాయని నియోజక వర్గంలో చర్చ జరుగుతున్నది.

## ఖమ్మంలో సమ ఉజ్జీల సమరం

> కాకెక్కిన ఖమ్మం రాజకీయాలు
> సర్వశక్తులూ ఒడ్డుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్
> హ్యాట్రిక్ కోసం అజయ్.. ఓడిన చోటే గెలిచేలా తుమ్మల
> వ్యూహాలకు పదునుపెడుతున్న రాజకీయ ఉద్దండులు
> కీలకంగా మారిన టీడీపీ ఓటింగ్

**ప్రభాతవార్త ప్రతినిధి- ఖమ్మం**

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో నాలుగు పార్టీల అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ నడుమే ఉండబోతుంది. రాజకీయంగా సమ ఉజ్జీలుగా ఉన్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల నడుమపోటీ నువ్వా? నేనా? అన్నట్టుగా మారింది. అభివృద్ధే అజెండాగా ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టిన సదరు రాజకీయ ఉద్దండులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ రాజకీయాలను మరింత రసవత్తరంగా మార్చేశారు.



తొలుత అభివృద్ధి మంత్రాన్ని జపించిన అభ్యర్థులు ఆ తర్వాత తమ రాజకీయ వ్యూహాలకు పదును పెట్టడంతో పాటు పార్టీ ఫిరాయింపులకు ఉసిగొలిపారు. ఈ ఆటలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు వ్యూహాలు ఫలించి పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ కండువాలు కప్పుకోగా అప్రమత్తమైన అజయ్‌కుమార్ అంతటితో ఫుల్‌స్టాప్ పెట్టగలిగారు. ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్లతో మీడియా సమావేశం ఏర్పాటు చేయించడం ద్వారా తామంతా బీఆర్ఎస్‌లోనే కొనసాగుతామని ప్రకటన చేయించారు. ఈ నేపథ్యంలో రఘునాథపాలెం మండలంపై కన్నేసిన కాంగ్రెస్ అక్కడి స్థానిక ప్రజాప్రతినిధులను కొందరిని పార్టీలో చేర్చుకోవడం ద్వారా బీఆర్ఎస్‌కు మరో సవాల్ విసిరింది. దీంతో ఇటు ఖమ్మం నగరంలో, అటు రఘునాథపాలెంలో నేతలను కాపాడుకోవడం అజయ్‌కుమార్‌కు తలనొప్పిగా మారింది.



అయినప్పటికీ నష్టనివారణ చర్యల ద్వారా నేతలను, క్యాడర్‌ను గీతదాటకుండా కాపాడుకోగలిగిన అజయ్ కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ నేతలచేరికలను నివారించగలిగారు. ఇద్దరు నేతల నడుమ పోరు రసవత్తరంగా మారిన తరుణంలోనే జిల్లాలో పలుచోట్ల ప్రజాఆశీర్వాద సభలకు హాజరైన ముఖ్యమంత్రి కేసీఆర్ తుమ్మల టార్గెట్‌గా చేసిన వ్యాఖ్యలు రాజకీయాలను మరింత వేడెక్కించాయి.



ఓడిపోయి మూలన కూర్చున్న వాడిని తీసుకొచ్చి మంత్రిని చేస్తే తుమ్మల నాగేశ్వరరావు గుండు సున్న మిగిల్చాడని దుమ్మెత్తిపోశారు. కేసీఆర్ వ్యాఖ్యలే అదునుగా యావత్ బీఆర్ఎస్ నేతలు ఆనాటి నుండి తుమ్మల టార్గెట్‌గా విమర్శల వర్షం కురిపిస్తూ రాగా వాటిని ధీటుగా ఎదుర్కోవడంలో మాత్రం కాంగ్రెస్ నేతలు ఒకింత విఫలమయ్యారు. అదలా ఉండగా ఖమ్మంలో పోటీ నువ్వా నేనా అన్నట్లుగా ఉండగా ఓటరు నాడి తెలియక ఇరు పార్టీల అభ్యర్థుల్లోనూ కొంత ఆందోళన కనిపిస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఓటు బ్యాంకు రీత్యా జయాపజయాలు లెక్కలు కొంత మేరకు అందుతున్నా అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్దేశించగల టీడీపీ, సీపీఐ ఓట్లు ఎవరికి పడతాయన్నది అంతు చిక్కడం లేదు. పొత్తుల్లో భాగంగా సీపీఐ క్యాడర్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తుందని అందరూ భావిస్తున్నప్పటికీ ప్రచారంలో పెద్దగా ఆ పార్టీ నేతల పాత్ర కనిపించడం లేదు. మరో వైపు టీడీపీ అభిమానుల్లోనూ కొందరు తుమ్మలకు, మరి

| 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల వివరాలు | |
|---|---|
| మహిళలు | 1,67,969 |
| పురుషులు | 1,54,978 |
| ఇతరులు | 49 |
| మొత్తం ఓట్లు | 3,22,996 |
| **కులాల వారిగా ఓటర్ల వివరాలు..** | |
| బీసీలు | 70 వేలు |
| కమ్మ | 55 వేలు |
| మైనార్టీలు | 52 వేలు |
| ఎస్సీలు | 33 వేలు |
| ఎస్టీలు | 25 వేలు |
| ఇతరులు | 87వేలు |
| **2014 ఎన్నికల్లో** | |
| పువ్వాడ అజయ్‌కుమార్ (కాంగ్రెస్) | 70,465 |
| తుమ్మల నాగేశ్వరరావు (టీడీపీ) | 64,873 |
| మెజార్టీ | 5,592 |
| మొత్తం ఓట్లు | 2,64,079 |
| పోలైనవి | 1,84,478 |

కొందరు అజయ్‌కు జై కొడుతుండటంతో అసలు ఎవరి మనసులో ఏముందో అన్నది అభ్యర్థులను నిద్రకు దూరం చేస్తోంది. మరో వైపు సీపీఎం పార్టీ తరుపున ఎర్రా శ్రీకాంత్ పోటీ చేస్తుండగా ఆపార్టీ పోటీతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలి బీఆర్ఎస్ కు మేలు జరుగుతుందేమోనన్న ఆందోళన కాంగ్రెస్ శిబిరం నుండి వ్యక్తమవుతోంది.



## 2 స్థానాల గెలుపే సిపిఎం ప్రధాన లక్ష్యం

> మిగతా స్థానాల్లో సిపిఎం ఓటింగ్‌తో కాంగ్రెస్‌కే నష్టం
> కొత్తగూడెంలో గెలుపుపై సిపిఐ ఆశాభావం

**హైదరాబాద్ నవంబరు 28- ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలో సీపీఎం ఒంటరిగానే పోటీ చేసింది. కానీ సీపీఐ మాత్రం కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంది. సీపీఎం పోటీ చేస్తున్న 19 స్థానాల్లో కనీసం 2 స్థానాల్లో గెలవాలని ప్రయత్నిస్తోంది. సీపీఐ పోటీ చేసిన కొత్తగూడెంలో గెలుపుపై ఆశాభావంతో ఉంది. సీపీఎం ఎవరితో పొత్తు లేకుండానే ఎన్నికల బరిలో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో ఒంటరిగా 19స్థానాల్లో పోటీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎంపార్టీ బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేసినట్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. వాస్తవంగా ఎన్నికల్లో మొదట సీపీఐ, సీపీఎం అధికార బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవాలని భావించినా, బీఆర్ఎస్ అందుకు సహకరించకపోవడంతో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని భావించాయి. పొత్తులపై పలు దఫాలుగా చర్చలు జరిగినప్పటికీ సీపీఎం కోరిన స్థానాలను ఇవ్వడానికి కాంగ్రెస్ అంగీకరించకపోవడంతో సీపీఎం ఒంటరి గానే పోటీ చేయాలని నిర్ణయించింది. కానీ సీపీఐ మాత్రం కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని కొత్తగూడెంలో పోటీ చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ పొత్తుధర్మం పాటించకపోవడం వల్లనే పొత్తు విఫలమైందని.. పొత్తు కోసం తాము ఎన్నోమెట్లు దిగామని.. మరీ అవమానకరంగా పొత్తుల కు వెళ్లాల్సిన అవసరం లేదని రాష్ట్ర కమిటీ నిర్ణయిండంతో సీపీఎం ఒంటరిగా పోటీ చేస్తున్న ట్టు ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 24 స్థానాల్లో పోటీ చేయాలని రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్ణయించినప్పటికీ చివరిగా 19 స్థానాల్లో పోటీ చేసింది. కాంగ్రెస్‌తో పొత్తు కోసం ప్రయత్నం చేశామని తమ్మినేని తెలిపారు. తాము మొదట ప్రతిపాదించిన సీట్లలో మిర్యాలగూడెం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఖమ్మం జిల్లాలో మధిర, భద్రాచలం తమ సిట్టింగ్ సీట్లను చెప్పారని అన్నారు. అయితే భద్రాచలంకు సంబంధించి 10 సార్లు ఎన్నికలు జరిగితే 8సార్లు తామే గెలిచామని.. కేవలం రెండుసార్లే వారు గెలిచారని గుర్తు చేసిన తమ్మినేని.. మధిర, భద్రాచలం కాకుండా వైరా, మిర్యాలగూడెం ఇస్తామని చెప్పారని అన్నారు. అయితే ఆ తరువాత వైరాసీటును తాము ఇస్తామని చెప్పలేదని కాంగ్రెస్ నేత భట్టీ విక్రమార్క చెప్పారని.. వైరా, మిర్యాలగూడెం ఇవ్వకపోతే తాము ఒంటరిగా పోటీ చేస్తామని నవంబర్ 1 వరకు అవకాశం ఇచ్చినప్పటికీ తనకు సీఎల్‌పీ నేత భట్టి విక్రమార్క ఫోన్ చేసి రాష్ట్ర కమిటీలో పోటీపై ఎలాంటి నిర్ణయం చేయవద్దని.. నవంబర్ 1 సాయంత్రం వరకు చెబుతామని.. కానీ నవంబర్ 2 మధ్యాహ్నం వరకు చెప్పకపోవడంతో తాము నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్‌తో పొత్తుకు సంబంధించిన అంశాన్ని పార్టీ కేంద్ర కమిటీతో చర్చించామన్నారు. అవమానకరంగా పొత్తులకు వెళ్లాల్సిన అవసరం లేదని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. అయితే ఇది తాము కోరుకున్న పరిణామం కాదని, దీనికి కాంగ్రెస్సే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. చివరి కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ సీపీఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో మాట్లాడినప్పటికీ సీతారాం ఏచూరి మాటలను కూడా పార్టీ రాష్ట్ర కమిటీ అంగీకరించకపోవడంతో.. సీపీఎం ఒంటరిగా రాష్ట్రంలో 19 స్థానాల్లో పోటీ చేసింది.

### కొత్తగూడెంలో సిపిఐ పోటీ


కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు పెట్టుకుంది. ఖమ్మం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సీటు కేటాయించారు. దీంతో అందుకు అంగీకరించిన సీపీఐ నేతలు పోటీలో కొనసాగుతున్నారు. కొత్తగూడెంలో సీపీఐ గెలవాలంటే కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో సహకరించాల్సి ఉంటుంది. అలా సహకరిస్తేనే సీపీఐ కొత్తగూడెంలో గెలవడానికి అవకాశం ఉంటుంది. కొత్తగూడెంలో సీపీఐఎం పోటీ చేయకుండా సీపీఐకి మద్దతు ప్రకటించింది.

### 19 స్థానాల్లో సిపిఎం పోటీ

భద్రాచలం- కారం పుల్లయ్య, అశ్వారావుపేట- పిట్టల అర్జున్, పాలేరు-తమ్మినేని వీరభద్రం, మధిర- పాలడుగు భాస్కర్, వైరా- భూక్యా వీరభద్రం, ఖమ్మం- ఎర్ర శ్రీకాంత్, సత్తుపల్లి- మాచర్ల భారతి, మిర్యాలగూడ- జూలకంటి రంగారెడ్డి, నకిరేకల్- భజ్జ చిన్న వెంకులు, భువనగిరి- కొండమడుగు నర్సింహ్మా, జనగాం- మోకు కనకారెడ్డి, ఇబ్రహీంపట్నం- పగడాల యాదయ్య, పఠాన్‌చెర్వు- జెమల్లికార్జున్, ముషీరాబాద్-ఎం దశరథ్, నల్లగొండ- ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, హుజూర్ నగర్-మల్లులక్ష్మీ, కోదాడ-మట్టిపెల్లి సైదులు, మునుగోడు-దోనూరి నర్సిరెడ్డి, ఇల్లందు-దుగ్గికృష్ణ పోటీ చేశారు.

### సిపిఎం ఓటింగ్‌తో కాంగ్రెస్‌కే నష్టం..?

తెలంగాణ రాష్ట్రంలో సీపీఎం బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేసింది. అయితే రాష్ట్ర కమిటీ సమావేశంలో కనీసం 5 వేలకు తగ్గకుండా ఓట్లు వచ్చే స్థానాల్లో పోటీ చేయాలని భావించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కనీసం 5 వేల ఓట్ల నుంచి 20వేల వరకు ఓట్లు సీపీఎంకు స్వతంత్రంగా వచ్చే స్థానాల్లోనే పోటీ చేసింది. మొత్తంగా సీపీఎం పోటీ చేస్తున్న 19 స్థానాల్లో భద్రాచలం, మిర్యాలగూడెంలో ఎక్కువగా కష్టపడితే రెండోస్థానంలో నిలిచే అవకాశాలు ఉంటాయి. మిగిలిన వాటిలో పాలేరు, ఖమ్మం, నల్లగొండ, మధిర నియోజక వర్గాల్లో మిగిలిన పార్టీలకు గట్టి పోటీనే ఇచ్చే అవకాశం ఉంటూ ఓడిపోయే వారికి ఈ ఓట్లు చాలా అవసరంగా ఉండే పరిస్థితి నెలకొననుంది. అయితే సీపీఎంకు తమ పార్టీ ఓటింగ్‌తోపాటు కొంత మేరకు ప్రభుత్వ వ్యతిరేక ఓటింగ్‌కు పోలయ్యే అవకాశం ఉంటుంది.



## అసెంబ్లీ ఎన్నికలకు భారీ భద్రత

> అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు
> లక్ష మందితో భద్రత
> కీలక ప్రాంతాలలో కేంద్ర బలగాల పహారా

**హైదరాబాద్, నవంబర్ 28- ప్రభాతవార్త**

తెలంగాణ అసెంబ్లీకి గురువారం జరగనున్న ఎన్నికలకు పోలీసు శాఖ భారీ భద్రత ఏర్పాటు చేబట్టింది. రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం, వీటిని ఆయా జిల్లాలు, కమిషనరేట్లలోని కంట్రోల్ రూంలకు అనుసంధానించడంతో పాటు వీటిని హైదరాబాద్‌లోని డిజి కంట్రోల్ రూంకు, బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌కు నేరుగా కలిపేలా ఏర్పాటు చేశారు. ఈ తరహా వ్యవస్థ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఏం జరిగినా హైదరాబాద్ నుంచి పసిగట్టి తగిన చర్యలు తీసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికలకు లక్ష మంది బలగాలతో భద్రతను ఏర్పాటు చేయగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు, కీలక ప్రాంతాలలో కేంద్ర బలగాలను మొహరించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈసారి జరిగే ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నెలన్నరగా హోరాహోరీ ప్రచారం సాగుతుండడం తెలిసిందే. ఎన్నికల వేళ మావోయిస్టులు పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తుండడంతో దీనికి తగ్గట్లుగా పోలీసులు భద్రతను మరింత పెంచారు. ఈసారి జరిగే ఎన్నికల పర్యవేక్షణ పోలీసు విభాగానికి కత్తిమీద సాములా మారింది.

ఎన్నికల సమయంలో అల్లర్లు, గొడవలు, పార్టీల నాయకుల మధ్య బాహాబాహీలు వుండే వీలుందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో అందుకు తగిన విధంగా పోలీసు శాఖ ఏర్పాట్లు చేసినప్పటికీ చాలా చోట్ల వాతావరణం దీనికి భిన్నంగా వుండడం అధికారులను కలవర పరుస్తోంది. ఈ నేపథ్యంలోనే తొలిసారిగా అన్నిచోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను పర్యవేక్షించసాగారు. సిసి కెమెరాల ఆ ధారంగా ఎన్నికలను పర్యవేక్షించడం గత ఎన్నికల వేళ రాష్ట్ర వ్యాప్తంగా అమర్చిన కెమెరాల వల్ల ఆయా ప్రాంతాలలో జరిగిన పోలింగ్‌తో పాటు అక్కడ జరిగిన అన్ని ఘటనలు పోలీసు కంట్రోల్ రూంలోని అధికారులు నేరుగా తెలుసుకునేందుకు వీలు కలిగింది. దీనివల్ల ఆయా ప్రాంతాలలో కొన్ని అవాంఛనీయ ఘటనలను పోలీసులు ముందుగానే నివారించగలిగారు. సిసి కెమెరాలు వున్న ప్రాంతాలలో పోలీసుల నిఘా వున్నా కంట్రోల్ రూంలోని అధికారుల నిరంతర పర్యవేక్షణ వల్ల అల్లరిమూకల కదలికలను ముందుగానే పసిగట్టేందుకు వీలు కలిగింది. దీనివల్ల ఆయా ప్రాంతాలలో ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికలు సాఫీగా జరిగాయి. ఇదే సమయంలో కీలక ప్రాంతాలలో పారా మిలటరీ బలగాలను మొహరించారు. ముఖ్యంగా పాతబస్తీలో ఈ వ్యవస్థ వల్ల పోలీసు శాఖకు చాలా వరకు మేలు జరిగిందని చెప్పాలి. ఇక తె లంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసు విభాగం మరింత బలోపేతం అయ్యింది. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల ఆధ్వర్యంలో 25 లక్షలకు పై గా సిసి కెమెరాలు పనిచేస్తున్నాయి. ఇక పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని ముఖ్యమైన కూడళ్లు, కీలక ప్రాంతాలు, ప్రాముఖ్యం వున్న ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వీటిని నేరుగా ఆయా పోలీసు స్టేషన్లలో ఏర్పాటు చేసిన వ్యవస్థలకు అనుసంధానం చేశారు. అక్కడి నుంచి జిల్లా పోలీసు, కమిషనరేట్లలోని క ంట్రోల్ రూంలకు అనుసంధానం చేశారు. ఈ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా కొందరు సిబ్బందిని 24 గంటలు పనిచేసేలా నియమించారు. జిల్లా పోలీసు, కమిషనరేట్లలోని పోలీసు కంట్రోల్ రూంలలో వున్న వ్యవస్థలను హైదరాబాద్‌లోని డిజి కంట్రోల్ రూంతో పాటు బంజారాహిల్స్‌లో కొ త్తగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానించారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వున్న లక్షలాది సిసి కెమెరాలను డిజి కంట్రోల్ రూంకు అనుసంధానం చేయడం దేశంలో ఇదే తొలిసారి. అసెంబ్లీ ఎన్నికలు హోరాహోరీగా సాగే వీలుండడంతో ఈ సందర్భంగా చాలాచోట్ల గొడవలకు కూడా ఆస్కారం వుండే అవకాశాలుండడం, కొ న్నిచోట్ల చోట్ల శాంతి భద్రతలకు విఘాగం ఏర్పడే వీలుందని నిఘా వర్గాలు ముందుగానే హెచ్చరించడంతో సిసి కెమెరాల ద్వారా పరిస్థితులను నియంత్రించేందుకు ఉన్నతాధికారులు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని సమీపంలోని పోలీసు స్టేషన్లకు, అక్కడి నుంచి జిల్లా లేదా కమిషనరేట్ల కంట్రోల్ రూంలకు అనుసంధానం చేసే ప్రక్రియ పూర్తవడం పోలీసు శాఖకు మేలు చేసిందని చెప్పాలి. దీనివల్ల పోలింగ్ కేంద్రాల వద్ద జరిగే అన్ని ఘటనలు పోలీసు అధికారులు ఎప్పటి కప్పుడు తెలుసుకునేందుకు వీలుండడంతో పాటు ఎక్కడైనా ఏమైనా జరిగినా, జరిగే అవకాశాలున్నాయని అనిపించినా వెం టనే తగిన చర్యలకు ఆదేశించే వీలుంటుంది. అవసరం అనుకుంటే నిమిషాల వ్యవధిలో అదనపు బలగాలను తరలించేందుకు ఆస్కారం వుంటుంది. ఇదే సమయంలో అవాంఛనీయ ఘటనలు ఏమైనా జరిగితే సంబంధిత వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేశారు.



### ఎన్నికల కోసం లక్ష మందితో భద్రత

ఇదిలావుండగా శుక్రవారం నాటి అసెంబ్లీ ఎన్నికల కోసం లక్ష మంది బలగాలతో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్నిచోట్ల తగిన బ లగాలను తరలించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్పెషల్ ఫ్లయింగ్ స్క్వాడ్లు రంగంలో దించారు. ఇదే సమయంలో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దులో గల మావోయిస్టు ప్రభావిత గ్రామాలలో అదనపు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో ఎలాం టి గొడవలకు తావులేకుండా కీలకచోట్ల పారా మిలటరీ బలగాలను మొహరించారు. ఇప్పటికే అనేక చోట్ల నేర చరిత్ర వున్న వారిని బైండోవర్ చేయగా తప్పించుకుతిరు గుతున్న అనేక మంది నేరగాళ్లను అరెస్టు చేశారు. బందోబస్తులో భాగంగా రాష్ట్ర బలగాలతో పాటు కేంద్ర బలగాలు, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన బలగాలను ఇప్పటికే అన్ని ప్రాంతాలకు తరలించడం పూర్తి చేశారు.

# ఐపిఎల్ తరహాలో కొత్త క్రికెట్ లీగ్

## మార్చి 2 నుండి 9 వరకూ జరగనున్న టోర్నీ




**హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త:** ఇండియన్ క్రికెట్‌లోకి మరో కొత్త లీగ్ రాబోతున్నది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తరహాలోనే ఈ కొత్త లీగ్ ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వచ్చే ఏడాది 2024 నుండి లీగ్ ప్రారంభమవుతుందని సంబంధిత వర్గాలు ప్రకటించాయి. టీ 10 ఫార్మాట్‌లో టెన్నిస్ బాల్ క్రికెట్ లీగ్‌ను తీసుకొస్తున్నారు. దీనికి ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐఎస్‌పీఎల్) గా పేరు పెట్టారు. ఇందులో ఆరు ఫ్రాంచైజీలు పాల్గోబోతున్నాయి. మహారాష్ట్రకు చెందిన ముంబై, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హైదరాబాద్, కర్నాటకకు చెందిన బెంగుళూరు, తమిళనాడులోని చెన్నై, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, జమ్మూ అండ కశ్మీర్‌కు చెందిన శ్రీనగర్ ఫ్రాంచైజీలు ఇండియన్ సిట్ ప్రీమియర్ లీగ్‌లో ఉండనున్నాయి. ఈ 6 టీములు మొత్తం 19 మ్యాచ్‌లను ఆడతాయి. ప్రతీ జట్టులో 16 మంది ప్లేయర్లు, మరో 6 గురు సపోర్ట్ స్టాఫ్ ఉంటారు. స్టాఫ్‌కు 10 లక్షల రూపాయలను ఫీజుగా నిర్ణయించారు. ప్రతీ ఫ్రాంచైజీ పర్స్ కోటి రూపాయలుగా పేర్కొంది. వేలంలో ప్లేయర్ బేస్ ప్రైస్ 3 లక్షల రూపాయలుగా ఉంటుంది. వచ్చే ఏడాది ఫిబ్రరి 24వ తేదీన వేలం నిర్వహించనున్నారు. మార్చి 2 నుండి 9వ తేదీ వరకూ టోర్నీ జరగనుంది. ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ వెల్లడించిన వివరాల ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఆడే క్రికెటర్ల మాదిరిగా ఆడాలని కలలు కనే పదుల సంఖ్యలో యువకుల కోసం ఈ చొరవను తీసుకున్నారు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కోశాధికారి ఆశిష్ షెలార్, ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమోల్ కాలేలు ఈ కొత్త ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్‌లో కమిటీ సభ్యులుగా ఉన్నారు.

# ఆసిస్‌కు పెద్ద షాక్

## టి20 మధ్యలోనే స్వదేశానికి 6గురు ప్లేయర్స్




**హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త :** భారత్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో మధ్యలోనే ఆస్ట్రేలియాకు పెద్ద షాక్ తగిలింది. వరుస ఓటములను చవిచూస్తున్న ఆసిస్‌కు ఇది మరో షాక్ తగిలినట్లయింది. సిరీస్ డిసైడర్ అయిన మంగళవారం జరుగుతున్న మూడో టీ20కి ఇద్దరు ఆస్ట్రేలియాకు చెందిన స్టార్ ఆటగాళ్లు దూరం అయ్యారు. వరల్డ్ కప్ జట్టులోని ఆరుగురు ప్లేయర్లు స్వదేశానికి బయలుదేరాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే స్టీవ్ స్మిత్, అడం జంపా మంగళవారమే ఆస్ట్రేలియాకు బయలుదేరగా, మ్యాక్స్‌వెల్, జోష్ ఇంగ్లీష్, మార్కస్ స్టోయినిస్, సియాన్ అబాట్‌లు మంగళవారం జరిగిన మ్యాచ్ తరువాత, ఇంకా రెండు మ్యాచ్‌లు జరగాల్సి ఉండగానే బుధవారం ఆస్ట్రేలియా విమానం ఎక్కనున్నారు. దీంతో భారత్, ఆసిస్ మధ్య జరగాల్సిన రెండు టీ20లకు మంగళవారం ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. ఇప్పటికే రెండు మ్యాచ్‌ల్లో నెగ్గి 2-0 ఆధిక్యంలో ఉన్న సూర్యకుమార్ సేన సిరీస్‌పై నజర్ వేసింది. గువాహటిలోని బర్సపర స్టేడియంలో మంగశారం 3వ సిరీస్ మ్యాచ్ జరిగింది. కాగా ఆస్ట్రేలియా స్క్వాడ్‌లో మాథ్యూ వేడ్ (కెప్టెన్), టిమ్ డేవిడ్, బెహ్రాన్‌డార్ఫ్, తన్విర్ సంగా, కేన్ రిచర్డ్‌సన్, బెన్ డ్వార్షుస్, నాథ్ ఎల్లిస్, క్రిస్ గ్రీన్, అరోన్ హార్టీ, ట్రావిస్ హెడ్, బెన్ మెక్‌డెర్మాట్, జోష్ ఫిలిపేస ఉన్నారు. కాగా వరల్డ్ కప్ ఫైనల్లో ఓటమి నుండి తెరుకున్న భారత జట్టు టీ20 సిరీస్‌లో ఆసిస్ ఆటగాళ్లను హడలెత్తిస్తోంది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని యువకులతో నిండిన టీమిండియా ఇప్పటికే రెండు టీ20ల్లో ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించింది. ప్రస్తుతం మూడో మ్యాచ్ జరుగుతుండగా, మధ్యలోనే ప్లేయర్లు ఈ నిర్ణయం తీసుకోవడం సంచలనమైంది. వైజాగ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆఖరి బంతికి గెలుపొందిన భారత్, తిరువనంతపురంలో రెండో మ్యాచ్‌ను సైతం ఇరగదీసింది. ఈ నేపథ్యంలో 6 గురు ప్లేయర్లు ఆస్ట్రేలియాకు పయనమవడం చర్చనీయాంశమైంది.

# రిలయన్స్ రిటైల్ టర్నోవర్ రూ.8 లక్షల కోట్లు!




**ముంబై, నవంబరు 28:** ఆసియాలోనే సంపన్నుడైనముఖేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్‌ను విస్తరిస్తూ మార్కెట్‌ను ఏలుతున్నారు. నెమ్మదిగా ఆయన వ్యాపార బాధ్యతలు తన పిల్లలకు అప్పగిస్తు న్నారు. అందు లో ఇషా అంబానీ తండ్రికి తగ్గ తనయగా గుర్తింపు పొందుతోంది. ఇషా రిలయన్స్ రిటైల్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి కంపెనీని దశల వారీగా విస్తరిస్తూ ప్రస్తుతం రూ.8 లక్షల కోట్ల కంపెనీగా మలిచింది. కంపెనీ అనేక ప్రఖాత విదేశీ బ్రాండ్లను దేశీయ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొస్తోంది. దాదాపు 7వేల టౌన్‌ల్లో సుమారు 18వేల స్టోర్లతో దూసుకెళ్తున్న రిలయన్స్ రిటైల్ అభివృద్ధి వెనుక ఇషా అంబానీతో పాటు కంపెనీలో ఉన్నత స్థానం లోని వ్యక్తుల కృషి ఎంతో ఉందని ఆమె తెలిపారు. ఇప్పటికే బర్‌బెరీ, స్టీవ్ మాడెన్, అర్మానీ, బాలెన్సి యాగా వంటి ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్లతో రిలయన్స్ జతకట్టడానికి ఇషా అంబానీ ఎంతో కృషి చేసింది. రోజూ కొత్త పుంతలు తొక్కుతున్న ఈ కంపెనీకి సారథిగాఉండడం కొంత కష్టమైన పని. అయితే కంపెనీలో కీలక నిర్ణయాలు తీసుకునే కొందరు విశ్వసనీయ సహా యకులను ఆమె నియమించుకున్నారు. రిలయన్స్ రిటైల్ కన్జూమర్ ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్, గ్రాసరీ, ఫార్మా రిటైల్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. కంపెనీ తన మొదటి స్టోర్‌ను హైదరాబాద్ లోనే ప్రారంభించింది. 2020లో అమెరికా పెట్టుబడి సంస్థ సిల్వర్‌లేక్ 1.75 శాతం వాటాను రూ.7500 కోట్లకు కొనుగోలు చేసింది. కంపెనీలో కెకెఆర్ సంస్థ 1.28 శాతం వాటా కలిగి ఉంది. 2021లో ఫ్యూచర్‌గ్రూప్‌నకు చెందిన రిటైల్, హోల్‌సేల్, లాజి స్టిక్స్, వేర్‌హౌజింగ్ బిజినెస్‌ను రూ.24,713 కోట్లకు కొనుగోలు చేసింది. రిలయన్స్ రిటైల్ గత సంవత్సరం ఏకంగా 3,300 స్టోర్లను ప్రారం భించింది. 78 కోట్ల మంది ఈ స్టోర్లను కస్టమర్లు సందర్శిస్తుండగా, 100 కోట్ల లావాదేవీలు జరుగుతు న్నాయి. దీంతో కంపెనీ ప్రపంచంలో అత్యధికంగా ప్రజలు సందర్శిస్తున్న టాప్-10 రిటైల్ కంపెనీల్లో ఒకటిగానిలిచింది. రిలయన్స్‌రిటైల్ గత రెండేళ్ల కాలంలో ఏకంగా రూ.82,646 కోట్లను పెట్టుబడిగా పెట్టింది. ప్రస్తుతం దేశంలో 7వేల టౌన్‌ల్లో మొత్తం రూ.18వేల రిటైల్ స్టోర్లను కలిగి ఉంది. కంపెనీల్లో 2.45 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నట్లు సమాచారం. ఇషా కంపెనీ పగ్గాలు చేపట్టిన తర్వాత రిలయన్స్ రిటైల్ విలువ భారీగా పెరిగింది.



# వాహన విక్రయాలు రయ్..రయ్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఈ పండుగ సీజన్లో వాహన రిటైల్ విక్రయా లు రికార్డుస్థాయి లో నమోద య్యాయని ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య 'ఫాడా' వెల్లడిం చింది. ఒక్క ట్రాక్టర్లు మినహా యించి అన్ని విభాగాల అమ్మ కాల్లో గణనీయ వృద్ధి నమోదై నట్లు తెలిపింది. నవరాత్రితో మొదలై ధన త్రయోదశి తర్వాత 15 రోజుల వరకు కొనసాగే 42 రోజుల పండుగ సీజన్‌లో మొత్తం వాహన విక్రయాలు 19 శాతం పెరిగాయి. క్రితం యేడాది 31,95,213 యూనిట్ల అమ్మకాలు జరగ్గా, ఈసారి ఆ సంఖ్య 37,93,584 యూనిట్లకు చేరింది. ప్రయాణి కుల వాహన విక్రయాలు 4,96,047 యూనిట్ల నుంచి 10 శాతం పెరిగి 5,47,246 యూనిట్లకు చేరాయి. సీజన్ మొదట్లో ఈ విభాగంలో విక్రయాలు స్తబ్దుగా ఉన్నప్పటికీ, దీపావళి నుంచి పుంజుకున్నాయని ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. ఈ విభాగంలో ఎస్‌యువిలకు అత్యధిక గిరాకీ లభించినట్లు పేర్కొన్నారు. కొత్త ద్విచక్ర వాహన విక్రయాల్లోనూ 21శాతం వృద్ధి నమోదైంది. క్రితం యేడాది 23,96,665 యూనిట్లు అమ్ముడుకాగా, ఈసారి 28,93,107 యూని ట్లకు చేరాయి. గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ పుంజుకోవడంతో ఈ విభాగంలో రికార్డు స్థాయి విక్రయాలు నమోదైనట్లు ఫాడా తెలిపింది. వాణిజ్య వాహన విక్రయాలు ఎనిమిది శాతం పెరిగి 1,23,784 యూనిట్లకు చేరాయి. త్రీవీలర్ల రిజిస్ట్రేషన్లు 1,01,052 యూనిట్ల నుంచి 41శాతం పెరిగి 1,4,875 యూనిట్లకు చేరాయి. ట్రాక్టర్ల విక్రయాలు 86,951 యూనిట్ల నుంచి 86,572 యూనిట్లకు తగ్గాయి. ఈ ఒక్క విభాగపు అమ్మకాల్లోనే స్వలనప క్షీణత నమోదైంది. నవరాత్రి సమయంలో 8.3శాతం తక్కువ విక్రయాలు జరిగినప్పటికీ, క్రమంగా పుంజుకున్నాయి.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 28:** ఉదయం స్వల్ప లాభా లతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కె ట్లు సమయం గడిచేకొద్దీ లాభాల బాటపట్టాయి. అదానీగ్రూప్ షేర్ల విజృంభణతో సూచీలు సూపర్ ర్యాలీని కొనసాగించాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 204 పాయింట్లు, సూచి నిఫ్టీ 95 పాయింట్ల లాభంలో నిలిచాయి. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 112పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 228పాయిం ట్ల లాభంతో తమ ప్రయాణాన్ని ముగించాయి. అదానీ గ్రూప్ లిస్టెడ్ కంపెనీలు సుప్రీంకోర్టు ప్రకటన తర్వాత భారీ ర్యాలీని నమోదు చేశా యి. దీంతో ఒక్కరోజులోనే అదానీ గ్రూప్ మార్కెట్ విలువ దాదాపు 15 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ఇదే సమయంలో రాజీవ్ జైన్ జిక్యూజి పార్ట్నర్స్ కొన్నిగంటల్లోనే రూ.3వేల కోట్ల లాభాన్ని పొందిం ది. ఎన్ఎస్ఇలో అదానీఎంటర్‌ప్రైజెస్, అదానీపోర్ట్స్, టాటామోటార్స్, బిపిసిఎల్, కోల్ ఇండియా, ఒఎన్‌జిసి, బజాజ్ ఫిన్ సర్వ్, హీరో మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, గ్రాసిమ్ ఇండియా, హిండాల్కో, బజాజ్ ఆటో, బ్రిటానియా, ఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డి ఎఫ్‌సి లైఫ్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, యుపిఎల్, విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ సహా మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో సిప్లా, అపోలో హాస్పి టల్స్, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, ఐటిసి, ఐషర్‌మోటార్స్, పవర్‌గ్రిడ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, దివీస్‌ల్యాబ్స్, హెచ్‌డిఎఫ్‌స బ్యాంకు షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# సయ్యద్ మోడీ టోర్నీ నుండి వైదొలగిన భారత్ షట్లర్లు

**హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త:** భారత్ స్టార్ షట్లర్లు హెచ్ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్ కీలక టోర్నీ నుండి తప్పుకున్నారు. మంగళవారం ప్రారంభమైన సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నుండి ఈ ఇద్దరూ వైదొలగడం విశేషం. ప్యారిస్ ఒలింపిక్స్-2024 బెర్తుపై గురిపెట్టిన ప్రణయ్, లక్ష్యసేన్‌లు తీరిక లేని షెడ్యూల్ ఉండటంతో దాని నుండి కాసింత విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్న మీదట సయ్యద్ మోడీ ఇంటర్ణేషనల్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నుండి వైదొలగారు. వచ్చే సీజన్‌లో ప్రణయ్, లక్ష్యసేన్‌లు తమ ర్యాంక్ మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టనున్నారు. మరోవైపు గాయం నుండి కోలుకుంటున్న పివీ సింధు కూడా ఈ టోర్నీలో ఆడటం లేదు. భారత్ నుండి ఆరో సీడ్ కిదాంబి శ్రీకాంత్, ప్రియాన్షు రజావత్, బి సాయి ప్రనీత్, సమీర్ వర్మలు పురుషుల సింగిల్స్‌లో పోటీ పడనున్నారు. శ్రీకాంత్ తొలి రౌండ్‌లో చియా హావో లీ (చైనీస్ తైపీ)తో, దిమిత్ర పనరిన్ (కజకిస్థాన్)తో తలపడనున్నారు. మాజీ వరల్డ్ నంబర్ వన్ సమీర్ వర్మ తొలి మ్యాచ్‌లో వాంగ్ జూ వీ (చూనీస్ తైపీ)ని ఢీకొట్టనున్నాడు. 19వ ఆసియా గేమ్స్ టీమ్ విభాగంలో ప్రణయ్, లక్ష్యసేన్, శ్రీకాంత్ రజతం గెలిచిన విషయం తెలిసిందే. ఫైనల్‌కు ముందు వెన్ను నొప్పితో బాధపడిన ప్రణయ్, తాజగా చైనా మాస్టర్స్ సూపర్ 750 టోర్నీలో సెమీస్ వరకూ వెళ్లాడు. ఇక కెనడా ఓపెన్ విజేత లక్ష్యసేన్ వచ్చే సీజన్‌లో రాణించాలనే పట్టుదలతో ఉన్నాడు.

# అలుపెరుగని వీరుడు

## వెయ్యి వికెట్ల క్లబ్‌లో భారత్ బౌలర్ చావ్లా అరుదైన ఘనత

**హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త:** టీమిండియా వెటరన్ ఆటగాడు, స్పిన్నర్ పీయూష్ చావ్లా క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. పోటీ క్రికెట్‌లో 1,000 వికెట్లు తీసి భారత్ గొప్ప బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. ప్రస్తుతం విజయ్ హాజరే ట్రోఫీ ఆడుతున్న ఈ సీనియర్ స్పిన్నర్ అరుణాచల్‌ప్రదేశ్‌తో మూడు వికెట్లు తీసి ఈ మైలు రాయిని అందుకున్నాడు. ఈ రికార్డును ముంబై ఇండియన్స్ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది.




మెగా మైల్ స్టోన్-1001 వికెట్లు పీసీ భాయ్ అంటూ పోస్ట్‌లో పేర్కొన్నారు. 2005 నుండి చావ్లా పోటీ క్రికెట్‌ను ఆడుతున్నాడు. గుజరాత్‌కు చెందిన ఈ లెగ్ స్పిన్నర్ ఫస్ట్ క్లాస్, లిస్ట్ ఎ గేములు ఆడాడు. మొత్తం ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 445 వికెట్లు, లిస్ట్ ఏ క్రికెట్‌లో 254 వికెట్లు, టీ20 క్రికెట్‌లో 302 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం చావ్లా ఖాతాలో 1,001 వికెట్లు ఉన్నాయి. 2006లో ఇంగ్లాండ్‌పై టీమిండియా తరపున అంతర్జాతీయ క్రికెట్ లోడి అడుగుపెట్టిన చావ్లా, జట్లులో పెద్దగా ప్రభావం చూపించ లేదు. టీమిండియాలో చోటు కోల్పోయినా 17 ఏళ్లుగా తన క్రికెట్ ప్రస్తానాన్ని కొనసాగిస్తూనే ఉన్నాడు. 3 టెస్ట్‌ల్లో 7 వికెట్లు, 25 వన్డేల్లో 35 వికెట్లు తీసుకున్న చావ్లా 7 టీ20లో 4 విరుటేకల సడగొట్టాడు. అయితే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మాత్రం చావ్లాకు మంచి రికార్డ్ ఉంది. అలాగే 181 మ్యాచ్‌ల్లో 179 వికెట్లు తీసి టాప్ 5 బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. కోల్ కత్తా నైట్ రైడర్స్ తరపున ఈ లెగ్ స్పిన్నర్ ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్ జట్టులో ఉన్నాడు. 2023లో జరిగిన ఐపీఎల్‌లో చావ్లా 22 వికెట్లు తీసి ముంబై తరపున టాప్ బౌలర్‌గా నిలిచాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.